నవంబర్ - 2019 రూ.15/-

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY



# ఐక్య ఉపాధ్యాయ



మౌలానా అబుల్ కలామ్ ఆజాద్

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక




# అంతా ఆంగ్ల మాధ్యమం అయోమయం

21.10.2019



23.10.2019



అప్‌గ్రేడేషన్ సమస్యలపై విద్యాశాఖ మంత్రితో చర్చిస్తున్న ఫ్యాప్టో



మున్సిపల్ సమస్యలపై యుటియఫ్ ప్రాతినిధ్యం



నూతన విద్యారంగం ముసాయిదాపై అభిప్రాయాలు
సమర్పిస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, యుటియఫ్



విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై ముఖ్యమంత్రి
అదనపు ముఖ్యకార్యదర్శికి ఫ్యాప్టో ప్రాతినిధ్యం

05.11.2019



అర్హతగల్గిన ఎస్‌జిటిలకు పండిత, పిఇటి ప్రమోషన్‌లో
అవకాశం ఇవ్వాలని విద్యా మంత్రికి ఫ్యాప్టో ప్రాతినిధ్యం




యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం



మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యలపై
ప్రాతినిధ్యంచేస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ

ఎస్‌టిఎఫ్ జాతీయ కౌన్సిల్ సమావేశం




ఆంధ్రప్రదేశ్ నుండి పాల్గొన్న డెలిగేట్స్




సమావేశంలో ప్రసంగిస్తున్న
యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్

# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

నవంబర్ - 2019

సంపుటి- 45 సంచిక : 11



సంపాదక వర్గం

టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు ప్రధాన సంపాదకులు

పి.బాబురెడ్డి సంపాదకవర్గ సభ్యులు

షేక్ సాబ్జీ సంపాదకవర్గ సభ్యులు

కె.సంజీవరెడ్డి సంపాదకవర్గ సభ్యులు

యం.వెంకటేశ్వరరెడ్డి సంపాదకవర్గ సభ్యులు


ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం - అంతర్జాతీయం | - 4 |
| సమగ్ర దృక్పథంతో సంస్కరణలు.... | - 5 |
| పాఠశాల విద్యలో భారీ మార్పులు | - 7 |
| డిఇఓ కార్యాలయాల వద్ద ధర్నా | - 9 |
| జనరల్ ప్రావిడెంట్ ఫండ్ నిబంధనలు | -11 |
| ప్రపంచ గతినే మార్చిన అక్టోబర్ .... | -13 |
| ఒక తల్లి బిడ్డలు | -15 |
| గుణాత్మక విద్య - పరిశీలన | -17 |
| ప్రశ్నోత్తరాలు | -19 |
| పిడిఎఫ్ ప్రాతినిధ్యాలు | -20 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | -21 |
| సదస్సులు - సమావేశాలు | -22 |
| జిల్లాల సమస్యలపై ప్రాతినిధ్యాలు | -26 |
| మండల/పట్టణ శాఖల ..... | -28 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | -34 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ 650-00 |
| సం॥ చందా | : | ₹ 150-00 |
| విడిప్రతి | : | ₹ 15-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641



ఐక్య ఉపాధ్యాయ

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002

Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org.
E-mail : ikyopadhyaya1975@gmail.com


# విద్యారంగం పయనమెటు?

భారత తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం నవంబర్ 11ని జాతీయ విద్యా దినంగా జరుపుకుంటున్నాం. తొలి విద్యాశాఖ మంత్రిగా భారత స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని జాతి నిర్మాణం జరిగేందుకు వీలుగా విద్యా ప్రణాళికలు రూపొందించడంలో ఆయనది కీలకమైన పాత్ర. నాటినుండి నేటివరకు విద్యారంగంలో వచ్చిన మార్పులను పరిశీలి స్తున్నవారు ఒకింత ఆందోళనకు గురయ్యే పరిస్థితులు క్రమేపి పెరుగుతున్నాయి.

కేంద్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తరుణంలో నూతన జాతీయ విద్యా విధానం తొలి పాలకుల ఆలోచనా రీతికి భిన్నంగా సాగుతోంది. లౌకికతత్వం, సామ్య వాదం వైపు నాడు విద్యా విధానం అడుగులేస్తే, మతవాదం, పెట్టుబడీదారీ విధానం నేటి విద్యా విధానమునకు భూమిక అవుతోంది. జాతి వికాసం దిశగా నాటి విద్యా విధానం రూపొందించడానికి ప్రయత్నాలు జరిగితే నేడు జాతి విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా విద్యా విధానం తీసుకొచ్చే ప్రయత్నాలు జరుగుతు న్నాయి. హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నాలు చేయడం దీనిలో భాగంగానే చూడాలి.

రాష్ట్ర ప్రభుత్వం రెండు విద్యా కమీషన్లను ఏర్పాటు చేసింది. వాటి పని విధానం ఎలా వుంటుందో చూడాల్సి వుంది. అయితే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో తీసుకుంటున్న పలు నిర్ణయాలు కొన్ని ఆహ్వానించదగినవిగా ఉంటే మరికొన్ని ఆందోళనకరంగా వుంటున్నాయి. ఎల్‌కెజి, యుకెజిలను, ప్లస్ టు విధానాన్ని పాఠశాల విద్య పరిధిలోకి తీసుకురావాలనుకోవడం ఆహ్వానించదగినదే. అదే సందర్భంలో పాఠశాల విద్యలో పూర్తిగా ఆంగ్ల మాధ్యమం మాత్రమే ఉండాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ఏ మాత్రం సమర్ధనీయంకాదు. ఏ మాధ్యమంలో చదవాలనేది విద్యార్థి హక్కు. కేవలం ఆంగ్ల మాధ్యమం మాత్రమే ఉంటే ప్రభుత్వ విద్యారంగం దెబ్బతినే అవకాశం వుంది. డ్రాపౌట్లు పెరిగే ప్రమాదం వుంది. ఉపాధ్యాయుల పరంగా కూడా 30వేలమంది సర్‌ప్లస్ అవుతారని అంచనా. సమాంతరంగా తెలుగు మీడియం కొనసాగటం విద్యార్థుల, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల శ్రేయస్సు దృష్ట్యా ఆవశ్యం ఇంగ్లీష్ మీడియం ఉంటూనే సమాంతరంగా తెలుగు మీడియం కొనసాగించాల్సిన అవసరం వుంది.

ఒక ప్రక్క నూతన జాతీయ విద్యా విధానం 8వ తరగతి వరకు మాతృభాషలోనే విద్య కొనసాగాలని చెబుతుంటే, రాష్ట్రంలో తెలుగు మీడియం రద్దు చేయాలను కోవటం ఏ మేరకు సరియైనదో పాలకులే చెప్పాలి. ఈ నిర్ణయం ప్రభుత్వ విద్యా రంగానికి ఏ విధంగా మేలు చేస్తుందో సహేతుకంగా వివరించగలరా?

విద్యారంగంలో మార్పులు తీసుకొచ్చే సమయంలో ఈ రంగంలోని మేధావులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయ విద్యార్థి సంఘాలతో విస్తృతంగా చర్చించి ఆ తరువాత నిర్ణయం చేయడం సమంజసంగా ఉంటుంది. కాని ఏకపక్ష నిర్ణయాలు చేయడం సరికాదు. అందునా జాతి దశ, దిశ నిర్దేశం చేసే విద్యారంగంలో తొందరపాటు నిర్ణయాలు రాబోవు తరాలమీద తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి.

ఇంగ్లీష్ మీడియం కావాలని తల్లిదండ్రులు కోరినచోట ఆ మీడియంలో బోధన జరిగేందుకు ఇప్పటికే ఉత్తర్వులు ఉన్నాయి. మాతృభాషలో విద్యాబోధన విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందిస్తుందని, ఆత్మ స్థైర్యంతో అనేక రంగాలలో రాణిస్తారని విద్యా మనోవిజ్ఞానం శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఆంగ్ల భాష బోధనపై సమాజంలో కొంత వరకు మోజు ఉన్నప్పటికి, తెలుగు మీడియంలో చదవాలనుకొనే వారి పరిస్థితి ఏంటి? వారికి చదువుకునే అవకాశం కల్పించటం ప్రభుత్వం బాధ్యతే కదా.

ప్రభుత్వం ఇప్పటికైనా తన నిర్ణయాన్ని సమీక్షించుకొని తెలుగు మీడియం కొనసాగించాల్సిన అవసరం వుంది.

# జాతీయం అంతర్జాతీయం



సిహెచ్. శ్రీహరి
యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి

### కేరళలో తొలిసారిగా ప్రైవేట్ విద్యారంగంలో ప్రసూతి ప్రయోజన చట్టం

ప్రయివేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కనీస వేతనాలను అమలు చేయడంలో దేశంలోనే ముందున్న కేరళ రాష్ట్రప్రభుత్వం తాజాగా ఆ రంగంలోని వారందరికీ మరో ప్రయోజనాన్ని కల్పించింది. దేశంలోనే తొలిసారి ప్రసూతి ప్రయోజన చట్టం (మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్) పరిధిలోకి ప్రైవేటు విద్యారంగంలోని ఉపాధ్యాయులతో సహా వేలాదిమంది ఉద్యోగులను చేర్చేందుకు కేరళ ప్రభుత్వం సిద్ధమైంది. అన్ ఎయిడెడ్ సెక్టార్‌తో సహా ప్రైవేట్ విద్యా సంస్థల ఉద్యోగులకు ఈ చట్టం ప్రయోజనాలను కల్పించేందుకు నోటిఫికేషన్ జారీ చేసేందుకు అనుమతించాలన్న రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనకు కేంద్రం ఆమోదం తెలిపింది. ప్రైవేట్‌రంగ ఉద్యోగుల దుస్థితిని పరిగణనలోకి తీసుకుని నోటిఫికేషన్ జారీ చేయడానికి కేంద్ర మంత్రి అనుమతి తీసుకోవాలని రాష్ట్ర మంత్రివర్గం ఆగస్టు 29న నిర్ణయించినట్లు ప్రభుత్వం అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఈ చట్టాన్ని రూపొందించడంతో ప్రైవేటు రంగానికి చెందిన వేలాదిమంది ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా వేతనంతో 26 వారాల ప్రసూతి సెలవులను పొందవచ్చు. ఉద్యోగి వైద్య ఖర్చులను పొందేందుకు యజమాని కూడా రూ.వెయ్యి చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది. దేశంలో ఒక రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు విద్యారంగాన్ని ఈ చట్టం పరిధిలోకి తీసుకురావడం ఇదే మొదటిసారి.

### రవాణా ఛార్జీల పెంపుతో రగులుకున్న చిలి

చిలీలో సెబాస్టియన్ పినేరా మితవాద ప్రభుత్వంపై గూడుకట్టుకున్న అసంతృప్తి రవాణా ఛార్జీల పెంపుతో ప్రజాగ్రహంగా కట్టలు తెంచుకుంది. ఓమూల ప్రారంభమైన ఈ ఉద్యమం మొత్తం ప్రభుత్వ విధానాలనే సవాలు చేస్తూ తీవ్ర రూపం దాల్చింది. చిలి రాజధాని శాంటియాగో లో 10 లక్షల మందితో ప్రదర్శనగా మారింది. చిలీ ఆధునిక చరిత్రలో పెద్ద ప్రదర్శనగా విశ్లేషకులు భావిస్తున్నారు. "చిలీ మేల్కొంది'' అంటూ ఎక్కడ చూసినా బ్యానర్లతో నినాదాలతో శాంటియాగో దద్దరిల్లింది. దుకాణాలు, పాఠశాలలు మూతపడ్డాయి. డ్రైవర్లు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. ఆన్ లైన్ పోల్ లో 83 శాతం మంది ఈ ఉద్యమానికి మద్దతు తెలిపారు.

ఉద్యమాన్ని నిలువరించేందుకు పినేరా చేసినటువంటి అనేక ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఇటీవల పెంచిన విద్యుత్ ఛార్జీలు రద్దు చేసేందుకు, 480 డాలర్ల కనీస వేతనం ఇచ్చేందుకు, పెన్షన్ 20 శాతం పెంచేందుకు పినేరా ప్రభుత్వం సిద్ధపడడం, క్యాబినెట్ సైతం రద్దు తదితర పరిణామాలు జరుగుతున్నాయి. మొత్తం ప్రభుత్వ పునాదులు కదిలిపోయేవిధంగా జరుగుతున్న ఈప్రజా ఉద్యమం ఏ రాజకీయ పరిణామాలు తెస్తుందో చూడాలి.

### అర్జెంటీనాలో రాజకీయ మలుపు మితవాద మాక్రి ఓటమి!

2015లో వామపక్ష క్రిస్టీనాను ఓడించి అధికారంలోకి వచ్చిన మితవాద మార్సియో మాక్రి ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 40% ఓట్లు పొంది పరాజయం పాలయ్యాడు. ప్రగతిశీల అల్బర్టో ఫెర్నాండెజ్ 48% ఓట్లతో తొలి రౌండ్లోనే విజయం సాధించాడు. 2007-15 వరకు అధ్యక్షులుగా పనిచేసిన క్రిస్టినా ఫెర్నాండెజ్ ను కూడా ఆ దేశ ప్రజలు ఉపాధ్యక్షురాలుగా ఎన్నుకున్నారు. మాక్రి ఉదారవాద విధానాల ఫలితంగా అర్జెంటీనాలో నిరుద్యోగం, పేదరికం విపరీతంగా పెరిగింది. ద్రవ్యోల్బణం 50%నికి పైగా చేరింది. పొదుపు చర్యల వల్ల గ్రీస్ కన్నా దారుణం అయిన పరిస్థితి అర్జెంటీనా ఎదుర్కొంది.

దశాబ్ద కాలంగా అనేక దేశాల్లో మితవాద ప్రభుత్వాలు ఏర్పడ్డం, ప్రగతిశీల ప్రభుత్వాలు ఓటమి చెందడం అనే పరిణామం మలుపు తీసుకుంటున్నట్లు నిన్న బొలీవియాలో నేడు అర్జెంటీనాలో వచ్చిన ఎన్నికల ఫలితాలు తెలుపుతున్నాయి. బొలీవియా, పెరు,క్యూబా, వెనిజులా దేశాల ప్రజలు, అధ్యక్షులు హర్షాతి రేకం వ్యక్తం చేస్తూ సందేశాలు పంపారు.

### ప్రైవేట్ విద్యా వ్యవస్థలకు ఫండింగ్ ఆపండి!

ప్రపంచ బ్యాంకు గవర్నర్ల బోర్డు, ఐ.ఎం.ఎఫ్ కలిసి వాషింగ్టన్లో సమా వేశమవుతున్న నేపథ్యంలో 170 దేశాల సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్స్ "ప్రాఫిట్ కార్పొరేషన్లకు నిధులు ఇవ్వడం ఆపండి. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయండి" అంటూ బహిరంగ లేఖ రాశాయి.

"ఉచిత ప్రభుత్వ విద్య మాత్రమే పేదవారికి చేరేది అనే విషయం ప్రపంచవ్యాప్తంగా నిరూపితమైంది. అయినా ప్రపంచ బ్యాంకు IFC ద్వారా ప్రవేట్ విద్యావ్యవస్థ లకు ఫండ్ ఇస్తూనే ఉంది. పన్నుల ద్వారా ప్రజల నుంచి వచ్చే డబ్బును ప్రాఫిట్ కార్పొరేష న్‌లకు అనైతికంగా దారి మళ్ళిస్తోంది. ప్రభుత్వ స్కూళ్లు అనర్హులైన టీచర్లతో నింపబడుతూ నాణ్యతలేనివిగా మిగిలి పోతున్నాయి. ఇది ఇక ఆపాలి. ఐక్య రాజ్యసమితి విద్యా లక్ష్యాలు సాధిం చాలని ఓ వైపు చెపుతున్న ప్రపంచ బ్యాంకు, తన మాటల్లో నిజాయితీ ఉంటే ఈ ప్రైవేట్ ఫండింగ్ ఆపాలి. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి" అంటూ లేఖలో వివరించారు.

ప్రపంచ బ్యాంకు ఇంటర్నేషనల్ డెవలప్మెంట్ అసోసియేషన్ (IDA) ద్వారా, IFC ద్వారా PPPలకు నిధులు సమకూరు స్తోంది. IFC కెన్యా, ఉగాండా లలో బ్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూళ్లకు ఫండింగ్ చేయడం ఇప్పటికే వివాదాస్పదమైంది కూడా. ప్రైవేట్ విద్య మార్కెట్‌కు అనుకూలంగా ఉండేటట్లు నిబంధనలు సవరించాలని ప్రపంచ బ్యాంకు ఆయా దేశాలకు సూచిస్తున్నది. జీతాలు తగ్గించడం, కాంట్రాక్టు టీచర్లు నియమించడం ద్వారా టీచర్ల ప్రొఫెషన్ ను తగ్గిస్తూవుంది.

ఇప్పుడు కొత్తగా" టీచర్ అబ్జర్వేషన్ టూల్"ను అభివృద్ధి చేసి అన్ని బడి పరిస్థితులను దీనితోనే కొలవాలని చూస్తోంది. అభ్యసన సంక్షోభానికి టీచరునే బాధ్యుడిగా చేసే విధంగా క్వాలిటీ టీచర్లు కావాలని ముందుకు తెస్తుంది. అదే సందర్భంలో టీచర్ ప్రొఫెషన్ ను బలహీన పరుస్తుంది. (ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కూడా ఈ ధోరణి కనిపిస్తున్నది) ఈ రకమైన ధోరణి మారాలి. బలమైన ప్రభుత్వ విద్యా వ్యవస్థ, గౌరవప్రదమైన టీచరు వృత్తి డిమాండ్లుగా ముందుకు పోవాలి.

# సమగ్ర దృక్పథంతో సంస్కరణలు చేపట్టండి!

## నిపుణుల కమిటీకి పి.డి.యఫ్ ప్రతిపాదనలు

చాలాకాలం నుంచి మనం రాష్ట్ర విద్యారంగ స్థితిగతుల్ని లోతుగా పరిశీలించి దీర్ఘకాలిక దృక్పథంతో సంస్కరించేందుకు ఒక కమీషన్ నియమించాలని కోరుతున్నాము. ఏదో అరకొర ప్రయత్నాలు చెయ్యడం, పథకాలు రాజకీయాల కోసం ప్రారంభించడం తప్ప మన విద్యారంగాన్ని లోతుగా అధ్యయనం చేసిన వారు లేరు. నిర్దిష్ట లక్ష్యాలు పెట్టుకొన్నదీ లేదు.

అక్షరాస్యతలో అట్టడుగున ఉన్నామని, పాఠశాల విద్యా ప్రమాణాల్లో ఘోరంగా వున్నామని ఆత్మనింద చేసుకోవడం తప్ప స్పష్టమైన రాజకీయ సంకల్పంతో సమగ్రమైన ప్రణాళికతో ముందు కెళ్ళే ప్రయత్నం చేసింది లేదు.

### కొత్త ప్రభుత్వ ప్రయత్నం

గతంలో ఏం జరిగినా ప్రస్తుత ప్రభుత్వ ఒక కమీషన్‌ను నియమించింది. అందులో గొప్ప నిపుణుల్ని నియమించింది. మనరాష్ట్ర క్షేత్రస్థాయి పరిస్థితుల పట్ల అవగాహన వున్న వారు నామమాత్రంగా వున్నారన్న విమర్శ వున్నా ఈ ప్రయత్నమైనా చేసినందుకు మనం మొదట సంతోషపడాలి.



వి.బాలసుబ్రహ్మణ్యం
పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్

అలాగే ఈ కమీషన్‌తో నిమిత్తం లేకుండా ప్రభుత్వం అమ్మఒడి నుంచి ఆంగ్ల మీడియం దాకా, నాడూ నేడూ నుండి విద్యారంగ నవరత్నాలదాకా కొన్ని ప్రయోగాలు మొదలెట్టింది.

ఈ కమీషన్ నియమించిన నేపథ్యంలోనైనా మన రాష్ట్ర విద్యారంగంపై పెద్దచర్చ జరుగుతుందని, విద్యారంగంపట్ల ఆవేదన వున్న వారంతా ముందు కొస్తారని, క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్న వారి అనుభవాలు పరిశీలన కొస్తాయని కనీసం ఒక చలనం విద్యా కేంద్రంగా జరుగుతుందని 'ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్' ఆశించింది. ఈ చలనం మంచి చర్చకూ, సలహాలకు దారితీస్తుందని ఆకాంక్షించాం. ప్రయత్నించి ఈ కదలిక వచ్చినప్పుడు ఫలితాలు చాలా ప్రజానుకూలమైనవి వస్తాయని ఒకమేర నమ్మాము,

### పిడియఫ్ ప్రయత్నం

కానీ మా నమ్మకం నమ్మకంగానే వుండి పోయింది. పౌర సమాజం, విద్యారంగ సామాజిక కార్యకర్తలు ఏమాత్రం స్పందించలేదు. వాళ్ళని కూడ గట్టడం మేము చెయ్యలేక పోయ్యాము. పిల్లల వైపునుంచి ప్రజలవైపు నుంచి మరీ మన గ్రామీణ నిరుపేదల వైపునుంచి జరిగిన చర్చ, ఇచ్చిన సలహాలూ పెద్దగా ఏమీ లేవు. సంఘాలు కూడా తమపనిలో తామువుండి పోయాయి.

ఈ నేపథ్యంలో పిడియఫ్ కొన్ని ప్రతిపాదనల్ని చేసింది. దీని కోసం కొందరితో చర్చించింది. కమిటీ సభ్యుల్ని వేరుగా కలిసి వివరంగా చర్చించింది. వారి అభిప్రాయాలు తెలుసు కొనింది. సుదీర్ఘమైన ఒక రిపోర్టు కమిటీకి ఇచ్చింది. ఇందులో మేము తాత్వికాంశాల జోలికి కావాలనే పోలేదు, గణాంకాల్లోకి ఉద్దేశ పూర్వకంగానే దూరంగా వున్నాము. సూటిగా మనరాష్ట్ర అవసరాల్ని, పరిస్థితుల్ని దృష్టిలో వుంచుకొని కొన్ని నిర్దిష్ట ప్రతిపాదనలు చేశాము. ప్రభుత్వానికిచ్చే ప్రతిపాదనలగానే గాక ప్రజల్లో చర్చ జరగాల్సిన అంశాలుగా మేము వీటిని భావిస్తున్నాము.

వీటిలో ఏ మేరకు అమల్లోకి వచ్చినా ఆ మేరకు ఫలితం వుంటుందన్న చిన్న ఆశ తప్ప ఏకంగా అంతా మారిపోతుందన్న భ్రమ లేకుండా జాగ్రత్తపడ్డాము.

పిడియఫ్ ప్రతిపాదనలు ఏడు విభాగాలకు చెందినవి. ఒకటి వ్యవస్థాగతమైనవి, రెండు వివిధ స్థాయిల పాఠశాలలవి, మూడు వివిధ యాజమాన్యాల పాఠశాలలవి, నాలుగు అకడమిక్ రంగానివి, అయిదు ప్రోత్సాహకాలు, ఆరు ఉపాధ్యాయులు, ఏడు ప్రజాభాగస్వామ్యానికి చెందినవి.

విద్యారంగంపై సీరియస్‌గా దృష్టి పెట్టాలను కొంటే 1) దృఢమైన రాజకీయ సంకల్పం 2) బలమైన వ్యవస్థ 3) శక్తివంతమైన అకడమిక్ విధానం 4) చురుకైన ప్రజాభాగ స్వామ్యం 5) బాధ్యతాయుతమైన జవాబుదారీ తనం తప్పనిసరి అవసరమని పిడియఫ్ అభిప్రాయపడింది. రాజకీయ సంకల్పమే వుండివుంటే కామన్ స్కూలు మనకూ వుండేదని నొక్కిచెప్పింది.

### వ్యవస్థాగతాలు

మన విద్యారంగ నిర్ణయాలన్నీ ఏకపక్షంగా రాజకీయ నాయకులో, అధికార్లో తీసుకొనేవి. హడావుడిగా తీసుకొనేవి. ప్రజాస్వామికధోరణిగానీ, శాస్త్రీయతగానీ ఈ నిర్ణయాల్లో వుండే అవకాశం లేదు.

దీనికి భిన్నంగా రాష్ట్ర జిల్లా, మండల, పాఠశాల స్థాయిల్లో పాఠశాల విద్యామండళ్ళు వుండాలి. పాలసీ పరమైన నిర్ణయాలన్నీ

ఇవి తీసుకోవాలి. యంత్రాంగం వీటిని అమలు చెయ్యాలి. ఈ మండళ్ళలో విద్యారంగ నిపుణులు, అనుభవజ్ఞులు వుండాలి. రాష్ట్రస్థాయి మండలికి విద్యామంత్రి, జిల్లాస్థాయిలో జిల్లాపరిషత్ ఛైర్మెన్ అధ్యక్షులుగా వుండాలి. మండల, పాఠశాల స్థాయికి వచ్చేటప్పటికి స్థానిక ప్రభుత్వాలు, దాతలు, తల్లిదండ్రులు, విద్యారంగ అభిమానులు మండళ్ళలో అధికంగా వుంటారు.

పాఠశాల వ్యవస్థ ప్రాథమిక, సెకండరీ వ్యవస్థలుగా వేర్వేరుగా వుండాలి. వేరుగా సంచాలకులు, డియివోలు వుండాలి. అట్టడుగు స్థాయిలో పాఠశాల కాంప్లెక్సు వ్యవస్థ వుంటుంది. ఇంటర్మీడియేట్ కూడాగల ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ దీనికి నాయకత్వం వహించాలి. అన్ని స్థాయిలో ప్రజాభాగస్వామ్యం, విద్యావేత్తల ప్రమేయం వుండే స్వతంత్ర వ్యవస్థలుండాలన్నది ప్రధానసూత్రంగా వుండాలి.

సర్వశిక్షాభియాన్‌ను పాఠశాల విద్యలో విలీనం చెయ్యాలి, సమాంతర వ్యవస్థలకు వీడ్కోలు చెప్పాలి.

## వివిధ దశల పాఠశాలలు

ప్రాథమిక పాఠశాలలపై కేంద్రకరించడంతోనే మన విద్యారంగం బాగుపడుతుంది. దీన్ని తీవ్రంగా మనం నిర్లక్ష్యం చేశాం. వీటిని పెద్ద ఎత్తున ఆధునీకరించినపుడు మాత్రమే ఇవి మనుగడ సాగించగలవు.

దీనికోసం ప్రతిపంచాయితీలో అన్ని హంగులు- 7 తరగతి గదులు, ప్రధానోపాధ్యాయుడు, తరగతికి ఒక టీచరు, పూర్వ ప్రాథమిక విద్య, దానికిద్దరు మహిళా టీచర్లు ఇతర హంగులుండే ప్రాథమిక పాఠశాల మొదట ఒకటి నిర్మించాలి. ఒక్కోదానికి కోటి ఖర్చుగావచ్చు, 10 వేల స్కూళ్ళు ఇలాంటివి నెలకొల్పాలి.

అప్పర్ ప్రైమరీ స్కూళ్ళు మన రాష్ట్రంలో పెద్దగా రాణించలేదు. అరకొర వసతులు, దగ్గరగా ఉన్నత పాఠశాలలుండటం దీనికి కారణం. వుంటే అన్ని హంగులున్న యు.పి.స్కూళ్ళు వుండాలి. వీటిని నిరుత్సాహ పరచడం మంచిది.

పూర్వ ప్రాథమిక విద్య పాఠశాలల విద్యలో భాగంగా ప్రాథమిక పాఠశాలకు అనుబంధంగా వుండాలి. దీనికి శిక్షణ పొందిన మహిళా టీచర్లే వుండాలి. అంగన్‌వాడీలతో సమన్వయం చేసుకోవాలి.

మండలానికి రెండు ఉన్నత పాఠశాలల్ని కేంద్రీయ విద్యాలయాల నమూనాలో తీర్చిదిద్దాలి. వీటిలో +2 కూడా వుండాలి. కంప్యూటర్ కోర్సు, దానికి రెగ్యులర్ టీచరు, పదోతరగతిలో దీనికి పరీక్ష వుండాలి.

ఇక జూనియర్ కళాశాలల్ని క్రమంగా ఉన్నత పాఠశాలల్లో విలీనం చెయ్యాలి. ప్రస్తుత వ్యవస్థలోని అధ్యాపక ఉద్యోగులకున్న హక్కుల్ని సౌకర్యాల్ని కాపాడాలి.

## వివిధ యాజమాన్యాల పాఠశాలలు

మనరాష్ట్రంలో వున్నన్ని యాజమాన్యాలు, వ్యవస్థలు బహుశా ఏ రాష్ట్రంలో వుండవు. ఏకీకృత వ్యవస్థ లేక పోవడం పాలనా పరంగానూ, విద్యాపరంగానూ మనకు తీవ్రనష్టం తెచ్చింది.

దీన్ని దృష్టిలో వుంచుకొన్నప్పుడు ప్రభుత్వ, పంచాయితీరాజ్. మున్సిపల్ యాజమాన్యాల పాఠశాలల్ని ఒక గొడుగు కిందికి తేవాలి. ఇవిగాక ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలుంటాయి. గిరిజన ప్రాంతాల్లోని అన్ని యాజమాన్యాల పాఠశాలల్ని ఐటిడిఎకి అప్పగించాలి. ఐటిడిఎకి ప్రతేక విద్యావిభాగం వుండాలి. గురుకులాలన్నిటిని ఒక డైరెక్టరేట్‌లోకి తేవాలి. కస్తూర్బా విద్యాలయాలు, మోడల్‌స్కూళ్ళు విద్యాశాఖ పాఠశాలలుగా మారాలి.

ఇలా ఏకీకృతం చేసేపుడు న్యాయ సమస్యలు తలెత్తకుండా ఇప్పుడు పనిచేస్తున్న వారికి ఇప్పటి సౌకర్యాలు కొనసాగించాలి.

పాఠశాలలన్నీ పాలనా పరంగా ఒక యాజమాన్యంలోకి వచ్చినప్పటికి వాటి రోజువారీ నిర్వహణలో అట్టడుగున ప్రజలకు, పంచాయితీలకు, మున్సిపాలిటీలకు, పెద్దపాత్ర వుండాలి.

ప్రైవేటు పాఠశాలలకు ఇకపై కొత్త అనుమతులు ఇవ్వరాదు. కనీసం 75శాతం పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివేలా ప్రభుత్వానికి ఒకలక్ష్యం వుండాలి. ఇది తక్షణ లక్ష్యం. తర్వాత దీన్ని పెంచుకొంటూ పోవాలి. ప్రైవేటు పాఠశాలల లావాదేవీలన్ని (ఫీజులు, జీతాలు వగైరా) ఆన్‌లైన్‌లోనే జరగాలి. ప్రభుత్వ అకడమిక్ క్యాలెండర్ను పాఠ్యగ్రంధాలను ఇవి పాటించి తీరాలి. తల్లిదండ్రులకు చట్టబద్ధ హక్కులు వుండాలి. చైన్‌స్కూళ్ళని నిషేధించాలి.

కామన్‌స్కూలు విద్యావ్యాపార వ్యతిరేకత ప్రభుత్వ లక్ష్యాలుగా వుండాలి.

ప్రయోగాత్మక పాఠశాలల్ని నడుపుతున్న గొప్ప సామాజిక సంస్థలకు ప్రోత్సాహం ఇవ్వాలి. వారి అనుభవాల్ని నేర్చుకోవాలి. విద్యారంగం మూసబోసినట్టుగాక సృజనశీలంగా విభిన్నంగా వుండాలి. అలాగే హాస్టళ్ళను కులాల వారీగాగాక సమీకృతాలుగా మార్చాలి. వీటికి పాఠశాలలకు అనుబంధం వుండాలి.

## అకడమిక్ వ్యవస్థలు

ఎస్‌సిఇఆర్‌టిని స్వతంత్ర సాధికార వ్యవస్థగా మార్చాలి. దీనికి అనుబంధ సంస్థలుగా డైట్లు వుండాలి. పరిశోధన, అధ్యయనం, నూతనావిష్కరణలు, విద్యారంగ నిపుణుల్ని క్షేత్రస్థాయి అనుభవజ్ఞుల్ని కూడగట్టుకోడం దీని లక్ష్యాలుగా వుండాలి. అనుభవం, నైపుణ్యంగల వారిని ఎక్కడినుంచైనా తెచ్చుకొనే వీలు దీనికుండాలి. అకడమిక్ విషయాలన్నిటినిలో దీనిదే అంతిమ నిర్ణయం కావాలి.

ప్రతి జిల్లాలోనూ సబ్జెక్టువారీగా అకడమిక్ గ్రూపులుండాలి. అనుభవంగల టీచర్లను దీనికి వినియోగించుకోవాలి. డైట్లు, జిల్లా స్థాయి పరిశోధనలు, అధ్యయనాలు, సామాగ్రి తయారీ, శిక్షణలు చేపట్టాలి.

(తరువాయి 10వ పేజీలో)

# నూతన విద్యా విధానం ఫైనల్ డాక్యుమెంట్

# పాఠశాల విద్యలో భారీ మార్పులు



నాగటి నారాయణ
విద్యారంగ విశ్లేషకులు
9490300577

భారత దేశానికి నూతన విద్యా విధానం 2019 ని రూపొందించే 484 పేజీల ముసాయిదా పత్రం గత జూన్, జూలై నెలల్లో పబ్లిక్ డొమెయిన్ లో వుంచబడింది. దానిపైన వచ్చిన రెండు లక్షలు పైగా సూచనలు, సలహాల దరిమిలా కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ 55 పేజీల ఫైనల్ డాక్యుమెంటును ఖరారు చేసింది. దీనిని యథాతథంగా పార్లమెంట్ ఆమోదిస్తే విద్యారంగంలో భారీ మార్పులు జరిగే అవకాశం వుంది. పాఠశాల విద్యకు సంబంధించిన ముఖ్యమైన విషయాలను సంక్షిప్తంగా పేర్కొంటున్నాను. వీటి ప్రభావం, పర్యవసానాలను ఉపాధ్యాయులు, విద్యారంగ శ్రేయోభిలాషులు పరిశీలించాలి.

**ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ :** పిల్లల వయసు ఆరేళ్ళలోపే మెదడు 85% వికసిస్తుంది. ఆ వయసులో నేర్చుకునే ప్రాథమిక విషయాలు భవిష్యత్ జీవితానికి పునాది వంటివి. అందువలన 'ఎర్లీ చైల్డుహుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ (ఈసీసీఈ)' ఎంతో విలువైనది. ఈ దశలో అక్షరాలు, భాషలు, అంకెలు, లెక్కించడం, రంగులు, ఆకారాలు, ఆటలు, పజిల్స్, డ్రాయింగ్, పెయింటింగ్, క్రాఫ్ట్, డ్రామా, పప్పెట్రీ, మ్యూజిక్, లాజికల్ థింకింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్ తదితర బహుముఖ విషయాలు కృత్యాధార క్రీడా పద్ధతుల ద్వారా అందించాలి. ఇందుకు సంబంధించిన కరిక్యులమ్, పెడగాజికల్ ఫ్రేమువర్కుని ఎన్సీఈఆర్టీ తయారుచేసి ఎర్లీ చైల్డుహుడ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్సుకి అందించాలి. అవి: 1.అంగన్వాడీలు, 2.ప్రైమరీ స్కూల్సుతో కలిసివుండే అంగన్వాడీలు, 3.ప్రీ ప్రైమరీ స్కూల్స్. ప్రత్యేకంగా శిక్షణ పొందిన వర్కర్స్/టీచర్స్ ద్వారా బాలలందరికీ హై క్వాలిటీ ఈసీసీఈ అందించే ఏర్పాట్లు చేయాలి.

**అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం :** పాఠశాల విద్యతో పాటు జీవిత పర్యంతం నేర్చుకోవడానికి పునాదిగా తోడ్పడే అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం తప్పనిసరి. ఈ విషయంలో నెలకొన్న సంక్షోభాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సర్వేలు ఎత్తిచూపాయి. ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ పూర్తిఅయిన విద్యార్థుల్లో 5 కోట్లమందికి చదవడం మరియు కూడికలు తీసివేతలు వంటి లెక్కలు చేయడం రావడం లేదని తెలుస్తోంది. ఈ పరిస్థితిని నివారించక పోతే ఇంకొన్ని సంవత్సరాలు గడిస్తే ఆ సంఖ్య 10 కోట్లు కావచ్చు. కనుక విద్యార్థులు అందరికీ అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం అలవర్చడానికి జాతీయ కర్తవ్యంగా తక్షణం వివిధ చర్యలు చేపట్టాలి. ప్రతికూల పరిస్థితులు, తక్కువ అక్షరాస్యత మరియు ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ఎక్కువగా వుండే పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి, ఉపాధ్యాయ నియామకాల్లో స్థానికులు, మహిళలకు ప్రాధాన్యత యివ్వాలి. ప్రపంచంలో కొన్ని చోట్ల మంచి ఫలితాలిచ్చిన విధానం విద్యార్థులే ఒకరికొకరు చెప్పుకునే (పీర్ ట్యూటరింగ్) పద్ధతిని పాటించాలి. సివిల్ సొసైటీ సంస్థలు, సామజిక న్యాయం శాఖలు ట్రెయిన్డ్ వాలంటీర్లను ఏర్పాటు చేసి ఒక్కొక్కరు ఒక్కో విద్యార్థికి బోధించే పథకంతో పెద్ద మార్పు తేవాలి. చదవడం, రాయడం, మాట్లాడడం, లెక్కించడం, మున్నగు అక్షరాస్యత, సంఖ్య పరిజ్ఞానం పెంపుదలకు నిరంతరం ప్రత్యేక కృషి జరగాలి. ఆహారం, ఆరోగ్యం విషయాల్లో విద్యార్థులకు తోడ్పడే కౌన్సిలర్లు, సామాజిక సంస్థల సపోర్టును సమకూర్చాలి. ఖాళీ కడుపుతో క్లాసులో కూర్చున్నా విద్యార్థులు చదువు మీద శ్రద్ధ పెట్టలేరని కొన్ని పరిశోధనలు తేల్చినవి. అందువలన పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం పూట అల్పాహారం (బ్రేక్ ఫాస్ట్) అందించాలి.

**డ్రాపౌట్లు నివారించి సార్వత్రిక విద్య సాధించాలి :** అందరూ బడిలో చేరి మధ్యలో మానేయకుండా 12 వ తరగతి వరకూ కొనసాగితేనే సార్వత్రిక పాఠశాల విద్యాలక్ష్యాన్ని సాధించినట్లు. సర్వశిక్ష అభియాన్,విద్యాహక్కు చట్టం వల్ల ప్రాథమిక విద్యలో దాదాపు నూరుశాతం నమోదు జరుగుతోంది. కానీ 6-8 తరగతుల్లో 90.7% మంది, 9-10 తరగతుల్లో 79.3% మంది, 11-12 తరగతుల్లో 51.3% మంది మాత్రమే మిగులుతున్నారు. ఐదో తరగతి నుండి ముఖ్యంగా ఎనిమిదో తరగతి తర్వాత ఎక్కువమంది డ్రాపౌట్ అవుతున్నారు. 2015 సంవత్సరంలో బడి ఈడు (6-18 సం.లు) పిల్లల్లో 6.2 కోట్లమంది డ్రాపౌట్ అయినట్లు విద్యా గణాంకాల్లో ప్రకటించబడింది. ఈ పరిస్థితిని చక్కదిద్దడం ముఖ్యమైన కర్తవ్యం కావాలి. డ్రాపౌట్ అయినవారిని తిరిగి పాఠశాలల్లో చేర్చాలి, ఇకముందు ఎవరూ డ్రాపౌట్ కాకుండా చూడాలి. ప్రీ ప్రైమరీ నుండి 12 వ తరగతి వరకు నిరాటంకంగా చదువు కొనసాగడానికి అనువుగా పాఠశాలల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెంచాలి. ఎక్కువమంది విద్యార్థులు వుండే విధంగా పాఠశాలల స్థాయిని, పరిధిని అప్ గ్రేడ్ చేసి విద్యార్థుల ముఖ్యంగా అమ్మాయిల కన్వేయన్స్ కోసం ట్రాన్సుపోర్టు మరియు హాస్టల్ వసతి కల్పించాలి. విద్యార్థుల హాజరు, అభ్యసన స్థాయిని నిరంతరం పరిశీలిస్తూ డ్రాపౌట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యాహక్కు చట్టంలోని "ఫ్రీ అండ్ కంపల్సరీ" నిబంధనను ప్రీ ప్రైమరీ నుండి 12 వ తరగతి వరకు విస్తరించే విషయాన్ని

పరిశీలించాలి. స్కూల్సు/కాంప్లెక్సుల్లో కౌన్సిలర్లను నియమించాలి. కౌన్సిలర్లు మరియు టీచర్లు నిరంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు కమ్యూనిటీతో సంప్రదించుతూ విద్యార్థుల హాజరు, అభ్యసన కోసం కృషి చేయాలి. ఈ కృషిలో ఉత్తమ ఉపాధ్యాయులను ప్రోత్సహించి డ్రాపౌట్స్ అధికంగా వుండే పాఠశాలల్లో నియమించాలి మరియు విద్యార్థులు యిష్టంగా నేర్చుకోవడానికి అనువుగా కరిక్యులం రూపొందించాలి.

**సమగ్ర అభ్యసనకు అనువైన కరిక్యులమ్, పెడగాజి :** 3-8, 8-11, 11-14 మరియు 14-18 సంవత్సరాల వయసుల విద్యార్థుల్లో అభ్యసన స్థాయి, అభిరుచులు మారుతుంటవి. అందుకు తగిన విధంగా కరిక్యులమ్ మరియు పెడగాజి స్ట్రక్చరుని 5+3+3+4 గా మార్చాలి. మూడేళ్ళ ప్రీ స్కూల్ +1-2 తరగతులను ఫౌండేషనల్‌బీ 3-5 తరగతులను ప్రిపరేటరీబీ 6-8 తరగతులను మిడిల్ మరియు 9-12 తరగతులను హై స్కూల్ స్టేజీలుగా పరిగణించాలి. ఫౌండేషనల్ స్టేజిలో ఈసీసీఈ లో పేర్కొన్న విషయాలను ప్లే/యాక్టివిటీ పద్ధతిలో అందించాలి. ప్రిపరేటరీ స్టేజిలో చదవడం, రాయడం, మాట్లాడడం, వ్యాయామం, ఆర్ట్, భాషలు, సైన్స్, మ్యాథ్స్ అలవాటు చేయాలి. మిడిల్ స్టేజిలో సబ్జెక్ట్ టీచర్లతో సైన్స్, మ్యాథ్స్, సోషల్ సైన్సెస్, హ్యూమానిటీస్ విషయాలను చర్చా పద్ధతిలో బోధించాలి. హైస్కూల్ (సెకండరీ) స్టేజిలోని నాలుగు సంవత్సరాల్లో మిడిల్ స్టేజిలో నేర్చుకున్న సబ్జెక్టులపై మరింత లోతైన, క్లిష్టమైన అభ్యసనతో పాటు బహుళ సబ్జెక్టులు విభాగాల అధ్యయనంతో జీవితాశయాలకు అనువైన విషయాలను నేర్చుకునే వెసులుబాటు వుండాలి. ఈ నాలుగు దశలనేవి కరిక్యులర్, పెడగాజికి సంబంధినవే తప్ప ఫిజికల్ ఇనుఫ్రాస్ట్రక్చర్ అలాగే వుండాల్సిన అవసరం లేదు. సెకండరీ స్టేజిలో రెగ్యులర్ సబ్జెక్టులతో పాటు వ్యాయమ విద్య, ఆర్ట్స్, ఒకేషనల్ క్రాఫ్ట్స్ మున్నగు వాటిలో ఇష్టమైన సబ్జెక్టులను ఎంచుకుని నేర్చుకునే అవకాశం వుండాలి,

**త్రిభాషా విధానం** : కనీసం ఎనిమిదో తరగతి వరకు ఇంటి/మాతృ / స్థానిక భాషలోనే బోధనా మాధ్యమం వుండాలి. భాషా ఉపాధ్యాయులను భారీ సంఖ్యలో నియమించాలి. రాజ్యాంగం 8వ షెడ్యూలులోని భాషల బోధనకు అవసరమైన ఉపాధ్యాయులను రాష్ట్రాల మధ్య పరస్పరం ఇచ్చిపుచ్చుకునే ఏర్పాటు చేసుకోవాలి. జాతీయ ఐక్యత, బహుళ భాషల అధ్యయనానికి వెసులుబాటుగా త్రిభాషా సూత్రాన్ని పాటించాలి. ఏ రాష్ట్రంపైనా ఏ భాషా రుద్దబడదు. మాతృ / స్థానిక భాషా మాధ్యమం గల విద్యార్థులు 6 వ తరగతి నుండి సైన్స్ సబ్జెక్టుని బైలింగ్వల్ (ద్విభాషా) గా నేర్చుకోవాలి. 9 వ తరగతి పూర్తి అయ్యేసరికి సైన్స్ సబ్జెక్టుని ఇంటి భాషలో మరియు ఇంగ్లీష్ భాషలోనూ మాట్లాడగలగాలి. అంతర్జాతీయ సబ్జెక్టులు అయిన బిజినెస్ స్టడీస్, ఎకౌంటెన్సీ, సైకాలజీ మున్నగు సబ్జెక్టులను ద్విభాషా విధానంలోనే నేర్చుకోవాలి. భారతీయ భాషలు అన్నిటికీ మూలమైన సంస్కృత భాషను పాఠశాల మరియు ఉన్నత విద్యల్లో ఆప్షనల్ సబ్జెక్టుగా తీసుకోవాలి.

**ఏడాదిలో రెండుసార్లు బోర్డు ఎగ్జామినేషన్స్ :** విద్యార్థులు బట్టీ పెట్టాల్సిన అవసరం లేకుండా నిర్మాణాత్మక మదింపుకు అనువుగా మూల్యాంకన విధానం పూర్తిగా మారాలి. విషయ పరిజ్ఞానం, విశ్లేషణ, నిశిత ఆలోచనలను కల్గించి అభ్యసన స్థాయిని అభివృద్ధి చేసేందుకు అసెస్ విధానం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తోడ్పడాలి. ఇప్పుడున్న బోర్డు పరీక్షల వల్ల విద్యార్థులు కోచింగ్ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు. అన్ని విషయాలను నేర్చుకోవాల్సిన విలువైన సమయమంతా పరీక్షల కోసమే కుదించుకు పోతోంది. విద్యార్థుల సంపూర్ణ వికాసానికి హాని చేస్తున్న ఈ పద్ధతి మారాలి. విద్యార్థులు యిష్టమైన సబ్జెక్టుల్లోనే పరీక్షలు రాసుకునేందుకు అనువుగా బహుళ సబ్జెక్టులు వుండాలి. ఆ విధమైన బోర్డు పరీక్షలను విద్యాసంవత్సరంలో రెండుసార్లు నిర్వహించాలి. ఇందుకు సంబంధించిన మార్గ దర్శకాలను 2020 నుండి అమల్లోకొచ్చే నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమువర్క్ ఆధారంగా ఎన్సీఈఆర్టీ తయారుచేసి, టీచర్లను సంసిద్ధం చేసి 2022 నుండి అమలు చేయాలి. దేశంలోని అన్ని బోర్డు పరీక్షల నాణ్యత, ప్రమాణాల నిర్వహణకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వరంలో జాతీయ స్థాయి రెగ్యులేటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి 21వ శతాబ్దపు నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి.

**ఉపాధ్యాయుల నియామకాలు, బదిలీలు :** విద్యార్థులను జాతి నిర్మాతలుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులకు సమాజంలో గౌరవస్థానం వుంది. కానీ ఆ స్థానం దిగజారుతున్న విషయమూ తెలిసిందే. ఉపాధ్యాయ శిక్షణ, రిక్రూట్మెంట్, డిప్లాయిమెంట్, సర్వీస్ కండిషన్స్ సరిగా లేకపోవడమే కారణాలు. ఈ పరిస్థితి మారాలి. నాణ్యత, ప్రేరణ, సాధికారత గల ఉపాధ్యాయులు కావాలి. స్కాలర్షిప్పులు ఏర్పాటు చేసి అయినా ప్రతిభావంతులకు నాలుగు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బి.ఈడీ కోర్సుతో శిక్షణ యివ్వాలి. టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టిఈటి) మరియు తరగతి గదిలో డిమానుస్ట్రేషన్, ఇంటర్వ్యూలో నెగ్గినవారినే నియమించాలి. గ్రామీణ ప్రాంతాల వారిని, ముఖ్యంగా మహిళలను ఉపాధ్యాయ శిక్షణకు ప్రోత్సహించాలి. ఉపాధ్యాయులు పనిచేసే స్కూల్ వద్ద వుండేందుకు నివాస ఏర్పాట్లు చేయాలి. ఉపాధ్యాయుల బదిలీలను చాలా పరిమితం చేయాలి. కుటుంబానికి సంబంధించిన ప్రత్యేక సమస్యల విషయంలో మరియు ప్రమోషన్ల సందర్భంలో మాత్రమే బదిలీలు వుండాలి. ఎక్కువ కాలం ఒకే చోట పనిచేస్తే విద్యార్థులకు, స్థానిక సమాజానికి దగ్గరయ్యే అవకాశం కలుగుతుంది. స్కూల్ కాంప్లెక్స్ నుండే దాని పరిధిలోని అన్ని స్కూళ్లకు, సబ్జెక్టులకు అవసరమైన ఉపాధ్యాయులను డిప్లాయ్ చేయబడాలి. ఉపాధ్యాయులు స్వయంకృషి, స్వీయ అధ్యయనంతో పాఠశాలల్లో, కాంప్లెక్సుల్లో, రిసోర్స్ సెంటర్సులో మరియు డైట్సులో అకడమిక్ లీడర్షిప్ పోస్టులకు ప్రమోట్ అయ్యే అవకాశాలు వుండాలి. (తరువాయి 10వ పేజీలో)

# డిఇఓ కార్యాలయాల వద్ద ధర్నాలు




యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నవంబర్ 3వ తేదీన రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ అధ్యక్షతన విజయవాడలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సాబ్జీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో అనేక మార్పులు తెస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అరకొర నిధులతో మౌలిక వసతులు మార్పు చేస్తామని చెబుతోంది. అన్ని పాఠశాలలలో ఇంగ్లీషు మీడియం పెట్టాలని, తెలుగు సబ్జెక్టు మాత్రమే ఉంటుందని ప్రకటించడం వల్ల భవిష్యత్‌లో తెలుగు మీడియం లేకుండా పోవడం జరుగుతుందన్నారు. విద్యారంగంలో వచ్చే మార్పుల కోసం కార్యాచరణ చేపట్టాలని అన్నారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. ప్రభుత్వంతో జరిపిన ప్రాతినిధ్యాలు గురించి, వివిధ సమస్యల పరిష్కారానికి చేసిన కృషి వివరించారు. అప్‌గ్రేడేషన్ పోస్టులు అర్హత కలిగిన ఎస్‌జిటి టీచర్లకు ప్రమోషన్స్ కోసం చేసిన కృషిని వివరించారు. మూడవ మెథడాలజీ, పిజి డిగ్రీ కల్గినవారికి ప్రమోషన్స్ ఇవ్వలేదని, వెంటనే వారికి ప్రమోషన్ ఇప్పించేందుకు పోరాటం చేస్తామని అన్నారు.

నవంబర్ నెలాఖరులోగా జిల్లా కౌన్సిల్ సమావేశాలు పూర్తి చేసుకొని డిసెంబర్ 14,15 తేదీల్లో, రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జరుపుకోవాలని కార్యవర్గం నిర్ణయించింది.

డిఇఓ కార్యాలయాల్లో సమస్యలు పేరుకొని పోయాయని, వాటి పరిష్కారంకోసం నవంబర్ 27వ తేదీన అన్ని జిల్లా డిఇఓ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించాలని తీర్మానించారు.

ఆర్ఎంఎస్ఏ జీతాలు, పిఎఫ్, ఏపిజిఎల్ఐ ఫైనల్ పేమెంట్స్, లోన్లు చెల్లింపులకోసం, అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లని నియమించాలని నవంబర్ 6వ తేదీన డిఇఓ / డివైఇఓ ఆఫీసుల ఎదుట నిరసనలకు రాష్ట్ర కార్యవర్గం పిలుపునిచ్చింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో తీసుకొస్తున్న పరిణామాలపై రౌండ్‌టేబుల్ సమావేశాలు, సదస్సులు నిర్వహించాలని కార్యవర్గం తీర్మానించింది.

సమావేశంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్, రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, బి.శ్రీదేవి, రాష్ట్ర కార్యదర్శులు గౌంటి గిరిధర్, డి.రాము, మహమ్మద్ జిలాన్, ఎ.కృష్ణసుందర రావు, జి. ప్రభాకరవర్మ, ఎన్.నాగమణి, ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి, ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు, ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ కె.విజయగౌరి, అన్ని జిల్లాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ◆



(6వ పేజీ తరువాయి)

## సమగ్ర దృక్పథంతో సంస్కరణలు చేపట్టండి

మూడు, అయిదు, ఆరు, ఎనిమిది తరగతుల్లో అభ్యసన మదింపు కోసం మూల్యాంకనం చేసి దాని ఆధారంగా రెమిడియల్ క్లాసులు విద్యా సంవత్సరం ప్రారంభంలో మూడు నెలల పాటు నిర్వహించాలి. వెనకబడ్డ పిల్లల కోసం వేసవిలో రెమిడియల్ కోర్సులు చేపట్టాలి. ఇంగ్లీషు మీడియం సెకండరీ పాఠశాలనుంచి సమాంతరంగా వుండాలి. ఏ స్థాయివరకైనా తెలుగు మీడియం చదివే అవకాశమూ వుండాలి. ప్రాథమిక పాఠశాలలో ఒక ఇంగ్లీషు టీచరు తప్పనిసరి కావాలి. నవోదయ విద్యాలయాల విధానం దీనికోసం పాటించవచ్చు. ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణా సంస్థల్ని పెంచి ప్రైవేటు సంస్థల్ని మూసి వెయ్యాలి.

### ప్రోత్సాహకాలు

సొమ్మురూపేణ పిల్లలకు, తల్లి దండ్రులకు చెల్లించడం కంటే ఆ సొమ్మును మంచి పాఠశాలల్ని నిర్మించడం కోసం వెచ్చించాలి. ప్రైవేటు స్కూళ్ళలో 25శాతం చేర్చడం అర్థరహితం. ప్రభుత్వ స్కూళ్ళలో సీట్లు దొరకనప్పుడు మాత్రమే ఈ అవకాశం వుండేలా కర్ణాటకలో వలె చట్టాన్ని మార్చవచ్చు. మధ్యాహ్న భోజనం పంచాయితీకొక వంటగది వ్యవస్థ ఏర్పర్చి పంచాయితీల ద్వారా అమలు చెయ్యాలి. ఏకరూప దుస్తులులాంటివి తల్లిదండ్రులకు సొమ్మునిచ్చి సమకూర్చు కొనేలా చెయ్యాలి. ప్రజల్ని, తల్లి దండ్రుల్ని, స్థానిక వ్యవస్థల్ని నమ్మడం ముఖ్యం.

### ఉపాధ్యాయులు

పిల్లలున్నచోట టీచర్లుండటం కీలకం. ప్రతీఏటా డియస్సీ జరపడంతోపాటు కేరళతరహాలో వెయిటింగ్ టీచర్ల వ్యవస్థ వుండాలి. అవపరమైనపుడు వెంటనే వీరిని ఉపయోగించు కోవాలి, ఉపాధ్యాయులు ఆన్‌లైన్ కోర్సులో తమ ప్రమాణాల్ని పెంచుకొనే అవకాశం వుండాలి. తల్లిదండ్రులకు టీచర్లు జవాబు దారీ కావాలి. వీరిని బోధనేతర పనుల నుండి, యాప్‌ల నుండి విముక్తిచేసి స్వేచ్ఛనివ్వాలి. బదిలీలకోడ్ తెచ్చి వేసవిలో మాత్రమే బదిలీలు జరపాలి.

### ప్రజా భాగస్వామ్యం

పిడియఫ్ ప్రతిపాదనల్లో కీలకమైంది పాఠశాలల్లో ప్రజాభాగ స్వామ్యం. రోజుల వారీ నిర్వహణలో తల్లి దండ్రులకు, పంచాయితీ లకు పెద్దపాత్ర వుండాలి. తల్లిదండ్రులకు హక్కుగా వుండాలి. మధ్యాహ్నభోజనం, పారిశుధ్యం, రిపేర్లు, నిర్మాణాలు ఇవన్నీ వారికి అప్పగించాలి. మూల్యాంకనం కూడా వారి సమక్షంలో జరగాలి. బడిచుట్టూ ఒక సామాజిక పొరవున్నపుడే బడి ఒంటరిది కాకుండా వుండగలదు.

పెద్దఎత్తున దాతల్ని కూడగట్టవచ్చు. కేరళ అనుభవం ఇదే. పూర్వవిద్యార్థుల్ని సమీకరించవచ్చు. స్థానిక వనరుల్ని వినియోగించు కోవచ్చు. దీనివల్ల బడి ఒంటరిగా మిగలకుండా బలమైన వ్యవస్థగా మారుతుంది. దానికి జవాబుదారీ తనంకూడా పెరుగుతుంది. ◆

(8వ పేజీ తరువాయి)

## పాఠశాల విద్యలో భారీ మార్పులు

**మరికొన్ని ముఖ్య విషయాలు :** సమ్మిళిత విద్య, స్కూల్ కాంప్లెక్సుల ద్వారా పాఠశాలల పరిపాలన, పాఠశాల విద్య అక్రిడిటేషన్ మరియు రెగ్యులేషన్ మున్నగు విషయాలు డాక్యుమెంటులో పేర్కొనబడినవి. పాఠశాల విద్యను ప్రభావితం చేసే నేషనల్ ఎడ్యుకేషన్ కమిషన్, స్టేట్ ఎడ్యుకేషన్ కమిషన్ మరియు ఫైనాన్సింగ్ విషయాలు కూడా ముఖ్యమైనవే.

**పరిశీలించాల్సిన విషయాలు :**

1) ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ విషయంలో స్పష్టత లేదు. ఆ దశలో నేర్పాల్సిన విషయాలు ఎక్కువగా పేర్కొనబడినవి. అనేక బాధ్యతలున్న అంగన్వాడీ వర్కర్లు/టీచర్లు ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ అందించగలరా?
2) అభ్యసన సామర్థ్యాల్లో సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి అవసరమైనంతమంది ఉపాధ్యాయులను నియమించాలని చెబుతూ మళ్ళీ ట్యూటర్లు, వాలంటీర్లు అనడం ఎందుకు?
3) ప్రీ ప్రైమరీ నుండి సెకండరీ (12 వ తరగతి వరకు) విద్యాహక్కు చట్టాన్ని విస్తరించే విషయాన్ని పరిశీలించాలనే సూచన మాత్రమే వుంది. అది అమలు గ్యారెంటీ ఏది?
4) కరిక్యులమ్, పెడగాజి 5+3+3+4గా మారి అందుకను వుగా స్కూల్స్ స్ట్రక్చర్ మారకపోతే కుదురుతుందా? ముఖ్యంగా ప్రీ ప్రైమరీ +1 మరియు 2 తరగతులను ఎలా పరిగణిస్తారు? 5+3+3+4 రీ డిజైన్ ప్రాతిపదిక వివరణ లేదు.
5) త్రిభాషా సూత్రంలో ఇప్పటి వరకు గల ఇంగ్లీష్ భాష ప్రస్తావనే లేదు. ఏ భాషనూ రుద్దేది లేదని చెబుతూనే ఆప్షనల్ సబ్జెక్టుగా సంస్కృత భాషను నేర్చుకోవాలని సూచించబడింది. ఇంగ్లీష్ సబ్జెక్టును, ఇంగ్లీష్ మీడియంను విస్మరించడం విద్యారంగానికి వరమౌతుందా శాపమౌ తుందా?
6) సెకండరీ స్థాయిలో బహుళ సబ్జెక్టులు, విభాగాలను ఎంచుకునే వెసులుబాటు విద్యార్థులకు యివ్వడం స్వాగతించదగిందే. అందుకు తగినంతమంది ఉపాధ్యా యులు లేకపోతె అది అమలు జరిగేది కష్టం. ఏ విషయం లో కేంద్రీయ విద్యాలయాల్లోనే ఉపాధ్యాయులు లేరని కోరుకున్న కొన్ని సబ్జెక్టులను అనుమతించడం లేదు.
7) ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షలు మరియు జాతీయ స్థాయి రెగ్యులేటరీ వ్యవస్థ రాకడతో స్టేట్ ఎగ్జామినేషన్ బోర్డుల మనుగడ సందేహమే.
8) అన్ని స్థాయిల్లో (ఫౌండేషనల్, ప్రిపరేటరీ, మిడిల్, సెకండరీ) నాలుగేళ్ళ బి.ఈడీ చేసినవారే ఉపాధ్యాయులుగా వుండాలనడం, రిక్రూట్మెంట్, డిప్లాయిమెంట్ వంటి ఉపాధ్యాయులకు సంబంధించిన విషయాల పర్యవసానం తీవ్రంగానే ఉండవచ్చు.
9) పాఠశాలల నిర్వహణ, పనివిధానంలో స్కూల్ కాంప్లెక్సుల విధానం కీలకంగా మారే అవకాశం ఉంటుంది. ◆




# జనరల్ ప్రావిడెంట్ ఫండ్ నిబంధనలు (GPF)



T.S.L.N.మల్లేశ్వరరావు
ఐక్యఉపాధ్యాయ
ప్రధాన సంపాదకులు

1-09-2004కు ముందు సర్వీసులో చేరి ఒక సంవత్సరం సర్వీస్‌గల ప్రభుత్వ, పంచాయితీరాజ్ ఉద్యోగులు పిఎఫ్ చందా దారులుగా చేరుటకు అర్హులు. ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగులు జనరల్ ప్రావిడెంట్ ఫండ్ ద్వారా చందాదారులు అవుతారు. ఈ అక్కౌంట్లు ఏజి కార్యాలయం వారు నిర్వహిస్తారు. పంచాయిరాజ్ ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ ప్రావిడెంట్ ఫండ్‌గా చందాలు చెల్లిస్తారు. ఆయా జిల్లాల జిల్లా పరిషత్‌లు ఈ అక్కౌంట్లు నిర్వహిస్తాయి.

**చందా :** ఇన్స్యూరెన్స్ లేనివారు జీతంలో 12%, ఇన్స్యూరెన్స్ ఉన్నవారు 6% వంతున చందా చెల్లించాలి. ఉద్యోగ విరమణకు నాలుగు నెలల ముందు తప్పనిసరిగా చందా మినహాయింపు నిలిపివేయాలి. (జిఓ ఎంఎస్ నం. 1; తేది. 03. 01. 1989) సస్పెన్షన్ పీరియడ్‌లో చందా చెల్లింపు ఉద్యోగి ఐచ్ఛికము.

**నామినేషన్ :** ఉద్యోగి తన మరణానంతరం పిఎఫ్ సొమ్ము ఎవరెవరికి ఎంతెంత మొత్తం చెందవలెనో ఒకరికిగాని అంతకు మించిగాని నామినేషన్ ఇవ్వాలి. పాత నామినేషన్ రద్దు చేసుకుంటూ, తాజా నామినేషన్‌ను ఎప్పుడైనా ఇవ్వవచ్చును. నామినేషన్ ఇవ్వకుండా చనిపోతే వారసత్వ హక్కుగల కుటుంబ సభ్యులకు సమాన భాగాలలో చెల్లిస్తారు.

**వడ్డీ :** జిపిఎఫ్ నిల్వలపై వడ్డీని ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఉత్తర్వుల ద్వారా ప్రకటిస్తుంది. ఆ మేరకు వడ్డీ చెల్లించబడుతుంది. వడ్డీ రేట్లు క్రింద తెలిపిన విధంగా ఉన్నాయి.

| FROM | TO | % |
|---|---|---|
| 1-Apr-1984 | 31-Mar-1985 | 10 |
| 1-Apr-1985 | 31-Mar-1986 | 10.5 |
| 1-Apr-1986 | 31-Mar-2000 | 12 |
| 1-Apr-2000 | 31-Mar-2001 | 11 |
| 1-Apr-2001 | 31-Mar-2002 | 9.5 |
| 1-Apr-2002 | 31-Mar-2004 | 9 |
| 1-Apr-2004 | 30-Nov-2011 | 8 |
| 1-Dec-2011 | 31-Mar-2012 | 8.6 |
| 1-Apr-2012 | 31-Mar-2013 | 8.8 |
| 1-Apr-2013 | 31-Mar-2016 | 8.7 |
| 1-Apr-2016 | 31-Dec-2016 | 8.1 |
| 1-Jan-2017 | 31-Mar-2017 | 8 |
| 1-Apr-2017 | 30-Jun-2017 | 7.9 |
| 1-Jul-2017 | 31-Dec-2017 | 7.8 |
| 1-Jan-2018 | 30-Sep-2018 | 7.6 |
| 1-Oct-2018 | 30-Jun-2019 | 8 |

**కుటుంబం (రూల్ 2సి) :** ప్రావిడెంట్ ఫండ్ నిబంధనల ప్రకారం క్రిందివారు కుటుంబ సభ్యులుగా పరిగణించబడతారు.

1. పురుష ఉద్యోగులైతే భార్య లేదా భార్యలు, తల్లిదండ్రులు, పిల్లలు, మైనర్ సోదరులు, అవివాహిత సోదరిమణులు, మరణించిన కుమారుని భార్య మరియు సంతానం, ఉద్యోగి తల్లిదండ్రులు జీవించిలేకపోతే వారి తల్లిదండ్రులు.
2. మహిళా ఉద్యోగులైతే భర్త, తల్లిదండ్రులు, పిల్లలు, మైనర్ సోదరులు, అవివాహిత సోదరిమణులు, మరణించిన కుమారుని భార్య మరియు సంతానం, ఉద్యోగి తల్లిదండ్రులు జీవించిలేకపోతే వారి తల్లిదండ్రులు.

**అప్పు తీసుకునే విధానం :** జిఓ నం. 40 విద్య; తేది. 07. 05. 2002 ప్రకారం అప్పు మంజూరు చేసే అధికారం ఉన్నత పాఠశా లల ఉపాధ్యాయులైతే ప్రధానోపాధ్యాయుల కు, ప్రాథమిక / ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులైతే సంబంధిత మండల విద్యాశాఖాధికారులకు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులైతే ఉప విద్యా శాఖాధికారులకు దఖలు పరచ బడింది.

భవిష్యనిధి (పిఎఫ్) ఖాతాలో నిల్వయున్న మొత్తం నుండి రెండు విధాలుగా అప్పు పొందవచ్చును. 1. తిరిగి చెల్లించే అప్పులు (తాత్కాలిక అడ్వాన్స్‌లు) 2. తిరిగి చెల్లించనవసరం లేని అప్పులు (పార్ట్‌ఫైనల్ అడ్వాన్స్‌లు)

**తిరిగి చెల్లించే అడ్వాన్స్‌లు (తాత్కాలిక లేదా టెంపరరీ అడ్వాన్స్‌లు):** భవిష్యనిధి నిబంధనలు రూల్ 14 (1) ప్రకారం తిరిగి చెల్లించే అప్పు మంజూరు చేయబడుతుంది. ఇది సాధారణంగా 3 నెలల వేతనం లేదా నిల్వ ఉన్న మొత్తంలో సగం. ఏది తక్కువైతే అది మంజూరు చేయబడుతుంది. మంజూరు అధికారి విచక్షణ మేరకు నిల్వవున్న మొత్తంలో 75% వరకు మంజూరు చేయ బడవచ్చు.

| అప్పు మంజూరు కారణము | నిబంధన |
|---|---|
| 1. చందాదారునికి లేదా కుటుంబ సభ్యులకు దీర్ఘ వ్యాధులకు చికిత్స పొందుటకు | రూల్ 14(1) (ఎ) (i) |
| 2. ఇతర దేశాలలో ఉన్నత విద్య కొరకు (సాధారణ, సాంకేతిక, వైద్య విద్య కొరకు ) | రూల్ 14(1) (ii) (ఎ) |
| మన దేశంలో చదువుకొనుటకు | |
| నాన్ గెజిటెడ్ ఉద్యోగులైతే | రూల్ 14(1) (ii) (బి) (1) |
| గెజిటెడ్ ఉద్యోగులైతే | రూల్ 14(1) (ii) (బి) (2) |
| 3. మతపరమైన, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించు నిమిత్తం | రూల్ 14(1) (ఎ)(iii) |

| | |
|---|---|
| **4. న్యాయ సంబంధమైన ఖర్చులకు, విధి నిర్వహణలో భాగంగా ప్రభుత్వేతర సంస్థలతో న్యాయపరమైన ఖర్చులకు** | **రూల్ 14(1) (ఎ)(iv)** |
| **5. ప్రభుత్వపరంగా ఏర్పడిన న్యాయ వివాదాలు ఎదుర్కొనుటకు** | **రూల్ 14(1) (ఎ)(v)** |
| **6. ఇంటి నిర్మాణం, కొనుగోలు, మరమ్మతులు మరియు ఆ నిమిత్తం అయిన అప్పులు తీర్చుటకు** | **రూల్ 14(1) (ఎ)(vi)** |
| **7. ఇంటి స్థలం కొనుగోలుకు లేదా ఆ సంబంధమైన అప్పు తీర్చుటకు** | **రూల్ 14(1) (ఎ)(vii)** |
| **8. 7వ నిబంధన ప్రకారం కొన్న ఇంటి స్థలంలో ఇల్లు నిర్మాణ నిమిత్తం** | **రూల్ 14(1) (ఎ)(viii)** |
| **9. ఉద్యోగ విరమణ చేయుటకు ఆరు నెలలముందు పొలం లేదా వ్యాపార, వాణిజ్యపరమైన స్థలం కొనుటకు** | **రూల్ 14(1) (ఎ)(ix)** |
| **10. మోటారు సైకిలు కొనుగోలు నిమిత్తం** | **రూల్ 14(1) (ఎ)(x)** |

**మంజూరైన అప్పు తిరిగి చెల్లించే వాయిదాలు :** మంజూరైన అప్పును సాధారణంగా 12 నుండి 24 వాయిదాలలో తిరిగి చెల్లించవలసి వుంటుంది. మంజూరు అధికారి అంగీకారంతో 36 నెలల వరకు వాయిదాలలో చెల్లించవచ్చును. అర్ధజీతం లేదా అంతకంటే తక్కువ వేతనం పొందే సెలవులోను, సబ్సిస్టెన్స్ అలవెన్స్ పొందే కాలంలో ఈ రికవరీలు చేయరు. చివరి వాయిదా తీరకముందే మరలా అడ్వాన్స్ మంజూరు చేయవచ్చును. గతంలో ఉన్న బకాయి, ప్రస్తుతం పొందిన అడ్వాన్స్ కలిపి ఆ మొత్తానికి వాయిదాలను నిర్ణయించి రికవరీ చేస్తారు. నిబంధనల మేరకు అర్హతపొందితే తాత్కాలిక ఋణాన్ని తిరిగి చెల్లించని అప్పుగా మార్చు కోవచ్చు.

రిటైర్మెంట్ ముందు నాలుగు నెలలో ఈ అప్పుకు సంబంధించి రికవరీ చేయరాదు. ◆

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

**''ఐక్యఉపాధ్యాయ''** కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపి స్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు.

**- సంపాదకవర్గం**

## సకాలంలో వార్తలు పంపండి

**''ఐక్యఉపాధ్యాయ''కు** పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30,31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు.

**- సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**




## ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తొలి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జితేంద్రకుమార్ మహేశ్వరి

ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ తొలి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ జితేంద్రకుమార్ మహేశ్వరిని రాష్ట్రపతి నియమించారు. ఆయన అక్టోబర్ 7న ప్రమాణస్వీకారం చేశారు. మధ్యప్రదేశ్ హైకోర్ట్ సీనియర్ నాయమూర్తిగా ఉన్న ఈయనను పదోన్నతిపై ఏ.పి. హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు.

జస్టిస్ జితేంద్రకుమార్ మహేశ్వరి 1961 జూన్ 29న మధ్యప్రదేశ్‌లో జన్మించారు. మధ్యప్రదేశ్ హైకోర్టులో ప్రాక్టిస్ ప్రారంభించి సివిల్, క్రిమినల్, రాజ్యాంగపరమైన కేసుల్లో పట్టా సాధించారు. 2005లో మధ్యప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులైనారు. 2008లో శాశ్వత న్యాయ మూర్తి అయ్యారు.

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**''ఐక్యఉపాధ్యాయ''** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతోపాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**


**''ఐక్యఉపాధ్యాయ''** యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ. 520002

ఇ-మెయిల్:**ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.?

**- సంపాదకవర్గం**



# ప్రపంచ గతినే మార్చిన అక్టోబర్ విప్లవం

ఎన్.వెంకటేశ్వర్లు
యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు


॥మార్క్సు, ఎంగెల్స్ మహా ప్రవక్తలై॥ ॥మానవ పురోగమన మార్గాలు తెరవగా॥ ॥లెనిన్ తపస్సు జ్వలించిన, ఫలించిన స్వము జ్జ్వల తేజం॥ అన్న మహాకవి శ్రీశ్రీ అక్షర గేయం సత్యం. సామ్రాజ్య వాదాన్ని గడగడలాడించిన వియత్నాం ప్రజా ఎర్రసైన్యం, క్యూబా, జర్మన్, కొరియా సామ్రాజ్యవాదుల ప్రారద్రోలి ప్రజా ప్రభుత్వాలు ఏర్పడడానికి స్ఫూర్తిప్రదాత. మనుష్యుల రక్తం మరిగిన నరరూప రాకాసి ఫాసిజంని బంకర్లో దిక్కులేని చావుకి గురిచేసిన గెరిల్లా పోరాట నిప్పు కణిక; భారత స్వాతంత్ర ఉద్యమాన్ని సమరశీల ఉద్యమంగా మార్చేందుకు విశాల ప్రజానీకాన్ని సమీకరించే వ్యూహం వైపు నెట్టిన పోరాటం; బాంచన్ నీకాలు మొక్కుతా అన్నవారి చేత బంధూకులు పట్టించిన తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం, అజాద్ హింద్ పౌజ్‌కి ఊపిరిపోసిన ఉద్యమం, భగత్‌సింగ్, అల్లూరి పోరాట స్ఫూర్తిని రగిలించిన వేగుచుక్క ప్రపంచగతినే మార్చిన రష్యా విప్లవం. ప్రపంచ మానవాళికి మరో మార్గం చూపిన దిక్సూచి. శ్రమకు, పట్టంకట్టి, పెట్టుబడి అధిపత్యానికి గోరీ కట్టిన ప్రజా విప్లవం.

### సోషలిస్టు సమాజాన్ని నిర్మించిన విప్లవం

1917 నవంబర్ 7వ తేదీ రష్యన్ విప్లవం విజయ వంతం అయినది. (పాత రష్యన్ క్యాలెండర్ ప్రకారం అక్టోబర్ 25). రష్యా కేంద్రంగా జార్ చక్రవర్తి ఆధీనంలో పెద్ద భూస్వాములతో విస్తారమైన సామ్రాజ్యం వుండేది. 1914లో జార్ మొదటి ప్రపంచ యుద్ధంలో చేరాడు. లక్షలాది మంది రైతులను, కార్మికులను బలవంతంగా సైన్యంలో చేర్చుకొని యుద్ధ భూమికి పంపారు. వేలాదిమంది ప్రాణాలు కోల్పోయారు. ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి, అప్పటికే బానిసల్లా వెట్టిచాకిరీ చేస్తున్న ప్రజలు రైతులు పోరాటానికి సిద్ధంగా వున్నారు. వీరిని సంఘటితం చేసేందుకు బోల్షివిక్కులు (లెనిన్ నాయకత్వంలోని కమ్యునిష్టు పార్టీ). 1917 ఫిబ్రవరిలో సామూహిక తిరుగుబాటు జరిగింది. జార్ నిరం కుశత్వాన్ని తొలగించి అత్యధికంగా పెట్టుబడీ దారులున్న తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఇది బూర్జువా వర్గానికి కొమ్ముకాసింది. ఫిబ్రవరి విప్లవం "సోవియట్స్" అనే సాధనాన్ని ఏర్పరించింది. కార్మిక, రైతు, పట్టణ, పల్లె, మిలటరీ సోవియట్స్ ఏర్పడ్డాయి.

భూమి, శాంతి, రొట్టె నినాదం అన్ని అధికారాలు సోవియట్స్‌కే అన్న బోల్షివిక్ పార్టీ పిలుపుతో అక్టోబర్ 25న కార్మిక ఎర్ర సైన్యం పాత వ్యవస్థను కాపాడే విశ్వాస పాత్రుల ప్రతిఘటనను సమర్ధ వంతంగా తిప్పికొట్టి, విప్లవ రాజధాని పెట్రో గ్రాడ్‌లో అధికారాన్ని హస్తగతం చేసుకోవడం ద్వారా విప్లవం విజయవంతం అయ్యింది.

### విప్లవ విజయాలు

భూస్వామ్య వ్యవస్థ రద్దు, అన్ని రంగాలు జాతీయకరణం చేయడం, సంపూర్ణ అక్షరాస్యత, ఉచిత విద్య, వైద్యం, మహిళలను సమాజాభివృద్ధిలో భాగం చేయడానికి వీలుగా వంట నుండి విముక్తి చేస్తూ సామూహిక వంటశాలల స్థాపన, అందరికీ ఉద్యోగం, కార్మికులే యజమానులుగా ప్రకటించబడ్డారు. పంచవర్ష ప్రణాళికలు, అంతరిక్ష ప్రయోగాలలో ముందు పీఠిక, అంతరిక్షంలోకి తొలి మానవుడిని పంపిన ఘనత, ప్రభుత్వమే వివిధ రంగాలకు పెట్టుబడులు పెట్టడం వల్ల, గణితం, జీవ శాస్త్రం, భూగర్భశాస్త్రం, ఎరోడైనమిక్స్‌లలో ప్రపంచం లో ముందు వరుసలో నిలిచింది. సైన్స్–ఫలాలు ప్రజలం దరికీ అందించబడ్డాయి. యుఎస్ఎస్ఆర్ జాతుల సమూహం. వీరి స్వయం ప్రతిపత్తి ఇస్తూ జాతుల ఐక్యతను కాపాడడం. "భూ గ్రహంమీద స్వర్గ దామం"గా రష్యా వెలిసింది. ఈ విప్లవ విజయాల గురించి స్వయంగా సందర్శించిగానీ, పరిశీలన ద్వారా గాంధీ, నెహ్రూ, లజపతిరాయ్, రవీంద్రనాథ్ ఠాగూర్, భగత్‌సింగ్ లాంటి వారు "శతాబ్దాల తరబడి, అమాయకత్వంతో జీవితాలు వెళ్ళదీసిన, అణిచివేతకు బలైన సాధారణ ప్రజానీకం వర్గాల మధ్య అంతరాలు, తరగతుల మధ్య అంతరాల నుండి విముక్తి పొందారు" అని చెప్పారు. శ్రమను గౌరవిస్తూ సాహిత్యం, సమిష్టితత్వాన్ని ప్రభోదిస్తూ విద్యా విధానం, ఇది నా రాజ్యం, నాకే అధికారం, ఎవరి పెత్తనం లేని, ఇష్టంతో కూడిన శ్రమ చేయడం. ఇన్ని విషయాలను, ఇంత ఆనందాన్ని పొందిన ప్రజలు, ఈ సోషలిస్టు వ్యవస్థను కాపాడుకొనే దానికోసం ప్రజలే సైనికులుగా మారి ఫాసిజాన్ని తరిమికొట్టారు.

## ప్రపంచ దేశాలపై ప్రభావం

ఫిడెల్ కాస్ట్రో "అక్టోబరు విప్లవం సంభవించకుండా వుండి వుంటే వలసవాదం అంతం అయ్యివుండేది కాదు. వివిధ దేశాలలోని లక్ష లాది ప్రజలు విముక్తులు అయ్యేవారు కాదు" అన్నారు. అక్టోబరు విప్లవ స్ఫూర్తి తూర్పు జర్మనీ క్యూబా, వియత్నాం, ఉత్తర కొరియా, చైనా విప్లవాలకు ఊతమిచ్చింది. ఇదే సందర్భంలో లెనిన్ కమ్యునిస్ట్ ఇంటర్నేషనల్ వేదికగా ఒక పత్రాన్ని సమర్పిస్తూ "ప్రపంచలో ఎక్కడ విమోచన ఉద్యమాలు జరిగినా మాటలతోనే కాదు చేతల్లో కూడా సహకారం అందించాలని, వలస దేశాలనుండి సామ్రాజ్యవాద దేశాలను తరిమివేయాలని" తీర్మానించారు. మూడవ ప్రపంచ దేశాల్లోని జాతీయ విముక్తి పోరాటాలకు అండగా సోవియట్ నిలిచింది.

## భారత దేశంపై ప్రభావం

తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన కమ్యునిస్టుపార్టీ అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో 1920లో నిర్మాణం జరిగింది. ఉపాధ్యాయుల సంఘం పెట్టుకొనే హక్కు జరిపిన మలబార్ పోరాటం అక్టోబర్ విప్లవ స్ఫూర్తే. వివిధ కార్మిక సంఘాలు ఉద్యమించడానికి కారణం ఈ విప్లవం. స్వాతంత్ర ఉద్యమం వేగ వంతం కావడానికి, సమరశీల పోరాటాలకు ఊతమిచ్చింది విప్లవం. భగత్‌సింగ్ మిత్రుల బలిదానం అజాద్ హిందూఫౌజ్‌కి ఊపిరిపోసిన ఉద్యమం, అల్లూరికి స్ఫూర్తినిచ్చిన వేగుచుక్క ఈ విప్లవమే. భారత దేశంలో జరిగిన, జరుగుతున్న ప్రతి పోరాటం వెనుక పునాది అక్టోబరు విప్లవమే. 2008 ప్రపంచ వ్యాపితంగా వచ్చిన ఆర్థిక సంక్షోభం భారతదేశాన్ని తాకకపోవడానికి కారణం నాటి ప్రధాని మన్‌మోహన్‌సింగ్ మాటల్లో "భారత ఆర్థిక పునాదులు బలంగా వున్నాయి. భారత ఆర్థిక రంగం ప్రభుత్వరంగంలోనే కొనసాగుతుం దని" చెప్పారు. ఇలా ప్రభుత్వరంగం బలోపేతానికి కారణం కార్మిక వర్గం ప్రపంచీకరణకు, ప్రైవేటీకరణ వ్యతిరేకంగా పోరాటం చేయడమే. ఈ పోరాటాలకు స్ఫూర్తి సోవియట్ రష్యా విప్లవం.

భారత పారిశ్రామిక అభివృద్ధికి యుఎస్ఎస్ఆర్ అద్భుత సహాయం చేసింది. ఆనాటి అమెరికన్ అధ్యక్షులు కెనడీ చుట్టూ పెట్టుబడుల కోసం ప్రదక్షణలు చేయాల్సివస్తే, రష్యా భారత దేశాన్ని ఆహ్వానించి బెంగుళూర్, హైదరాబాద్, భూపాల్, హరిద్వార్‌లలో ఇండియన్ డ్రగ్స్ ఫార్మా స్యూటికల్ లిమిటెడ్ కంపెనీలను నిర్మించింది. రష్యా సహకారంతో ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాల నెలకొల్పాయి. భిలాయ్, బొకారో ఉక్కు కర్మాగారాలు, కోల్, ఇంజనీరింగ్, ఆయిల్ గనులు లాంటి అనేక కీలక రంగాల ఏర్పాటుకి రష్యా సంపూర్ణంగా సహకరించింది.

ఈ సహకారం అంతా మనకు బాగా పండే పొగాకు, తోళ్ళు ఎగుమతిచేసి సాంకేతిక నైపుణ్యాన్ని వస్తు మార్పిడి పద్ధతిలో దిగుమతి చేసుకొన్నాము.

1991లో యుఎస్ఎస్ఆర్ సోషలిస్టు వ్యవస్థ దెబ్బతింటే భారత దేశ ప్రధాన మీడియా "స్వేచ్ఛ పొందిన రష్యా" అని మరింత అభివృద్ధిలోకి రష్యాపయనం అని, పెట్టుబడీదారి విధానమే అంతిమం" అని ప్రజలను మభ్యపెట్టారు. ఎన్నో అద్భుత విజయాలను అందించిన అక్టోబరు విప్లవాన్ని తక్కువచేసి చూపడానికి ప్రయత్నిం చారు. నేటి తరం యువకులకు ఈ విప్లవ ఊసే తెలియకుండా జాగ్రత్త పడుతున్నారు. కాని చరిత్రను శాస్త్రీయంగా చూడలేని మేధా వులుగా చెప్పుకొనే కబోధులకు "సూర్యుడు పశ్చిమాన అస్తమించినా తూర్పున ఉదయిస్తాడని" తెలుసు. కాని వాళ్ళ మేధావితనం ప్రదర్శించడానికి నటిస్తున్నారు.

## ఎక్కడ ఉంది విప్లవం

గుర్రాలతో తొక్కించినా జీతాల పెంపుకోసం హైదరాబాద్ నగరాన్ని ఎరుపెక్కించిన అంగన్‌వాడి ఉద్యమంలో; బ్యాంకు, భీమా రంగాలు ప్రైవేటీకరణ కాకుండా సమ్మెలుచేసిన కార్మికవర్గ పోరాటంలో, విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా బషీర్‌బాగ్‌లో కదం తొక్కిన ప్రజల గుండెల్లో, గౌరవ వేతనం ఇవ్వాలని 2 రోజుల పాటు వంటా వార్పు రోడ్లమీదే నిర్వహించి విజయం సాధించిన మధ్యాహ్న భోజన కార్మికుల పోరాటంలో, న్యాయమైన ఉపాధ్యా యుల డిమాండ్స్ సాధనకోసం 53 రోజులు, 13 రోజుల సమ్మె చేసిన ఉపాధ్యాయుల పోరాటాల్లో, రాజకీయ ఎజెండా మార్చి సిపిఎస్‌ని రద్దు చేస్తామని అన్ని రాజకీయ పక్షాల చేత చెప్పించిన సిపిఎస్ పోరుబాటలో, అప్రెంటీస్ విధానం రద్దు కోసం చేసిన ఆమరణ పోరాటంలో, బ్యాంకులలో జనం సొమ్ముపై కార్పొరేట్ల పెత్తనం కోసం తేవడానికి ప్రయత్నించిన ఎఫ్ఆర్‌డిఐ బిల్లును వెనక్కి కొట్టిన పోరాటంలో, "మనిషి బ్రతకడానికి శ్వాస ఎంత ముఖ్యమో సమస్యల పరిష్కారానికి పోరాటం అంతే" ప్రతి పోరాటంలో అక్టోబర్ విప్లవం వుంది. గుర్తించగలిగిన చైతన్యం మనకు వుందా? లేదా? అని ప్రశ్నించుకోవాలి.


## ప్రస్తుత పరిస్థితి

సమిష్టి తత్వం స్థానంలో వ్యక్తిగతం ఆక్రమించింది. వ్యక్తి గొప్ప సమాజం తరువాత అనే వాదనలు ముందుకు వస్తున్నాయి. జాతీయ వాదం పేరుతో ఉన్మాదాన్ని ముందుకు తీసుకొస్తున్నారు. వాస్తవ చరిత్రను వక్రీకరించి ఊహాత్మకంగా "వాళ్ళు" అనుకున్నదే చరిత్ర అని చెబుతున్నారు. ఈ దేశం "మనది" అని వాళ్లు పదేపదే చెబు తున్నారు. విచిత్రం ఏమంటే "వాళ్ళు" ఏ పోరాటంలోనూ పాల్గొన లేదు. 2వ ప్రపంచ యుద్ధం ముగింపులో నా జాతే గొప్ప అని విర్ర వీగిన హిట్లర్ వాళ్ళకి ఆదర్శ పురుషుడా? హిట్లర్ ఏమయ్యాడో చెప్పాల్సిన పనిలేదు.

విభిన్న జాతులను ఐక్యంచేసి యుఎస్ఎస్ఆర్ స్వర్గధామాన్ని నిర్మిస్తే ప్రస్తుతం భిన్నత్వంలో ఏకత్వానికి ఆటంకాలు సృష్టిస్తున్నారు. ఆర్థిక మాంధ్యం భారతాన్ని చుట్టు ముట్టబోతుందని నోబెల్ విజేత అభిజిత్ బెనర్జీ హెచ్చరిస్తున్నారు. ఇవి ఏమీ పట్టనట్లు మనోభావాల చుట్టూ మనలను పరిభ్రమించేటట్లు చేస్తున్నారు.

సమిష్టిగా ఉత్పత్తిచేసిన సంపద అందరికీ సమాన పంపిణీ జరిగే వ్యవస్థ కోసం, భారత దేశ రాజ్యాంగంలోకి ఫెడరల్ వ్యవస్థని, లౌకిక వాదాన్ని, శాస్త్రీయ దృక్పధాన్ని, భిన్నత్వంలో ఏకత్వాన్ని, రక్షించుకోవాల్సివుంది. కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోరాటం ద్వారా సాధించుకున్న హక్కులను కాలరాసే కార్మిక హక్కుల చట్టాల సవరణలను వ్యతిరేకించే అన్ని రంగాల ప్రజలతో కలిసి పోరాటం చేయాలి. అక్టోబరు విప్లవ స్ఫూర్తిని కొనసాగిస్తూ పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయి. మరో ప్రపంచం సాధ్యమే!

# ఒక తల్లి బిడ్డలు



ప్రేమ, స్నేహ ఇద్దరూ ఒకతల్లి బిడ్డలు. అక్క చెల్లెళ్లు. చూడడానికి ఇద్దరూ ఒక్కలాగే కన్పిస్తారు. కాని వారి గుణాలు పూర్తిగా వేరు వేరు. ప్రేమ ప్రతి దాంట్లో తన పెద్దరికాన్నీ చూపిస్తుంది. అంతా తన ఇష్ట ప్రకారమే జరగాలంటుంది. హడావుడి చేస్తుంది. స్నేహ నింపాదిగా ఉంటుంది. ఎంతవరకు పట్టించు కోవాలో అంతవరకే పట్టించుకొంటుంది.

ఇద్దరూ పెరిగి పెద్దవారయ్యారు. వారికి పెళ్లిళ్లు అయ్యాయి. పిల్లలు పుట్టారు. ప్రేమ పిల్లల విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకొన్నది. ఏమి తినాలో, ఎలాంటి బట్టలు ధరించాలో, ఏమి చదవాలో అన్నీ తనకు నచ్చిన విధంగా చేసేది. పిల్లలకు ఏమీ తెలియదని ఆమె ఉద్దేశ్యం. ఇతర పిల్లలతో స్నేహం చేయనిచ్చేది కాదు.

పిల్లల్ని పెంచడంలో స్నేహ పద్ధతి కొంచెం భిన్నంగా ఉండేది. స్నేహ పిల్లలకు సలహాలు మాత్రమే ఇచ్చేది. పిల్లల్ని సొంత నిర్ణయాలు తీసుకోమని ప్రోత్సాహించేది. మనసు విప్పి పిల్లలతో అన్ని విషయాలు మాట్లాడేది. ఇరుగుపొరుగు పిల్లలతో స్నేహ ఇల్లు సందడిగా వుండేది.



సి.వి. కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

చెల్లెలు పిల్లల్ని పెంచే పద్ధతి ప్రేమకు నచ్చేది కాదు. "నీకు పిల్లల్ని పెంచడం చేతకాదు, నీకు పిల్లల మీద ప్రేమ లేదు, పిల్లలకేమి తెలుసు? అంతా మనమే నేర్పాలి. ఇరుగు పొరుగు పిల్లలతో చేరితే చెడిపోరా" అంటూ విమర్శించేది. అక్క మాటలకు స్నేహ నవ్వి ఊరుకొనేది.

ఇద్దరి పిల్లలూ పెరిగి పెద్దవారయ్యారు. వారికీ పెళ్లిళ్లు అయ్యాయి. అల్లుళ్లు వచ్చారు. కోడళ్లు వచ్చారు. వాళ్లు ఉద్యోగాల కోసం దూరప్రాంతాలకు వెళ్లారు. వారికీ పిల్లలు పుట్టారు. ప్రేమ స్నేహ నానమ్మలు, అమ్మమ్మలు అయ్యారు. వృద్ధాప్యంలోకి అడుగు పెట్టారు.

స్నేహ మనవళ్లతో మనవరాళ్లతో సరదాగా కబుర్లు చెబుతూ కథలు చెబుతూ ఆడుకొంటూ ఉంటుంది. పిల్లలు మా నానమ్మ, మా అమ్మమ్మ అంటూ కలవరిస్తూ ఉంటారు. సెలవులొస్తే చాలు స్నేహ ఇంట్లో అందరూ దిగిపోతారు. చివరకు ప్రేమ పిల్లలు కూడా ఎక్కువ రోజులు ఇక్కడే వచ్చి ఉంటారు.

పిల్లలు ప్రేమ దగ్గరికి ఎప్పుడోగాని రారు. వచ్చినా వెంటనే తిరిగి వెళ్లిపోతారు. పిల్లలకు తన మీద ప్రేమ లేదనీ, పెంచిన కృతజ్ఞత లేదని పిల్లల్ని నిందిస్తూ వుంటుంది.

ఇప్పటికీ పిల్లల్ని ఎలా పెంచాలో చెల్లెలికి తెలియదనీ, పిల్లల్ని చెడగొడుతున్నదనీ స్నేహను ప్రేమ నిందిస్తూ ఉంటుంది. పిల్లలు తన దగ్గరకురాక పోవడానికి స్నేహే కారణమని అందరికీ చెబుతూ ఉంటుంది.

**ప్రేమ - స్నేహం**

ప్రేమ, స్నేహం ఈ రెండూ రెండు రకాల భావాలు. ఇవి రెండూ మనషుల మధ్య బంధాలు ఏర్పరస్తాయి. వీటి రెండింటిలో ఏది గొప్పది అంటే జవాబు చెప్పడం సులభం కాదు. ఎందు కంటే ప్రేమచుట్టూ నాగరిక మానవుడు కట్టుకొన్న కోటలు అల్లుకొన్న కల్పిత గాధలు, అతడి మెదడు పొరలను కప్పేసి ఉన్నాయి.

పిల్లల మీద ప్రేమగానీ, స్త్రీ పురుషుల మధ్య ప్రేమగానీ, డబ్బు మీద వస్తువులమీద ప్రేమగాని అవన్నీ తమ ఆనందం కోసమే. ప్రేమలో నిలువెత్తు స్వార్థం ఉంటుంది. పైకి ఇతరులను ప్రేమిస్తున్నట్లు కనబడినప్పటికీ అదంతా తన కోసమే.

ప్రేమ మోతాదుకుమించితే విషమే. అది కొన్నిసార్లు అమృతంలా ప్రాణం నిలబెడుతుంది. కొన్నిసార్లు విషంలా ప్రాణం తీస్తుంది. దు:ఖం కూడా ఈ ప్రేమలో నుండే వచ్చింది.

అది కొన్నిసార్లు గుడ్డిదై పోతుంది. దేనినీ చూడనివ్వదు. నింపాదిగా ఆలోచించనీయదు. అది ఉప్పెనలా మీదపడి ఎదుటివారిని ముంచేస్తుంది. ఊపిరి ఆడనివ్వదు. ఉక్కిరిబిక్కిరి చేస్తుంది.

ప్రేమలో స్వేచ్ఛ లేదు. సమానత్వంలేదు. ప్రేమలో అధికారం పెత్తనం దాస్యం ద్వేషం వంటి దుర్గుణాలన్నీ బీద రూపంలో దాగి ఉన్నాయి. ప్రేమకు షరతులు కూడా ఉంటాయి.

ప్రేమ అబద్ధాలు ఆడతుంది. వేషాలు వేస్తుంది. రహస్యాలు దాచి పెడుతుంది.

స్నేహంలో ఈ దుర్గాణాలేమీ ఉండవు. అది ఎల్లప్పుడూ సరదాగా ఉత్సాహంగా చైతన్యవంతంగా ఉంటుంది. స్నేహంలో స్వేచ్ఛ సమానత్వం ఉంటాయి. ప్రేమలో ఉన్న మత్తు స్నేహంలో ఉండదు.




## ప్రవాస భారతీయునికి నోబెల్ పురస్కారం

2019 సం॥ ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన ముగ్గురిలో ప్రవాస భారతీయుడు అభిజిత్ వినాయక బెనర్జీ, ఆయన భార్య ఎస్తేర్‌డఫ్లో ఉన్నారు. మూడవ వారు అమెరికా ఆర్థిక వేత్త మైఖెల్ క్రెమర్.

పేదరికపు విషపు కోరల నుండి ప్రపంచానికి విముక్తి కలిగించేలా అద్భుత పరిష్కారాలను సూచించిన అభిజిత్ బెనర్జీ నోబెల్ బహుమతికి ఎంపికయ్యారు. ఎస్తేర్‌డఫ్లో ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన మహిళల్లో రెండవవారు.

## 2019 నోబెల్ బహుమతి గ్రహీతలు

| పేరు | రంగం |
|---|---|
| జేమ్స్ పీబుల్స్<br>మిషల్ మేయర్<br>డిడియెర్ క్యులోజ్ | భౌతిక శాస్త్రం |
| జాన్ గుడెనఫ్<br>స్టాన్లీ విట్టింగ్<br>అకిరా యోషినో | రసాయన శాస్త్రం |
| విలియం కేలిన్<br>గ్రెగ్ సెమెంజా<br>సర్‌పీటర్ రాట్‌క్లిఫ్ | వైద్య శాస్త్రం |
| పీటర్ హండ్కె<br>ఓల్గా తొకర్జుక్ | సాహిత్యం |
| అభిజిత్ బెనర్జి<br>ఎస్తర్ డఫ్లో<br>మైకేల్ క్రెమర్ | ఆర్థిక శాస్త్రం |
| అబీఅహ్మద్ అలీ | శాంతి |

## నోబెల్ బహుమతి పొందిన భారతీయులు

| పేరు | రంగం | సం॥ |
|---|---|---|
| రవీంద్రనాథ్ ఠాగూర్ | సాహిత్యం | 1913 |
| సి.వి.రామన్ | భౌతిక శాస్త్రం | 1930 |
| హరగోవింద్ ఖురానా (ఎన్ఆర్ఐ) | వైద్య శాస్త్రం | 1968 |
| మదర్ థెరిసా (భారత పౌరసత్వం) | శాంతి | 1979 |
| సుబ్రహ్మణ్య చంద్రశేఖర్ (ఎన్ఆర్ఐ) | భౌతిక శాస్త్రం | 1983 |
| అమర్త్యసేన్ | ఆర్థిక శాస్త్రం | 1998 |
| వెంకటరామన్ రామకృష్ణన్ (ఎన్ఆర్ఐ) | రసాయన శాస్త్రం | 2009 |
| కైలాశ్ సత్యార్థి | శాంతి | 2014 |
| అభిజిత్ బెనర్జీ (ఎన్ఆర్ఐ) | ఆర్థిక శాస్త్రం | 2019 |

స్నేహం ఇంత గొప్పది గాబట్టే అది నిష్కల్మషమైన బాల్యంలో పుట్టి, కౌమారంలో మొగ్గ తొడిగి, యవ్వనంలో విరబూస్తుంది. ఆనాటి స్నేహం జీవితమంతా సువాసనలు వెదజల్లుతూనే వుంటుంది. కలకాలం తీయటి జ్ఞాపకంగా గుర్తుండిపోతుంది.

మనం పిల్లల్ని ప్రేమించినంతకాలం – మన ఆనందం కోసం వాళ్ల బుగ్గ గిల్లి, ముక్కులాగి వాళ్లను ఏడ్పిస్తూనే ఉంటాం. వాళ్లు మనకు దూరంగా పారిపోతూనే ఉంటారు. తల్లిదండ్రులు నోరు లేని పసిబిడ్డల్ని ప్రేమించడంలో అర్థం ఉంది. అందులో ప్రకృతి ధర్మం ఉంది. కాని పిల్లలు తమ సొంత అభిప్రాయాలు మాటల్లో చెప్పడం నేర్చిన తర్వాత కూడా ప్రేమించడంలో అర్థం లేదు. ప్రేమించడం మాని స్నేహం చేయడం నేర్చుకోవాలి. అప్పుడు పిల్లలు మనకు దగ్గరవుతారు. అర్థమవుతారు.

ఉపాధ్యాయులు కూడా విద్యార్థులు తమ యెడల వినయ విధేయలతో ఉండాలని కోరుకోవడంకంటే స్నేహంగా ఉండాలని కోరుకోవడం ఉత్తమం. అప్పుడు పిల్లల చదువుల్లో వచ్చే చాలా సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది.

- తల్లిదండ్రుల ప్రేమ మోతాదుమించితే బిడ్డల కాళ్లకు బంధమై ముందుకు కదలనివ్వదు.
- పెద్దలు పిల్లలతో స్నేహం చేసి జట్టుకడితే అది అటూ పెద్దలకు ఇటూ పిల్లలకు ఎంతో ప్రయోజనం.
- ప్రకృతి ధర్మానికి, కామానికి, ఇష్టానికి, వ్యామోహానికి నాగరిక మానవుడు పెట్టుకొన్న అందమైన పేరే ప్రేమ
- ప్రేమ లేదు, ప్రేమ దృక్పథం ఉంది. అన్నిటినీ ప్రేమగా చూడగలగడం అనేదే అసలైన ప్రేమ.
- ఉపాధ్యాయులు పిల్లలందరి ఎడల స్నేహంతో పాటు ప్రేమ దృక్పథం కల్గి ఉండాలి.

◆

# గుణాత్మక విద్య – పరిశీలన

గుణాత్మక విద్య కోసం ప్రభుత్వం తన వంతుగా అనేక విద్యా ప్రణాళికలు, విద్యా విధానాలు, విద్యా ప్రమాణాలు వివిధ శిక్షణా కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలు, వనరులు ఒకటేమిటి ఎన్ని రకాలుగా, ఎన్ని సంవత్సరాలుగా ప్రయత్నిస్తు న్నప్పటికీ ఆశించిన ఫలితాలు సంతృప్తిగా సాధించలేకపోవు చున్నాయి. ప్రభుత్వం అనుసరించే విద్యా విధానాలు ప్రయోగా లుగా విద్యార్థినీ విద్యార్థులు ఆ ప్రయోగాలకు ఉపయోగపడే పదార్థాలుగా మిగిలిపోతున్నారు. తత్కారణంగా ఆయా విద్యా సంవత్సరాలలో చదివే విద్యార్థుల భవిష్యత్తు గమ్యంలేని ప్రయాణంగా మారిపోవుచున్నది. నేడు జరుగుచున్న విద్యా విధానం "నిరంతర సమగ్ర మూల్యాంకనం" (సిసిఇ) కూడా ఆ ప్రయోగాలలో ఒక భాగంగా మారింది. సత్యము ఏమిటంటే విద్యా విధానాలు ఎన్ని ఉన్నప్పటికీ గమ్యం విద్యార్థి మూర్తి మత్వం వికసింపజేయడం అనేది ప్రధాన అంశం.



బి.సుబ్బారావు
అత్తిలి (మం), పశ్చిమగోదావరి

మనం తీసుకునే ఆహారం ఇడ్లీనే తీసుకుంటే దానికి మూల పదార్థం మినపపిండియే కదా! అదే విధంగా ఏ ఆహారానికైనా మూల పదార్థం అనేది అవసరం. అది లేకుండా మనం ఎన్ని విధానాలు, ప్రణాళికలూ చేసినా అది నిష్ప్రయోజనమే.

అదే విధంగా విద్యకు మూల పదార్థం భాష. భాషమీద పట్టు లేకుండా భావం వ్యక్తం కాదు. తద్వారా అన్ని విషయాల మీద అవగాహన కలుగుతుంది. గతంలో తెలుగు భాషను నేర్చు కునేటప్పుడు వర్ణక్రమం అనే విధానం ఉండేది. ప్రస్తుత విధానంలో వర్ణక్రమం తెలిసిన వారు చెప్పేవారు తక్కువమంది ఉన్నారు. వర్ణక్రమం చెప్పడం వలన ఒక అక్షరం యొక్క పూర్తి స్వరూపం వర్ణించడం జరుగుతుంది. ఉదాహరణకు 'క్మా' అనే సంయుక్తాక్షరాన్ని 'క' కార 'మ'కార 'ఆ' కారముల క్మా అని చదివెదరు. దీనివలన 'క్మా' అనే అక్షరం క+మ+ఆ అనే అక్షరాల సంయుక్తంగా ఉన్నం దువలన అది సంయుక్తాక్షరంగా మారినట్లు విశదం అయ్యేది. దీనివలన తెలుగుభాషపై విద్యార్థికి పట్టు కలుగుతుంది. ప్రాథమిక స్థాయిలో తెలుగు భాష క్రింది ప్రధాన అంశాలపై దృష్టి పెట్టడం వలన విద్యార్థులకు భాషపై అవగాహన కలుగుతుంది.

1. అక్షరాలను గుర్తించడం
2. అక్షరాలను వినడం
3. అక్షరాలను పలకడం
4. అక్షరాలను వ్రాయడం
5. దీర్ఘాలు, ఒత్తులులేని పదాలు చదవడం
6. దీర్ఘాలు ఉండి ఒత్తులు లేని పదాలు చదవడం, వ్రాయడం
7. దీర్ఘాలు, ఒత్తులు గల పదాలు చదవడం వ్రాయడం
8. సంయుక్తాక్షరాలు (వర్ణక్రమంతో) చదవడం, వ్రాయడం
9. ఉక్తలేఖనం
10. కథలు చదవడం.

పై క్రమంలో విద్యార్థులకు స్థాయిని అనుసరించి నేర్పగలిగితే భాషపై సులువుగా అవగాహన పెంచవచ్చు. విద్యార్థి ఒకటవ తరగతిలో చేరగానే కొన్ని రోజులు ఆటపాటలతో ఆకర్షింప చేయడం, పలకపై అక్షరాలు దిద్దించడం జరిగిన తదుపరి, అక్షరాలు గల ఛార్టును ఎదురుగా ఉంచి వాటిని చూసి రాయడం చాలామంది విద్యార్థులు చేయడం నా అనుభవంలో గమనించడం జరిగింది.

అన్ని అక్షరములను దిద్దించనవసరం లేదు.

గుణింతాలు నేర్పేటప్పుడు ✓ అకారము, ా ఆకారము ..... ఈ విధంగా చెప్పడం జరుగుతోంది. కాని తెలుగు భాషలో వీటికి ప్రత్యేకమైన పేర్లు ఉన్నా యని మనకి తెలుసు. '✓ ' తలకట్టు, ా దీర్ఘము ............ ఈ పేర్లను ఉపయోగించడం వలన అక్షర నిర్మాణంలో బేధం స్పష్టంగా బోధన పడుతుంది. కాని 'అ'కారము 'ఆ'కారము అని పలకడం వల్ల శబ్దములో బేధం స్పష్టంగా తెలిసే అవకాశము లేదు.

ఇక ఉక్తలేఖనం విషయానికి వస్తే ఎక్కువమంది విద్యార్థులు కొత్త పదాలను వ్రాసేటప్పుడు దోషాలు ఎక్కువ వ్రాస్తారు. వీటిని ఉపాధ్యాయుడు తప్పులుగా కొట్టివేయడం వలన విద్యార్థులకు భాషను నేర్చుకోవడంలో, నిరుత్సాహం కలిగి బడి మానివేసే ప్రమాదం ఉంది. దీని నివారణకు ఉపాయం ఉన్నది. అదేమి టంటే ఒక రోజు చెప్పిన పదాలనే ప్రతిరోజు కొన్ని రోజులపాటు అవే పదాలను ఉక్తలేఖనంగా చెప్పవలెను. కొన్ని రోజుల అనంతరం అందరు విద్యార్థులు దోషాలు లేకుండా వాటిని గుర్తుంచుకొని వ్రాయగలుగుతారు. వీటిని ఉపాధ్యాయుడు టిక్కులు కొట్టి విద్యార్థులను మెచ్చుకున్నట్లయితే విద్యార్థులు ఉక్త లేఖనం ఉత్సా హంగా వ్రాస్తారు. అనుభవంలో చాలామంది ఉపాధ్యాయులకు ఈ విషయం తెలుసు తరువాత మళ్ళీ కొన్ని కొత్త పదాలను కొన్ని రోజులు నేర్పించాలి.

తరువాత అంశం చిన్న చిన్న వాక్యాలను, నీతి వాక్యాలను, ఒక్కొక్క అక్షరం పలుకుతూ పదాలను కలుపుతూ చదివించడం ఒకే వాక్యాలను కొన్ని రోజులు వరుసగా చదివించడం వలన అవి మనసులో ముద్రించబడి వేగంగా చదవడం అలవాటు అవుతుంది.

పాఠం అప్పజెప్పడం లేదా ప్రశ్నలకు జవాబులు అప్పజెప్పడం, చూడకుండా వ్రాయడం జ్ఞాపకశక్తి , ధారుణశక్తిని పెంపొందించే ప్రక్రియ. దీనిని పాత పద్ధతిగా కొట్టి పారేయకూడని చర్య.

నీతి పద్యాలు చదివించడం, భావం చదివించడం, వివరణలు ఇవ్వడం.

స్వంతంగా తమ మాటలతో కథలు చెప్పించడం వాటిలోని దోషాలు సవరించడం లాంటి ప్రక్రియలెన్నో భాషాభివృద్ధిని దోహద పరుస్తాయి. ◆

# ఆద్యంతం అలరించిన ఉపాధ్యాయ రంగస్థలం



అక్టోబర్ 5వ తేదీ ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ కాకినాడ సూర్యకళా మందిరంనందు నిర్వహించిన ఉపాధ్యాయ రంగస్థలం కార్యక్రమం ఆద్యంతం సభికులను అలరించింది. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిరాటంకంగా ఉపాధ్యాయులు ప్రదర్శించిన కళా ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ ప్రధానకార్యదర్శి టి. కామేశ్వరరావు కార్యక్రమానికి స్వాగతం పలుకుతూ పాశ్చాత్య సంస్కృతి విలయతాండవం చేస్తున్న నేటి తరుణంలో ప్రత్యామ్నాయ సంస్కృతిని ప్రజలు, ప్రజా సంఘాలు ముందుకు తీసుకురావాలన్నారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులలో ఉన్న కళాకారులను వేదికపైకి తీసుకువస్తున్నా మన్నారు.



యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు డప్పుకొట్టి రంగస్థలం కార్యక్రమాలను ప్రారంభిం చారు. సత్తిరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయ రంగస్థలం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వై.నాగేశ్వరరావు ఎగ్జిబిషన్ ప్రారంభించారు.

ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించిన యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ మాట్లాడుతూ 2015 సం॥లో తొలి ప్రయత్నంగా జిల్లాలో వారం రోజుల పాటు సాంస్కృతికోత్సవాలు నిర్వహించినట్లు తెలియజేశారు. ఈసారి కవితలు, పాటలు, కథానికలు, వాద్య సంగీతం, ఏకపాత్రాభినయం, నాటికలు, మిమిక్రీ, మ్యాజిక్ షో, నృత్యాలు అన్నింటికీ ఒకే వేదికపై పోటీలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

ముఖ్య అతిథిగా హాజరైన టీచర్ ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల సాధనతోపాటు ఉపాధ్యాయులలో దాగి ఉన్న కళను వెలికితీసే వేదిక కల్పించడం సంతోషకర మన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలకు న్యాయనిర్ణేతలుగా కె.పుల్లారావు, డి.రాధాకృష్ణ, పఠాన్ ఇబ్రహీం ఖాన్ వ్యవహరించారు. కవితల పోటీకి జడ్జిగా సాహితీ స్రవంతి, కాకినాడ అధ్యక్షులు మార్ని జానకి రామచౌదరి వ్యవహరించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

ముగింపు సమావేశానికి జిల్లా సహాధ్యక్షులు టి.వి.జి.జి. ఆర్.ఆర్. చక్రవర్తి అధ్యక్షత వహించగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వర రావు, జిల్లా జెఏసి చైర్మన్ బురిగ ఆశీర్వాదం, సాహితీ స్రవంతి రాష్ట్ర నాయకులు గదుల నాగేశ్వరరావు (గనారా) ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఎమ్మెల్సీ ఐవి స్వయంగా పాట పాడి, ఇలాంటి కార్యక్రమ రూపకల్పన చేసిన జిల్లా శాఖను అభినందించారు. ప్రజా కళలు వర్ధిల్లాలని, పాఠశాలల్లో కూడా విద్యార్థులకు ఆట, పాట నేర్పాలని ఆయన కోరారు. విజేతలకు బహుమతి ప్రదానం అనంతరం జిల్లా కార్యదర్శి కె.వి.వి. నాగేశ్వరరావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు పెంకే వెంకటేశ్వరరావు, వి.సోనీ, ఆర్.వి.రమణమూర్తి, జి.వి.రమణ, కె.సురేష్‌కుమార్, యస్.సరోజినీదేవి, యం.వి.సాయిరాం, యస్.నాగేశ్వరరావు, కె.ఆది రెడ్డి, కె.కృష్ణ, పి.వి.ఎన్.గణేశ్వరరావు, యస్.జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు. ◆



# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు
Mail ID : **ikyopadhyaya1975@gmail.com**

**ప్రశ్న** : ఇటీవల జరిగిన అప్‌గ్రేడేషన్‌లో ఎల్‌పి తెలుగుగా పని చేస్తున్న ఇరువురు. ఉపాధ్యాయులలో ఒకరు 2వ తేదీన మరొకరు 3వ తేదీన పదోన్నతి పోస్టులో చేరారు. వీరిలో ఎవరు సీనియర్ అవుతారు.

– **పి.కేశవమూర్తి**, నెల్లూరు

**జవాబు** : **డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులు ఎల్‌డిస్ నం. 2907/డి3-2/05; తేది.28.02.2006** ప్రకారం **పదోన్నతి పొందిన 15 రోజులలోపు పదోన్నతి పోస్టులో చేరితే ఫీడర్ కేటగిరిలో ఉన్న సీనియార్టీనే** కొనసాగు **తుంది. ఎల్‌పి కేడర్‌లో ఎవరు సీనియర్ అయితే వారే సీనియర్ అవుతారు.**

**ప్రశ్న** : 1. ఒక ఉపాధ్యాయిని 16.06.2019 నుండి 15.08. 2019 వరకు కమ్యూటెడ్ సెలవులో ఉన్నారు. ఆమెకు ఐ.ఆర్. వస్తుందా?

2. ప్రసూతి సెలవులో ఉన్న ఉపాధ్యాయినికి ఐ.ఆర్. వర్తించదని అంటున్నారు వాస్తవమేనా?

3. అర్ధజీతపు సెలవులో ఉన్న ఉద్యోగికి ఐ.ఆర్. ఏ విధంగా ఇస్తారు?

– **ఎం.జి.నాగరాజు**, మద్దికర, కర్నూలు

**జవాబు** : **1.** సెలవు కాలానికి రాదు. సెలవుకాలపు జీతము అనగా సెలవు ముందు రోజు జీతము మాత్రమే **చెల్లించబడుతుంది. ఆ మేరకు 16.08.2019 నుండి ఐ.ఆర్. చెల్లించబడుతుంది.**

**2. 1-7-2019 ముందు నుండి ప్రసూతి సెలవులో వుంటే తిరిగి విధులలో చేరే వరకు ఐ.ఆర్.రాదు. 1-7-2019 తదుపరి ప్రసూతి సెలవులో వుంటే ఐ.ఆర్. వస్తుంది.**

**3. ఐ.ఆర్. కూడా మూలవేతనము మాదిరిగానే వస్తుంది.**

**ప్రశ్న** : 2019 మార్చి ముందు రిటైరైన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు వర్తించదంటున్నారు. కనీసం పెన్షన్ బెనిఫిట్ అయినా ఉంటుందా?

– **బండి గోవర్ధనరావు**, గుడివాడ

**జవాబు** : **ఇటీవల ఏజి కార్యాలయము వారు ఇచ్చిన లేఖ ప్రకారం 1-3-2019 తదుపరి రిటైరైన స్పెషల్ టీచర్లకు స్పెషల్ టీచర్ల సర్వీస్ పెన్షన్‌కి మాత్రమే కలపబడుతుంది. జిఓ నం.28; తేది.1-3-2019కి ముందు ఉద్యోగ విరమణ చేసిన వారికి కూడా వర్తింప చేయాలని మరియు గ్రాట్యూటీ, కమ్యూటేషన్‌కు వర్తింపజేయాలని, ఇన్ సర్వీస్ వారికి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని యుటియఫ్ తరపున ప్రాతినిధ్యం చేయడం జరిగింది.**

**ప్రశ్న** : సమైక్యాంధ్ర సమ్మె సందర్భంగా వచ్చిన సంపాదిత సెలవుని ఏ విధంగా వాడుకోవాలి? ఎప్పిటిలోగా వాడు కోవాలి? నగదుగా మార్చుకోవచ్చా? – **శ్రీహరి, తిరుపతి**

**జవాబు** : **సమైక్యాంధ్ర సమ్మెలో పాల్గొని తదుపరి సెలవలలో విధులు నిర్వర్తించిన వారికి సంపాదిత సెలవు ప్రభుత్వం మంజూ రు చేసింది. ఆ సెలవును సేవా పుస్తకంలో సంపాదిత సెలవు ఖాతాలో అదనంగా చూపించాలి. మొత్తంలో కలపకూడదు. ఈ సెలవును ఉద్యోగ విరమణ చేసేలోపు వాడుకోవచ్చు. నగదుగా మార్చుకొనుటకు అనుమతించరు.**

**ప్రశ్న** : నేను వేతన సెలవులో గరిష్టవేతనమునకు చేరుకున్నాను. 29760-80930 స్కేలులో 80930/- వేతనం పొందు తున్నాను. నాకు తదుపరి ఇంక్రిమెంట్లు ఏ విధంగా మంజూరు చేస్తారు.

– **టి.వి.బి. ప్రసాద్‌రావు**, అమలాపురం

**జవాబు** : **2015 వేతన స్కేళ్ళ ప్రకారం 5 స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయబడతాయి. 29760- 80930- 2020 - 84970 - 2160 - 91450 స్కేలులో మీకు సర్వీస్ వుంటే 5 సం॥లు 5 ఇంక్రిమెంట్లు మంజూరు చేయ బడతాయి.**

**ప్రశ్న** : నేను 2018 వేసవి సెలవులలో ఇంటర్ విధులు నిర్వర్తిం చాను. ఆ కాలానికి సంపాదిత సెలవు మంజూరు చేస్తారా? – **వై.వెంట్రావు**, దెందులూరు

**జవాబు** : **మీకు ఇంటర్ విధుల డ్యూటీ వేసిన అధికారే సంపాదిత సెలవు మంజూరు చేయాలి.**

**ప్రశ్న** : 10వ తరగతి చదువుతున్న ఒక విద్యార్థికి పాఠశాలలో చేరే సమయంలో నమోదైన పుట్టిన తేదీకి, జనన ధృవీకరణ పత్రంలో వున్న పుట్టిన తేదీకి తేడా వుంది. జనన ధృవీకరణ పత్రంలో ఉన్న తేదీనే నామినల్ రోల్స్‌లో నమోదు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. చేయవచ్చునా? – **పి.సుబ్రహ్మణ్యం, విజయనగరం**

**జవాబు** : **ఎస్ఎస్‌సి నిబంధనల ప్రకారం పాఠశాల తనిఖీ అధికారి అనుమతితో మార్చుకొనవచ్చును.**

**ప్రశ్న** : సెకండరీ గ్రేడ్‌గా పనిచేస్తున్న ఎస్‌సి ఉపాధ్యాయుడు బిఏ టిటిసి అర్హతలు కలిగి వున్నారు. అతను బిఇడి చేయడానికి స్టడీ లీవు కోసం దరఖాస్తు చేస్తే ఎల్ఎఫ్ఎల్ అర్హత ఉందని తిరస్కరించారు. సరియైనదేనా?

– **బి.నిరంజన్**, చిత్తూరు

**జవాబు** : **సరియైనది కాదు. విద్యాశాఖ మెమో నం.ఇఎస్ఇ01- ఎస్ఇడిఎన్ఓ/సిఎస్ఇ/1320/2019- సర్వీస్-1 విద్యాశాఖ; తేది.25.10.2019 ప్రకారం వెంటనే వచ్చే పదోన్నతి కోసమే కాకుండా ఆ తదుపరి వచ్చే ప్రమోషన్ పొందటానికి కావలసిన అర్హత పొందడానికి కూడా ఎస్‌సి, ఎస్‌టి ఉపా ధ్యాయులకు స్టడీలీవు మంజూరు చేయవచ్చు.** ◆

# పిడిఎఫ్ ప్రాతినిధ్యాలు

**గ్రామ సచివాలయం అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలి**

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగాలకు అర్హత మార్కులు తగ్గించి మిగిలిపోయిన ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వి సుబ్రహ్మణ్యంకు అక్టోబర్ 10న ప్రాతినిధ్యం చేయడం జరిగింది. బి.కాం., జువాలజీ, ఏ.ఎన్.ఎం. పరీక్షలు రాసిన అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలని ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సానుకూలంగా స్పందించారు

**డిఎస్‌సి ఖాళీలు భర్తీ చేయాలి**

డిఎస్‌సి-2018 నియామకాలు వెంటనే చేపట్టాలని, పండిట్, పిఇటి, ఎస్‌జిటిల కోర్టు కేసులు సత్వరమే పరిష్కరించాలని ప్రస్తుత రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు భిన్నంగా ఉన్న జిఓ 63 రద్దు చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులలో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఆర్.రాజశేఖర్‌కు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు అక్టోబర్ 15న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**గ్రామ పంచాయితీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి**

గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న 24వేలమంది సిబ్బంది మరియు 1950మంది కంప్యూటర్ ఆపరేటర్లను ఉద్యోగ భద్రత కల్పించాలని, నూతన గ్రామ సచివాలయాల నియామకాల వలన వీరు ఉపాధి కోల్పోకుండా చూడాలని పంచాయితీరాజ్ గ్రామీణాభి వృద్ధి శాఖ మంత్రి ఒఎస్‌డి అమరనాథ్‌రెడ్డికి, ముఖ్యకార్యదర్శి గోపాల కృష్ణ ద్వివేదికి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు అక్టోబర్ 15వ ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**ఉపాధ్యాయుల పిఎఫ్, ఏపిజిఎల్ఐ లోన్లు చెల్లించాలి**

సెప్టెంబర్ నెలనుండి పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల, ఉద్యోగుల పిఎఫ్ లోనున్న, బిల్లులు, చెల్లింపుకు క్లియరెన్స్ ఇవ్వాలని 9,10 షెడ్యూలులోని ప్రభుత్వరంగ సంస్థల సిబ్బందికి 27% ఐ.ఆర్. చెల్లింపు ఉత్తర్వులు యివ్వాలని ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ఎస్ రావత్‌కు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు అక్టోబర్ 15న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**మీ సేవ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి**

అర్బన్ సెంటర్లలో మీ సేవా కేంద్రాలలో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి, వేతనాలు పెంపుదల చేయాలని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ముఖ్యకార్యదర్శి కోన శశిధర్‌కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి**

రెండు లక్షల నలభైవేలమంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను, 60వేలమంది కాంట్రాక్ట్ ఉద్యోగులను కొనసాగించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, సాధారణ పరిపాలన కార్యదర్శి శశిభూషణ్ కుమార్‌కు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**ముంపు మండలాలలో డెప్యూటేషన్‌పై పనిచేస్తున్న వారిని రిలీవ్ చేయాలి**

ఏజెన్సీ ముంపు మండలాలలో డెప్యుటేషన్‌పై నియమించిన మైదానప్రాంత ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, ఏజెన్సీ ఉపాధ్యాయ ఖాళీలలో ప్రత్యేక డిఎస్‌సి లేదా అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లతో భర్తీ చేయవాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు విద్యాశాఖమంత్రికి, విద్యాశాఖ కార్యదర్శికి, జిల్లా కలెక్టర్‌కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**థర్డ్ మెథడాలజీ చేసిన ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్లు ఇవ్వాలి**

స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్లలో థర్డ్ మెథడాలజీ చేసిన ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వాలని, గతంలో వున్న ఉత్తర్వులను అమలు చేయాలని విద్యాశాఖ కార్యదర్శి బి.రాజశేఖర్ ను పిడిఎఫ్ ఎమ్మెల్సీలు అక్టోబర్ 31న ప్రాతినిధ్యం చేశారు. ఆ మేరకు డిఇఓలకు ఆదేశాలు యిస్తామని హామీ ఇచ్చారు.

**అమ్మఒడి పథకంలో తల్లులు లేని పిల్లలకు గార్డియన్స్ బ్యాంక్ ఖాతా పరిగణనలోకి తీసుకోవాలి**

అమ్మఒడి అమలులో తల్లిలేనటువంటి పిల్లలకు గార్డియన్ బ్యాంక్ ఖాతాలలో సొమ్ము జమ చేయాలని విద్యాశాఖ కార్యదర్శికి ప్రాతి నిధ్యం చేశారు. ఆ మేరకు ఆదేశాలు యిస్తామని విద్యాశాఖ కార్యదర్శి బి.రాజశేఖర్ హామీ ఇచ్చారు. ◆

## ఎస్ఎంఎస్ కోసం

**చందాదారులకు విజ్ఞప్తి :**

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబరు పోస్టు కార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతినెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు చేయడం జరుగుతుంది. వెంటనే మీ ఫోన్ నెంబర్‌కు మెసేజ్ వస్తుంది.

పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సంllలు / 10 సంllలు / ఏజెన్సీ ఏదైనా వివరంగా కూడా తెలుపగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్యఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

ఇ-మెయిల్:**ikyopadhyaya1975@gmail.com**కి పంప వచ్చు.?

– సంపాదకవర్గం

# ముఖ్యమైన ప్రాతినిధ్యాలు



**పి.బాబురెడ్డి**
రాష్ట్ర ప్రధానకార్యదర్శి
యుటియఫ్

### ఆర్ఎంఎస్ఏ టీచర్లకు జీతాలు చెల్లించాలి

రాష్ట్ర వ్యాపితంగా ఆర్ఎంఎస్ఏ పోస్టుల్లో పనిచేస్తున్న జిల్లా పరిషత్, మున్సిపల్ టీచర్లకు గత రెండు నెలలుగా జీతాలు నిలిచి పోయాయి. కేంద్రం నుండి ఆర్ఎంఎస్ఏ ఫండ్స్ రాలేదనే కారణంగా నిలిపివేయడం సరైంది కాదని వారందరు రెగ్యులర్‌గా నియమించబడిన టీచర్లు కావున కేంద్ర బడ్జెట్‌తో నిమిత్తం లేకుండా రాష్ట్ర బడ్జెట్ నుండి జీతాలు చెల్లించాలని ఆర్థిక శాఖ అధికారులకు ప్రాతినిధ్యం చేయడమైనది.

జీతాలు వెంటనే చెల్లించాలని డిఇఓ / డివైఇఓ కార్యాలయాల వద్ద నవంబర్ 6వ తేదీన నిరసనలకు యుటియఫ్ పిలుపు నిచ్చింది.

ఆర్ఎంఎస్ఏ జీతాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ త్వరలో ఉత్తర్వులు ఇస్తామని ఆర్థిక శాఖ కార్యదర్శి హామీ ఇచ్చారు.

### పిఎఫ్, ఏపిజిఎల్ఐ పేమెంట్లు చెల్లించాలి

గత కొన్ని నెలలుగా రిటైర్ అయిన వారికి పిఎఫ్, ఏపిజిఎల్ఐ ఫైనల్ పేమెంట్లు చెల్లించడం లేదు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయుల్లో పిఎఫ్, ఏపిజిఎల్ఐ లోన్లు పెట్టినవారికి కూడా మంజూరు కాలేదు. సదరు సమస్య పరిష్కరించి వెంటనే లోన్లు చెల్లించాలని ఆర్థిక శాఖ కార్యదర్శి కె.వి.సత్యనారాయణ గారిని కలిసి ప్రాతినిధ్యం చేయడ మైనది. నిధుల సమస్య వల్ల ఆలస్యం అయిందని త్వరలో అన్ని పేమెంట్లు చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

### 2008 డిఎస్‌సి ఉపాధ్యాయులందరికీ నోషనల్ సీనియార్టీ ఇవ్వాలి

2008 డిఎస్‌సి ద్వారా నియమించబడిన ఉపాధ్యాయులు ఖాళీలు లేనందున 2011 తర్వాత నియమించబడ్డారు. సదరు ఉపాధ్యా యులు ఎంపిక కాబడిన తేదీనుండి నోషనల్ సీనియార్టీ మరియు వేతనంలో రీ-ఫిక్సేషన్ చేయాలి. ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులు కేవలం కోర్టుకు వెళ్ళిన వారికి మాత్రమే కాకుండా అందరికీ వర్తింప చేయాలని డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ వారికి ప్రాతినిధ్యం చేయడమైనది.

### గుంటూరు జిల్లాలో 2002 ప్రమోషన్స్‌లో జరిగిన అన్యాయాన్ని సరిచేయాలి

గుంటూరు జిల్లాలో 1994 డిఎస్‌సిలో చేరిన ఉపాధ్యా యులకు 2002లో ప్రమోషన్స్ ఇచ్చే సందర్భంలో రోష్టర్ కమ్ మెరిట్ పాటించకుండా కేవలం మెరిట్ ప్రాతిపదికన ప్రమోషన్స్ ఇవ్వడం జరిగింది. ఈ అన్యాయాన్ని సరిచేయాలని పలు దఫాలు విజ్ఞప్తి చేసినా పరిష్కారం కాలేదని విద్యాశాఖమంత్రి మరియు విద్యా శాఖ కార్యదర్శి గారి దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది.

కమీషనర్ నుండి ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్ళగా జిఏడి వారు రిమార్క్సు కోరారు. ప్రస్తుతం ఫైలు వివరాలు కొరకు కమీషనర్ కార్యాల యానికి చేరింది. త్వరగా సమస్య పరిష్కారం చేయాలని విద్యాశాఖ అధికారులను కోరడమైనది.

### ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలి

ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల ను భర్తీ చేయాలని అప్పటివరకు అకడ మిక్ ఇన్‌స్ట్రక్టర్స్‌ని ఇవ్వాలని అన్ని జిల్లాల్లో ముఖ్యంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశా లల్లో వేలాది పోస్టులు ఖాళీలుగా వున్నాయి. గతంలో ప్రకటించిన 2018 డిఎస్‌సి ఇప్పటికి నియామకాలు లేవు.

పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిన టీచర్స్ లేకుండా పోయారు. వెంటనే మెగా డిఎస్‌సి ప్రకటించాలని యుటియఫ్ పక్షాన విద్యాశాఖ కార్యదర్శి ప్రాతినిధ్యం చేయడమైనది. డిఎస్‌సి ఆలస్యం అయితే అప్పటివరకు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్‌ని నియమించేలా చర్యలు తీసుకోవాలని కోరడమైనది.

### అర్హతలు కలిగిన ఎస్‌జిటిలకు పండిత, పిఇటిలుగా ప్రమోషన్స్ ఇవ్వాలి

స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీ, పిడి పోస్టులలో అర్హత కల్గిన ఎస్‌జిటిలందరికీ ప్రమోషన్స్ ఇవ్వాలని విద్యాశాఖమంత్రి ఆదిమూలపు సురేష్‌గారికి ప్రాతినిధ్యం చేయడమైనది. అప్‌గ్రేడేషన్ పోస్టులు భర్తీ చేయు సందర్భంలో ఇచ్చిన జిఓ 77లో సవరణలు తేవాలని కోరడమైనది. మూడవ మెథడాలజీ వారికి నెలవారీ ప్రమోషన్స్‌లో కూడా అవకాశం ఇచ్చారని, అప్‌గ్రేడేషన్ పోస్టుల్లో ఇవ్వలేదనే విషయం వివరించడమైనది.

డిఎస్‌సి-2018 నియామకాలలో పిజి అర్హత కల్గిన వారికి అవకాశం ఇచ్చారు. కావున పిజి అర్హతలు గల ఎస్‌జిటిలకు ఎస్ఏ తెలుగు, ఎస్ఏ హిందీ, పిడి పోస్టులకు ప్రమోషన్స్ ఇవ్వాలని విద్యా శాఖమంత్రి గారికి ప్రాతినిధ్యం చేయడమైనది. ◆

### సూచనలు - సలహాలు

**2020 యుటియఫ్ డైరీ** ముద్రణకు సిద్ధమౌతుంది. డైరీలో మార్పులు, చేర్పులకు సంబంధించిన సూచనలు, సలహాలు పంపించవలసిందిగా కోరుతున్నాము.

-ప్రచురణల కమిటీ

# సదస్సులు - సమావేశాలు

శ్రీకాకుళం జిల్లా

### విద్యారంగాన్ని నాశనం చేసే జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకించండి

విద్యారంగాన్ని నాశనం చేసే జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకించాలని ఉపాధ్యాయ, అధ్యాపక, విద్యార్థి, యువజన సంఘాల ఐక్యవేదిక శ్రీకాకుళం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది.

అక్టోబర్ 10న శ్రీకాకుళం నగరంలోని యుటియఫ్ జిల్లా కార్యాలయంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు అధ్యక్షతన జాతీయ విద్యావిధానం-2019పై సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ నూతన విద్యావిధానం-2019 విద్యను ప్రైవేట్ పరంచేసి కార్పొరేట్ల చేతుల్లో పెట్టేవిధంగా, కాషాయీకరించే దిశగా అనేక ప్రతిపాదనలు చేసిందన్నారు. విద్యపై రాష్ట్రాలకు ఉన్న హక్కులను హరించవేయడం ద్వారా ఫెడరలిజంపై దాడి చేస్తుందన్నారు. విద్యకు నిధులు కేటాయించకుండా బాధ్యతల నుండి ప్రభుత్వం తప్పుకుంటూ విద్యారంగాన్ని నాశనం చేసే విధంగా వుందన్నారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డి మోహనరావు మాట్లాడుతూ సెమినార్లు వివిధ స్థాయిలో నిర్వహించాలని, నవంబర్ 12న జిల్లా కేంద్రంలో విద్యార్థులు, యువజనులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులతో నిరసన కార్యక్రమం నిర్వహించేందుకు ప్రతిపాదించారు.

సమావేశంలో కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, జిల్లా హెడ్ మాస్టర్ల సంఘం నాయకులు వి. సత్యన్నారాయణ, డిగ్రీ కళాశాలల అధ్యాపక సంఘం జిల్లా కార్యదర్శి సంపతిరావు భూషణరావు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం సంఘం రాష్ట్ర అధ్యక్షులు బరివాడ ధనుంజయరావు, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కొమ్ము అప్పలరాజు, ఆర్‌యుపిపి జిల్లా అధ్యక్షులు జి.మల్లేసు, టిఎన్‌యుఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి సూరపారావు, ఏపిసిపిఎస్ యుఎస్ జిల్లా అధ్యక్షులు జి.భాస్కరరావు, ఏపిసిపిఎస్ఇఎ జిల్లా సహాధ్యక్షులు వి.వి.రాజు, ఎస్‌జిటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి. రాజేశ్వరరావు, యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర, జిల్లా కార్యదర్శి బి.రవికుమార్ మరియు పలువురు విద్యార్థి యువజన ఉపాధ్యాయ సంఘాల నాయకులు చర్చలలో పాల్గొని లోపభూయిష్టమైన జాతీయ విద్యా విధానం 2019ని తిప్పికొట్టేందుకు జరిగే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

విజయనగరం జిల్లా

### నూతన విద్యా విధానం-2019ని తిరస్కరించండి

**బొబ్బిలి :** అక్టోబర్ 25న బొబ్బిలిలో ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక గాంధీబొమ్మ సెంటర్ నుండి ఆలయం సెంటరు వరకు నూతన విద్యా విధానం-2019ని వ్యతిరేకిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ముసాయిదాలో అంశాలు ఫెడరల్ విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేసే దిశగా ఉన్నాయని, ముసాయిదాను పూర్తిగా తిరస్కరిస్తున్నామని ఐక్యవేదిక నాయకులు అన్నారు.




ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయగౌరి, గురజాడ అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ కె.శేషగిరి, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.మురళీమోహన్, యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు పి.మధుసూధనరావు, ఫ్యాప్టో జిల్లా చైర్మన్ కె.జోగారావు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తూర్పుగోదావరి జిల్లా

### డిఇఓ కో-ఆర్డినేషన్ మీటింగ్

అక్టోబర్ 4వ తేదీన జిల్లా విద్యాశాఖాధికారి యస్.అబ్రహాం ఉపాధ్యాయ సంఘాలతో అకడమిక్ అంశాలపై కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. యుటియఫ్ నుండి జిల్లా ప్రధానకార్యదర్శి టి. కామేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జోగా అప్పారావు, పూర్వ జిల్లా కార్యదర్శి యస్.యస్.వి. చలపతి పాల్గొన్నారు.

అనేక అకడమిక్ అంశాలు చర్చించడం జరిగింది. యుటియఫ్ తరపున అదనపు తరగతుల నిర్వహణ ఐచ్ఛికం చేయాలి, బృంద తనిఖీలు మూలాల్లోకి ఉండాలని, సిలబస్ పూర్తి చేయాలనే ఒత్తిడి చేయకుండా ఉపాధ్యాయులకు తగినంత సమయం ఇవ్వాలని, కాంప్లెక్స్ సమావేశాలు ఫలప్రదంగా జరపాలని ప్రస్తావించడం జరిగింది.

### ఇ.హెచ్.ఎస్. జిల్లా యాజమాన్య కమిటీ సమావేశం

అక్టోబర్ 19న కాకినాడ ఎన్‌జిఓ హోంనందు ఇ.హెచ్.ఎస్. యాజమాన్య కమిటీ సమావేశం జరిగింది. సమావేశానికి యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డి.వి.రాఘవులు, టి.కామేశ్వరరావు హాజరైనారు.

సమావేశంలో విలీన మండలాల టీచర్లకు హెల్త్‌కార్డుల కొరకు తెలంగాణ నుండి డేటా రప్పించాలని, నెట్‌వర్క్ ఆసుపత్రుల ఆరోగ్యమిత్ర లిస్ట్ ఇవ్వాలని, నెట్‌వర్క్ ఆసుపత్రుల వారు కార్డుపై ట్రీట్‌మెంట్ నిరాకరణ చేయకుండా చూడాలని, మెడికల్ రీయింబర్స్‌మెంట్ పై ట్రీట్‌మెంట్ చేయించుకోవాలనే ఒత్తిడి కూడా లేకుండా చూడాలని, నెట్‌వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించాలని, నెట్‌వర్క్ ఆసుపత్రులకు బడ్జెట్ కేటాంపులు రెగ్యులర్‌గా చేయాలని, క్షేత్రస్థాయి సమస్యలను ట్రస్ట్‌కి దృష్టికి తీసుకు వెళ్ళాలని యుటియఫ్ తరపున ప్రస్తావించడం జరిగింది.

## జెఏసి తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్‌గా డి.వి.రాఘవులు

అక్టోబర్ 19న కాకినాడ ఎన్‌జిఓ హోమ్‌నందు జరిగిన జెఏసి సమావేశానికి జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డి.వి.రాఘవులు, టి.కామేశ్వరరావులు హాజరైనారు. జెఏసి జిల్లా కన్వీనర్‌గా యుటియఫ్ జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

గుంటూరు జిల్లా

## జిల్లా కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలి




**తెనాలి :** యుటియఫ్ తెనాలి ప్రాంతీయ సమావేశం అక్టోబర్ 20న తెనాలి ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి గయాసుద్దౌలా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ నవంబర్ నెలలో జిల్లా కౌన్సిల్ సమావేశాలు తెనాలిలో నిర్వహిస్తున్నందుకు తెనాలి ప్రాంత కార్యకర్తలను అభినందించారు. కార్యకర్తలు సమిష్టి కృషితో ఈ సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న పరిణామాలను, ప్రభుత్వ విధానాలను కార్యకర్తలు నిశితంగా పరిశీలించాలని కోరారు. ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు మాట్లాడుతూ తెనాలి ప్రాంతానికి జిల్లా కౌన్సిల్ నిర్వహించే అవకాశం రావటం ఈ ప్రాంత కార్యకర్తలకు గర్వకారణం అన్నారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎండి గౌస్, కె.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ అన్ని శాఖలు వెంటనే నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జగదీష్ కుమార్, జిల్లా నాయకులు ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు జి.శాంతారావు, కె.సాంబశివరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.వి.కేదార్‌నాథ్, అహ్మద్ హుస్సేన్, సూర్యప్రకాశరావు, సునీత, కామాక్షి, రవి, సందీప్, పుష్పరాజు, అన్ని శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లా

## ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు



**పలమనేరు :** "విద్యావ్యవస్థలో ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని, ఉపాధ్యాయుడు లేనిదే విద్యావ్యవస్థ ఉండదని" పట్టభద్రుల ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి అన్నారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో యుటియఫ్ డివిజన్ కన్వీనర్ సి.పి.ప్రకాష్ అధ్యక్షతన అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం మరియు ఉపాధ్యాయులకు పదోన్నతుల ఫిక్సేషన్‌లపై అక్టోబర్ 12న అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ యండపల్లి మాట్లాడుతూ "ఏ దేశం అభివృద్ధి చెందాలన్నా విద్యాభివృద్ధే ప్రధానమన్నారు. ప్రపంచంలో చాలా దేశాలు విద్యపై భారీగా బడ్జెట్ కేటాయించి, విద్యపై దృష్టి సారించారన్నారు. ఫిన్లాండ్ లాంటి దేశాలు ప్రపంచంలోనే విద్యలో అగ్రస్థానంలో ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా బడ్జెట్‌లో 30%, స్థూల జాతీయోత్పత్తిలో 6% విద్యకు కేటాయించి, విద్యాభివృద్ధి చేయాలన్నారు. విద్యా హక్కు చట్టం ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. జాతీయ నూతన విద్యా విధానం ముసాయిదాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, అయితే అది దేశ సమగ్రాభివృద్ధికి ఉపయోగపడే విధంగా లేదన్నారు. కనుక పూర్తిస్థాయిలో చర్చించి దేశమంతటా 'కామన్ విద్యా విధానం' అమలు చేయాలన్నారు.

యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎన్.సోమచంద్రారెడ్డి మాట్లాడుతూ "ఉపాధ్యాయులు తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నారని, దానిని అధిగమించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఢిల్లీ ప్రభుత్వం విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని ఇక్కడ కొనసాగించాలన్నారు. ఉపాధ్యాయుడు ఒత్తిడి లేకుండా విద్యాబోధనపైనే దృష్టి పెట్టే విధంగా కృషి చేయాలన్నారు. బోధనేతర పనులను ఉపాధ్యాయులకు అప్పగించరాదన్నారు. అంతకుముందు ఇటీవల పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు ఫిక్సేషన్‌లు చేసే విధానంపై అవగాహన కల్పించారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.ముత్యాలరెడ్డి, జి.వి.రమణలు మాట్లాడుతూ "ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి, ప్రభుత్వం తీసుకునే చర్యలను పూర్తిగా సమర్థిస్తామని, ఉపాధ్యాయుల విద్యారంగం సమస్యల పరిష్కారంలో అంతే శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని పలమనేరు, గంగవరం, బైరెడ్డిపల్లి, పెద్ద పంజాని మండలాల నుండి 5మంది ఉపాధ్యాయుల చొప్పున మొత్తం 20మందిని సన్మానించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.రాధాకృష్ణ సహాధ్యక్షులు నిర్మల, జిల్లా కోశాధికారి పి.రమేష్‌నాయుడు, జిల్లా కార్యదర్శులు కె.శేఖర్, పి.సుధాకర్‌రెడ్డి, డివిజన్ నాయకులు కృష్ణమూర్తి, హరిగోవిందయ్య, సుబ్రహ్మణ్యం, జయచంద్రయ్య, శశికుమార్, ధర్మేంద్ర, సాంబిరెడ్డి, 4 మండలాల నుండి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కడప జిల్లా

## విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

యుటియఫ్ జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎస్.వి.సుబ్బరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా మాట్లాడుతూ విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి విద్యాశాఖాధికారుల సమక్షంలో ఉపాధ్యాయ విద్యార్థి మేధావులు ఎమ్మెల్సీలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేయాలన్నారు.

గత 5 సంII విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని అనేక పోరాటాలు చేసిన ఫలితం లేకపోయిందన్నారు. ఈ ప్రభుత్వం వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగులకు బకాయివున్న 3 డిఏలను వెంటనే ప్రకటించాలన్నారు. అలాగే పేరివిజన్‌లో కమీషన్ (పిఆర్‌సి) రిపోర్టు తీసుకొని కొత్త పిఆర్‌సిని 01.07.2018 నుండి అమలు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.398/-తో పనిచేసిన కాలానికి ఇచ్చిన నోషనల్ ఇంక్రిమెంట్స్ పదవీ విరమణ చేసిన వారికి మరియు సర్వీస్‌లో వున్న వారికి అమలు చేయాలన్నారు. పండితుల అప్‌గ్రేడ్ పోస్టుల సమస్యను పరిష్కరించి పదోన్నతులు కల్పించాలన్నారు. మున్సిపల్, ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో గౌర వాధ్యక్షుడు ఎస్.ఓబుల్‌రెడ్డి, సహాధ్యక్షుడు బి.హరిప్రసాద్, కోశాధికారి డి.క్రిష్ణారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు ఎం.విజయ కుమార్, కె.గంగన్న, జిల్లా కార్యదర్శులు వై.మస్తానయ్య, సిహెచ్.శ్రీనివాసులు, పి.మహేష్‌బాబు, సి.వి.రమణ, శ్రీనివాసులు, ఎస్.దావూద్దీన్, కె.నరసింహారావు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## అప్‌గ్రేడేషన్ తెలుగు పదోన్నతులలో ఎస్‌జిటిలకు జరిగిన అన్యాయాన్ని సవరించాలి



యుటియఫ్ కడప జిల్లానందు నవంబర్ 4న జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా మాట్లాడుతూ పాఠశాలలో పనిచేయుచున్న ఆర్ఎంఎస్ఏ ఉపాధ్యాయులకు గత రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. ఏపి జిఎల్ఐ, పిఎఫ్ లోన్లు, క్లోజర్లు మంజూరు చేయాలని, పాఠశాలల్లో అవసరమైన చోట అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు.

కడపలో 31వ తేదీ రాత్రి జరిగిన అప్‌గ్రేడేషన్ పదోన్నతులలో జిల్లా విద్యాశాఖాధికారులు ఇష్టప్రకారం దాదాపు 70మంది ఎస్‌జిటిలకు పదోన్నతులు ఇవ్వకుండా జిఓలకు వ్యతిరేకంగా వ్యవహరించడం అన్యాయమన్నారు. దీనికొరకు నవంబర్ 5న డిఇఓ కార్యాలయం వద్ద యుటియఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయతలపెట్టినట్లు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖాధికారులు స్పందించాలని కోరారు.

ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎస్.వి.సుబ్బరాజు, ఆడిట్ కమిటీ కన్వీనర్ సి.వి.రమణ, కె.లోకేష్‌రెడ్డి, వై.మస్తానయ్య, జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

అనంతపురం జిల్లా

## పే రివిజన్ కమిటీ రిపోర్టు తెప్పించుకొని 55% ఫిట్‌మెంట్ ప్రకటించాలి



యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం అక్టోబర్ 5న జిల్లా అధ్యక్షులు యం.సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ జులై 2018 నుంచి పిఆర్‌సి ప్రకటించాలని, అలాగే 55% ఫిట్‌మెంట్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పే రివిజన్ కమిటీ గడువు ముగిసిందని వెంటనే రిపోర్టు తెప్పించుకోవాలన్నారు. అలాగే 3 విడతల డిఏను ప్రకటించాలని కోరారు. దసరా సెలవులలో అకడమిక్ క్యాలెండర్ పాటించాలని కోరారు.

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుచున్న వర్క్ అడ్జస్ట్‌మెంట్లు ఉన్నత పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియంలకు ప్రత్యేక లెక్కవేసి చేయాలన్నారు. అవసరమైన చోట అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్‌లను నియమించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు.

రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య పెరిగిన దానికనుగుణంగా ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలని, అదనపు గదులు నిర్మాణము చేపట్టి, విద్యకు బడ్జెట్‌లో కేటాయింపులు 30% వరకు పెంచాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్‌వివి రమణయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో యుటియఫ్‌గా ముందుందని సంఘ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

గౌరవాధ్యక్షులు జయచంద్రారెడ్డి, సహాధ్యక్షులు గోవిందరాజులు, కోశాధికారి సాయి నాథ్‌బాబు, కార్యదర్శులు నాగేంద్ర, రామప్ప చౌదరి, ప్రమీళ, అశ్వతమ్మ, మాలింగప్ప, రఘురామయ్య, రమేష్,

ఆడిట్ కన్వీనర్, అనిల్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్స్ కోటేశ్వరప్ప, ఓబులేసు, అర్జున్, నాగేంద్రబాబులు పాల్గొన్నారు.

## వర్క్ అడ్జస్ట్‌మెంట్‌లో మిగులు ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ ద్వారానే స్థానాలు కేటాయించాలి



యుటియఫ్ జిల్లా కార్యాలయంలో అక్టోబర్ 2న ఆడిట్ కమిటీ సభ్యులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఆడిట్ కమిటీ సభ్యులు హాజరయ్యారు.

ఈ సమావేశానికి జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం. సుధాకర్, ఎస్.వి.వి.రమణయ్యలు మాట్లాడుతూ జిల్లాలోని ప్రాథమిక ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో మిగులు ఉపాధ్యాయులను అవసరమగు పాఠశాలలను సర్దుబాటు చేయడంలో భాగంగా ఉపాధ్యాయులను మండల స్థాయిలో కౌన్సిలింగ్ జరిపి స్థానాలు కేటాయించాలని, జిల్లా విద్యాశాఖాధికారివారి పర్యవేక్షణ జరిపి స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.

జిల్లా కోశాధికారి సాయినాథ్‌బాబు, ఆడిట్ కమిటీ కన్వీనర్ అనిల్‌కుమార్ జిల్లాలోని అన్ని మండలాలకు ఆడిట్ కమిటీ కన్వీనర్ సభ్యులు వెళ్లి జమా లెక్కలు చూసి ఆడిట్ రిపోర్టును జిల్లా కేంద్రానికి పంపాలని, అన్ని మండల / పట్టణ శాఖలు ఖచ్చితంగా బ్యాంక్ లేదా పోస్టాఫీస్‌లో ఖాతాలు తెరవాలని, అన్ని మండల / పట్టణ శాఖలు సభ్యత్వము, జనరల్ ఫండ్ పుస్తకాలు చూసి కౌంటర్ ఫైల్స్ పూర్తి అయినవి మరియు మిగిలినపోయిన పుస్తకాలు జిల్లా కేంద్రానికి చేర్చాలని అన్నారు. ప్రతి మండల శాఖ ఆర్థిక నివేదికను పొందు పరచి సభ్యులకు తెలియజేసి పారదర్శకంగా వుండాలని తెల్పారు.

ఈ సమావేశంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఆర్.సలావుద్దీన్, రాజేంద్రగోపాల్, వై.గోపాల్, సిద్ధన్న తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ ఖాళీ పోస్టులు అన్నింటిలో

## విద్యా ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలి




ఆర్ఎంఎస్ఏ జీతాలు చెల్లించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులలో విద్యా ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 5వ తేదీన బొబ్బిలిలో స్థానిక రైల్వేస్టేషన్ జంక్షన్ నుండి ఉప విద్యాశాఖాధికారి (డివైఇఒ) కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి నిరసన కార్యక్రమం జరిగింది.

ఈ నిరసన కార్యక్రమం యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు పి.మధుసూధనరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ కె.విజయగౌరి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ఎంఎస్ఏ పోస్టులలో పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు జీతాలులేక 2 నెలలుగా చాలా ఇబ్బందులు పడుతున్నారని, జిల్లాలో దాదాపు 500మంది ఉపాధ్యాయులకు జీతాలు లేవని తెలిపారు. తక్షణమే జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

వందలసంఖ్యలో ఉపాధ్యాయుల కొరతతో పాఠశాలల్లో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఏకోపాధ్యాయ పాఠశాలలు సంఖ్య నానాటికీ పెరుగుతుందని, ఖాళీలలో విద్యా ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ జిల్లా నాయకులు పి.మధు, వి.ప్రసన్నకుమార్, వై.స్వామినాయుడు, బి.విజయకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజామణిలు మాట్లాడారు.

బొబ్బిలి, బాడంగి, రామభద్రపురం, సీతానగరం, సాలూరు, మక్కువ, బొబ్బిలి(టౌ) మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఉపాధ్యాయులు నిరసనలో పాల్గొన్నారు.

## క్యాటగిరీ-2 పోస్టులను అర్హులైన క్యాటగిరీ-3 వారికి ఇవ్వాలని నిరసనలు

అర్హులైన సెకండరీ గ్రేడ్ టీచర్లకు అవకాశం లేకుండా విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వారిచ్చిన ఉత్తర్వులకు నిరసనగా రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు అక్టోబర్ 21వ తేదీ సాయంత్రం జిల్లా బాధ్యులు పెంకే వెంకటేశ్వరరావు, జి.వి.రమణ, వై.మురళీ మోహన్, యం.వి. రావుల ఆధ్వర్యంలో అమలాపురం కేంద్రం లోనూ, జిల్లా కార్యదర్శి పి.సురేంద్రకుమార్ ఆధ్వర్యంలో రామచంద్రపురం కేంద్రంలోనూ, జిల్లా కార్యదర్శులు కె.వి.వి. నాగేశ్వరరావు, పి.వి.ఎన్.గణేశ్వరరావు ఆధ్వర్యంలో కాకినాడ కేంద్రంలోనూ, జిల్లా కార్యదర్శి బి. ఆంజ నేయులు ఆధ్వర్యంలో రాజమండ్రి కేంద్రంలోనూ, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ ఆధ్వర్యంలో పెద్దాపురం కేంద్రంలోనూ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.విల్సన్‌బాబు, కుటుంబ సంక్షేమ పథకం ఇ.డి. జి.విశ్వరాజ్ ఆధ్వర్యంలో రంపచోడవరం డివిజన్ కేంద్రంలోనూ నిరసన ప్రదర్శనలు నిర్వహించడమైనది.

# వివిధ సమస్యలపై ప్రాతినిధ్యాలు

తూర్పుగోదావరి జిల్లా

## ఆర్‌టిసి బస్సులలో విభిన్న ప్రతిభావంతులకు కేటాయించిన సీట్లకై ప్రాతినిధ్యాలు

విభిన్న ప్రతిభావంతులు మార్గ మధ్యలో బస్సు ఎక్కినా, వారి సీట్లు వారికే కేటాయించాలని కోరుతూ అక్టోబర్ 3న జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.జి.వాషింగ్టన్, జిల్లా కార్యదర్శి ఇ.వి.యస్. యస్.ఆర్.ప్రసాదరావు రాజమండ్రిలో, అక్టోబర్ 6న గోకవరంలో, అక్టోబర్ 9న రాజోలులో, అక్టోబర్ 10న జిల్లా కోశాధికారి పెంకే వెంకటేశ్వరరావు అమలాపురంలో, కుటుంబ సంక్షేమ పథకం జిల్లా కార్యదర్శి యస్.జ్యోతిబసు రావుల పాలెంలో, అక్టోబర్ 14న యం.వి.సాయిరామ్ ఏలేశ్వరంలో, అక్టోబర్ 21న జిల్లా కార్యదర్శి పి.సురేంద్రకుమార్ రామచంద్రపురంలో డిపో మేనేజర్లకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన పాఠ్య పుస్తకాలపై యుటీయఫ్ జిల్లా శాఖ అభిప్రాయాలు

రాబోవు విద్యా సంవత్సరం నుండి అమలులోకి రానున్న నూతన పాఠ్యపుస్తకాలపై యస్.యస్.ఏ అధికారులు, జిల్లా విద్యాశాఖ కోరిన మీదట యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ అభిప్రాయాలు క్షేత్రస్థాయి నుండి వాటిని క్రోడికరించి జిల్లా ఎ.యం.ఓ.కు అంద జేయడం జరిగింది. యస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణ కుమారి, జిల్లా కార్యదర్శులు యస్.సరోజినీదేవి, పి.సురేంద్ర కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్.వి.రత్నకుమారి వారి పాఠశాల ఉపాధ్యాయులు, అమలాపురం రూరల్ కార్యకర్త ఎ.యస్.డి.ఎన్. వి.యస్.యస్. ప్రసాద్, కపిలేశ్వరపురం అసోసియేట్ అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు తదితరులు సమీకరించారు.

పశ్చిమగోదావరి జిల్లా

## ఉపాధ్యాయుని మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

ఏలూరులోని కెపిడిటి హైస్కూల్ నందు వ్యాయామ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న కాటి నాగరాజు అక్టోబర్ 16న అనుమాన స్పద పరిస్థితుల్లో మృతి చెందారని, వారి మృతిపై దర్యాప్తును వేగవంతంచేసి ఉపాధ్యాయుని మృతికి గల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు కోరారు. విచారణ జరిపించాలని కోరుతూ యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి పి.వి.నరసింహారావు, పెదపాడు యుటియఫ్ నాయకులు జి.వి.రంగమోహన్, జి.ప్రభాకర్, వి.నాగేశ్వరరావులతో కలిసి ఆయన ఏలూరు డిఐజి కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు.

## పెండింగ్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి వినతి

పశ్చిమగోదావరి జిల్లాలోని ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కారం కొరకు యుటియఫ్ జిల్లాశాఖ పక్షాన జిల్లా విద్యాశాఖాధికారికి యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.జయ కుమార్, బి.గోపీమూర్తి ప్రాతినిధ్యం చేశారు. ఉపాధ్యాయుల సమస్యలపై ఇప్పటికే పలుమార్లు ప్రాతినిధ్యం చేసి దశలవారీ పోరాటం చేయగా జిల్లా విద్యాశాఖాధికారి వ్రాతపూర్వక హామీ ఇవ్వడంతో పోరాటం విరమించామని కానీ ఇప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని, కొత్త సమస్యలు కూడా ఉత్పన్నం అవుతున్నాయని అన్నారు. వర్క్ అడ్జస్ట్‌మెంట్ విషయంలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు ఇచ్చిన ఆదేశాలకు భిన్నంగా జిల్లాలో పని సర్దుబాటు చేస్తున్నారని వెంటనే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తిరిగి ఆందోళన చేపడతామని తెలియజేశారు.

కర్నూలు జిల్లా

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



కర్నూలు జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఓతో వివిధ అంశాలపైన యుటియఫ్ నాయకులు ఫిబ్రవరి 17న ప్రాతినిధ్యం చేయడం జరిగింది. అవి వరుసగా జెడ్‌పిపిఎఫ్ ఆన్‌లైన్ సమస్య పరిష్కరించాలని, 2018 ఏప్రిల్, అక్టోబర్ నెలల మిస్సింగ్ క్రెడిట్స్ పరిష్కరించాలని, ఫైనల్ పేమెంట్ త్వరితగతిన మంజూరు చేయాలని, లోన్ మంజూరు లో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని, జెడ్‌పిపిఎఫ్ సబ్ డిటైల్డ్ హెడ్ క్రియేట్ చేయాలని ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఈ సమస్యలకు డెప్యూటీ సిఇఓ సానుకూలంగా స్పందిస్తూ స్టాఫ్‌ను పిలిపించి మాట్లాడారు. సమస్య పరిష్కరిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.యల్లప్ప, జె.సుధాకర్, సహాధ్యక్షుడు ఎస్ఎం జయరాజు, ఆర్థిక కార్యదర్శి హేమంత్‌కుమార్, చిన్నవీరారెడ్డి పాల్గొన్నారు.

## ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎం పదోన్నతులు చేపట్టాలి

ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎం పదోన్నతులు 25వ తేదీలోపు చేపట్టా లని, లేని పక్షంలో యుటియఫ్ నాయకత్వంలో డిఇఓ కార్యాలయం ముట్టడి

కార్యక్రమం నిర్వహిస్తామని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ తెలిపారు. అక్టోబర్ 18న డిఇఒ ఎం.సాయిరాంను యుటియఫ్ జిల్లా నాయకత్వం కలిసింది. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్, యుటియఫ్ నాయకులు జిల్లాలోని ఉపాధ్యాయ సమస్యలపై డిఇఒతో మాట్లాడారు. నెలవారీ ప్రమోషన్లను నిర్వహించాలని కోరారు. సీనియార్టీ జాబితాలో 10 సం॥ల క్రితం ప్రమోషన్లు పొందిన వారి పేర్లు, చనిపోయిన వారి పేర్లు ఉన్నాయని వివరించారు. గతంలో జరిగిన పదోన్నతులలో అవకతవకలు జరిగాయని తెలిపారు. ఎక్కడ ప్రమోషన్ ఆగిపోయిందో ఆ నంబర్ నుంచే సీనియార్టీ జాబితా తయారు చేయాలని కోరారు. మెడికల్ బిల్లుల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతుందని చెప్పారు. సంవత్సరం దాటినా పరిష్కారం కావడం లేదని తెలిపారు. కొన్ని మెడికల్ బిల్లులు కనపడడం లేదని సిబ్బంది చెబుతున్నారని తెలిపారు.



ఆదోని, డోన్ డివిజన్లకు ఉపవిద్యాశాఖాధికారులు లేనందు వల్ల వారికి జీతాలు, ఇంక్రిమెంట్లు, బిల్లులపైన సంతకాలు, పాఠశాల పర్యవేక్షణ కొరవడిందని తెలిపారు. వెంటనే డిప్యూటీ డిఇఒలను నియమించాలని కోరారు. పెండింగ్‌లో వున్న ఫైళ్ళను తక్షణమే పరిష్కరించాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు జె.యల్లప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సుధాకర్, రఫీక్, జయరాజు, హేమంత్, రవి, తిమ్మన్న, నవీన్‌పాటీ యాదవ్, శేఖర్‌నాయక్, వీరారెడ్డి, పెద్దమద్దిలేటి, చిన్న మద్దిలేటి, రాము, యల్లయ్య పాల్గొన్నారు.

### విద్యారంగ పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి



జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో వున్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.యల్లప్ప, జె.సుధాకర్‌లు డిఇఓను డిమాండ్ చేశారు. అక్టోబర్ 24న డిఇఓ కార్యాలయంలో ఎడి-2 మీనాక్షిని వారు కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో నిర్వహించిన కన్నడ మీడియం స్పాట్ వాల్యుయేషన్ డబ్బులు ఇంతవరకు చెల్లించలేదన్నారు. 2018 సెప్టెంబర్‌లో నిర్వహించిన ఇంగ్లీష్ ట్రైనింగ్ రెమ్యునరేషన్ ఇంత వరకు చెల్లించలేదన్నారు. ఉపాధ్యాయుల మెడికల్ బిల్లులు కనపడడం లేదని సిబ్బంది అంటున్నారని తెలిపారు. జిల్లాలో 90మంది ఇంగ్లీష్ ఉపాధ్యాయుల విచారణ పూర్తి అయినా వారి సర్టిఫికెట్‌లు ఇంత వరకు ఇవ్వలేదన్నారు. పెండింగ్ సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులు జయరాజు, హేమంత్ కుమార్, పెద్ద మద్దిలేటి, ఎల్లయ్య పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

### జిల్లా పరిషత్ ప్రావిడెంట్ (జెడ్‌పిపిఎఫ్) ఋణాలను వెంటనే మంజూరు చేయాలి

అనంతపురం జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో పనిచేయు ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఖాతాలలో పొదుపు చేసుకొని ఫైనల్ పేమెంట్, పార్ట్ ఫైనల్, టెంపరరీ ఋణాల కోసము దరఖాస్తు చేసుకొన్న ఉపాధ్యాయులకు వెంటనే పిఎఫ్ లోన్స్ మంజూరు చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, నాగేంద్రబాబు, సహాధ్యక్షులు గోవిందరాజులు, సరళ, కోశాధికారి సాయినాథ్ బాబు, కార్యదర్శులు నాగేంద్ర, ప్రమీల, అనిల్‌కుమార్, కోటీశ్వరప్ప, దేవేంద్రమ్మ తదితరులు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 10 వరకు జిల్లా పరిషత్‌లో పిఎఫ్ లోన్స్ కొరకు దరఖాస్తు చేసుకొని సిఎఫ్‌ఎంఎస్‌లో అప్‌లోడ్ అయిన మొత్తాలు రూ.6,51,14,311/- వుండగా, అక్టోబర్ 10నుండి అక్టోబర్ 28 వరకు లోన్ కొరకు అప్లై చేసిన వారివి దాదాపుగా 5 కోట్లుగా వుంది. అంటే మొత్తం 11 1/2 కోట్లు ఉపాధ్యాయులకు చెల్లించాల్సి వుంది. దాదాపుగా 2 నెలలుగా జిల్లా పరిషత్ లోన్స్ చెల్లించడము లేదు. ఉపాధ్యాయుల పిల్లల పెళ్ళిళ్ళ కోసం, ఇంటి నిర్మాణాల కోసం, వైద్య ఖర్చులు, పిల్లల చదువులు తదితర అవసరాల నిమిత్తం దరఖాస్తు చేసుకొంటే నిధులు విడుదల చేయక పోవడం అన్యాయమని అన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి వున్నట్లు తెలిసిందని, మేము దాచుకొన్న డబ్బును ఋణరూపంలో అడిగితే సిఎఫ్‌ఎంఎస్ లోపాలని, సైట్ పని చేయడము లేదని సాంకేతిక లోపాలు తెలుపుతున్నారన్నారు. ఇదే అంశాన్ని రాష్ట్ర ఆర్థిక మంత్రికి, ఫైనాన్స్ సెక్రటరీకి, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారికి తెలియజేసి వెంటనే ఋణాలు మంజూరు చేయాలని యుటియఫ్ జిల్లా శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నామని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనా కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.

# మండలాల కౌన్సిల్ సమావేశాలు

శ్రీకాకుళం జిల్లా

## ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారానికై జరిగే పోరాటాల్లో పాల్గొనండి




**కోటబొమ్మాళి :** కోటబొమ్మాళి బిసి స్కూల్‌లో కోటబొమ్మాళి మండల యుటియఫ్ కౌన్సిల్ సమావేశం అక్టోబర్ 29న మండల శాఖ అధ్యక్షులు యర్నాగుల వాసుదేవరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నాశనం చేస్తూ ప్రైవేటీకరణకు, కార్పొరేటీ కరణకు దోహద పడుతున్న నూతన విద్యావిధానం–2019ని యుటియఫ్ తిరస్కరిస్తున్నదని, నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ జరుగు ఉద్యమాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాభిమానులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలన్నారు.

సమావేశంలో యుటియఫ్ సీనియర్ నాయకులు కుప్పిలి కామేశ్వరరావు, జిల్లా కోశాధికారి బమ్మిడి శ్రీరామమూర్తి, జిల్లా కార్యదర్శులు ఆర్.రమేష్ పట్నాయక్, కోదాడ వైకుంఠరావులు మాటాడారు. మండల శాఖ ప్రధానకార్యదర్శి గొండు నారాయణ రావు కార్యదర్శి నివేదికను, కోశాధికారి రొక్కం రాంప్రసాద్ ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. సంతబొమ్మాళి నాయకులు సంజీవరావు, కోటబొమ్మాళి మండల శాఖ నాయకులు కె.భాస్కరరావు, కింజరపు రామకృష్ణ, బలగ తవిటమ్మ తదితరులు ప్రసంగించారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రంధి అప్పారావుని కోటబొమ్మాళి మండలం నుండి వివిధ మండలాలకు పదోన్నతిపై వెళ్ళిన ఉపాధ్యాయులను సత్కరించడమైనది.

విజయనగరం జిల్లా

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి కమిటీలతో కాలయాపన వద్దు

**బొబ్బిలి :** స్థానిక టి.పి. మున్సిపల్ పాఠశాలలో యుటియఫ్ బొబ్బిలి మండలశాఖ నూతన కౌన్సిల్ సమావేశం అక్టోబర్ 30న మండల శాఖ అధ్యక్షుల బి.రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథుగా యుటియఫ్ రాష్ట్ర నాయకులు కె. విజయగౌరి పాల్గొని మాట్లాడుతూ డిఎస్‌సి నియామకాలు చేపట్టి ఖాళీ పోస్టులన్ని భర్తీ చేయాలని, పాఠశాలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు పరిష్కారం చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



జిల్లా సహాధ్యక్షులు పి.మధుసూధనరావు, జిల్లా కార్యదర్శి వి. ప్రసన్నకుమార్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వై.స్వామినాయుడు, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు పి.సత్యంనాయుడులు మాట్లాడుతూ జాతీయ నూతన విద్యా విధానాన్ని ముక్తకంఠంతో తిరస్కరించాలని పిలుపునిచ్చారు. అనంతరం కమిటీల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఆడిట్ కన్వీనర్ బొంగు వెంకటనాయుడు జిల్లా కౌన్సిలర్లు ఎం.వి. అప్పారావు, ఎన్.రమేష్, ఆర్.రామకృష్ణ, ఎం.వేణుగోపాలారావు, పి.రమేష్, వరప్రసాద్‌రావు, ఎం.శ్రీరామ మూర్తి ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి అవార్డు గ్రహీత ఎం.వేణుగోపాల రావుని సత్కరించారు.

**రామభద్రపురం :**



రామభద్రపురం ఉన్నత పాఠశాలలో యుటియఫ్ మండల కౌన్సిల్ సమావేశం మండలశాఖ అధ్యక్షులు కె.శ్రీరాములు నాయుడు అధ్యక్షత అక్టోబర్ 29న జరిగింది. ఈ సమావేశాన్ని యుటియఫ్ జిల్లా కార్యదర్శి ప్రారంభిస్తూ విద్యారంగ పరిరక్షణకై యుటియఫ్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.

అనంతరం అతిథిగా పాల్గొన్న యుటియఫ్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెరగ డానికి కీలకమైన పాత్ర పోషించామని, నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం మౌలిక వసతులను సంపూర్ణంగా కల్పించాలని, టీచర్ల కొరత తీర్చాలని, పాఠశాల విద్యారంగ సమస్యలను పరిష్కరిం

చాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. ఈ సంవత్సర కాలంలో విద్యారంగ, ఉపాధ్యాయ సర్వీసుకు సంబంధించిన కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాల నివేదికను ప్రధానకార్యదర్శి కేశవ రావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ వై.స్వామినాయుడు పాల్గొని భవిష్యత్ సమస్యల పరిష్కారానికి, విద్యారంగానికి నష్టం కలిగించే నూతన విద్యా విధానం-2019ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో చంటి, శంకరరాత్రి, జ్యోతి, పద్మజ, సుధాకర్, వెంకటరావు, రాముడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిలర్లు కేశవరావు, పి.వరప్రసాద్, ఎన్.శశిభూషణ్, కె.రామకృష్ణ, సుధాకర్, రామారావు ఎన్నికయ్యారు.

**డిఎస్సి 2018 నియామకాలు వెంటనే చేపట్టాలి**



**దత్తిరాజేరు:** అక్టోబర్19న దత్తిరాజేరు మండల యుటియఫ్ మండల కౌన్సిల్ సమావేశం కోమటిపల్లి ప్రాథమిక పాఠశాల నందు మండల అధ్యక్షులు యం.శివ ప్రసాదరావు అధ్యక్షతన జరిగినది. ముందుగా ప్రధానకార్యదర్శి రామ్ ప్రసాద్ నివేదిక ప్రవేశపెట్టారు. ఆర్థిక నివేదికను ట్రెజరర్ జి.పైడిరాజు ప్రవేశపెట్టారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.

ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి సిహెచ్ భాస్కర్ రావు, ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి పి.లక్ష్మణ వ్యవహరించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. శేషగిరి హాజరయ్యి జాతీయ విద్యావిధానం, ఉపాధ్యాయ సమస్యలుపై మాట్లాడారు.

కృష్ణా జిల్లా

**డిఎస్సి 2018 నియామకాలు వెంటనే చేపట్టాలి**

**గన్నవరం :** ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే డిఎస్సి 2018 నియామకాలలు చేపట్టాలని మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక బాలుర పాఠశాల ఆవరణలో యుటియఫ్ గన్నవరం మండల కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న బిఎస్ఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్లలో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయాలని గత పాలకులను కోరితే డిఎస్సి 2018 నిర్వహించారని తెలిపారు. నాటి నుంచి నేటివరకు నియామకాలు చేపట్టకపోవడంతో పాఠశాలల్లో విద్యార్థులకు సక్రమంగా విద్య అందడం లేదన్నారు. ఉన్న ఉపాధ్యాయులపై పనిభారం పెరిగి నానా అవస్థలు పడుతున్నారని చెప్పారు. ప్రస్తుత సిఎం విద్యావ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారని, అందులో భాగంగా ముందు డిఎస్సి నియామకాలు చేపడితే ఉపాధ్యాయుల కొరత తీరుతుందన్నారు. అదే విధంగా అమ్మఒడి పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకు పరిమితం చేస్తే స్కూళ్లలో పిల్లల సంఖ్య పెరుగుతుందని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం అమ్మఒడి ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థులకే పరిమితం చేయా లన్నారు.

ఎన్నికల అధికారిగా పాల్గొన్న యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ. కృష్ణసుందరరావు మాట్లాడుతూ ఎంతోకాలం నుంచి ఎదురు చూస్తున్న ఏకీకృత సర్వీస్ నిబంధనలు సత్వరం పరిష్కరించే దిశగా ప్రభుత్వం నిర్ణయం చేయాలన్నారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్పి మనోహర్‌కుమార్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాలను విడుదల చేయాలన్నారు. 11వ పిఆర్‌సిని త్వరగా ప్రకటించాలని కోరారు.

ఈ సమావేశంలో యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు కె.భగీరధి, జిల్లా కోశాధికారి మరీదు వరప్రసాద్, జిల్లా కార్యదర్శి పి.ప్రసాదరావు, సిఐటియు మండల కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. మండల కార్యదర్శులుగా నాగసూర్య కుమారి, భానుమూర్తి, డి.వెంకటేశ్వరరావు, డి.కుమార్, జి.జ్ఞానానందం, దేవ్, ఉమాశంకర్, రాధాకృష్ణ, ఆర్. ఆనందకుమార్, రామారావు ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్‌గా దాసరి నవభారతి, అన్నపూర్ణ, బాలాజి, వెంకటేశ్వర నాయక్, శ్రీరామ్, బాలశౌరి ఎన్నికయ్యారు.

గుంటూరు జిల్లా

**తెలుగు మాధ్యమాన్ని సమాంతరంగా కొనసాగించాలి**



**దుగ్గిరాల :** రాష్ట్ర ప్రభుత్వం 1 నుండి 8వ తరగతి వరకు పూర్తిగా ఇంగ్లీషు మీడియంలో బోధన చేస్తామని ప్రకటించడం సరియైనది కాదని సమాంతరంగా తెలుగు మీడియం కూడా కొనసాగించాలని ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు అన్నారు. నవంబర్ 1న దుగ్గిరాల మండల శాఖ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య

అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి మండలశాఖ అధ్యక్షులు గయాసుద్దౌలా అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు కె.సాంబశివరావు, కుసుమ కుమారి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.కేధార్‌నాథ్, మండల శాఖ ప్రధానకార్యదర్శి ఎం.ఏసుబాబు, ప్రధానోపాధ్యాయులు ఎం. ఏడుకొండలు, పి.చంద్రశేఖర్, కుర్రా శ్రీనివాసరావు, సతీష్, పి. శ్రీనివాసరావు, ఆర్.వి.ప్రసాద్, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

### విద్యా విధానంలో వస్తున్న మార్పులు అధ్యయనం చేయాలి

**తెనాలి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో తీసుకొని వస్తున్న మార్పులను కార్యకర్తలు అధ్యయనం చేయాలని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. తెనాలి యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో అక్టోబర్ 28న జరిగిన వేమూరు, చుండూరు మండలాల కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి వేమూరు మండల శాఖ గౌరవాధ్యక్షు లు సీతారామమూర్తి, చుండూరు మండల శాఖ అధ్యక్షులు శివన్నా రాయణ అధ్యక్ష వర్గంగా ఉన్నారు.

ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వర రావు మాట్లాడుతూ సంఘ పటిష్టతకు కార్యకర్తలు కృషి చేయాల న్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎండి గౌస్, కె.నాగ మల్లేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖలో జరుగుతున్న పరిణామాలను వివరించారు. రెండు మండలాల ప్రధానకార్యదర్శులు మరియ దాసు, కె.వి.ఎస్.ఎన్.కోటేశ్వరరావు నివేదికలు ప్రవేశ పెట్టారు.

అనంతరం నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు గయా సుద్దౌలా, శాంతారావు, ఆడిట్ కమిటీ సభ్యులు కేధార్‌నాథ్, అహ్మద్ హుస్సేన్, సూర్య ప్రకాశ రావు, డేవిడ్ రాజు, ఎన్.శ్రీనివాసకుమార్, పోతురాజు, బాబురావు, ఉదయభాస్కర్, హరిబాబు, జి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### నాయకుల త్యాగఫలితమే సంఘ నిర్మాణం

**కొల్లూరు :** యుటియఫ్ కొల్లూరు మండల శాఖ కౌన్సిల్ సమావేశం సెప్టెంబర్ 30న కొల్లూరు యుటియఫ్ కార్యాలయంలో మండల శాఖ అధ్యక్షుడు బి.వినోద్ అధ్యక్షతన జరిగింది. ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లా కౌన్సిల్ సమావేశం విజయ వంతం చేయడానికి కొల్లూరు కార్యకర్తల సహకారం అందించాలని కోరారు.

సీనియర్ నాయకులు పి.ఎల్.జి.సూర్యప్రకాశరావు మాట్లాడుతూ ఎందరో నాయకుల త్యాగంతో సంఘం ఏర్పడిం దని, దాని పటిష్టతకు కృషి చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి జి.శాంతారావు మాట్లాడుతూ అవినీతికి వ్యతిరేకంగా యుటియఫ్ పనిచేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.కేధార్‌నాథ్, వీరాంజనేయులు, పరిశుద్ధరావు, రాంబాబు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## చిత్తూరు జిల్లా

### నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**పలమనేరు :** పలమనేరు బాలికోన్నత పాఠశాలలో అక్టోబర్ 13న జరిగిన యుటియఫ్ డివిజన్ సమావేశంలో పలమనేరు మండల యుటియఫ్ శాఖ కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర కౌన్సిలర్ ఎన్. సోమచంద్రారెడ్డి, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి జి.వి.రమణలు పాల్గొన్నారు.

కార్యదర్శులుగా పి.గోవిందస్వామి, జి.నారాయణబాబు, ఎం.శాంతమ్మ, టి.గురునాథ గౌడు, ఎన్.సుబ్రహ్మణ్యం, కె.వి.పరశురాం, ఎస్.వియజకుమార్, టి.ఆర్.సరస్వతీదేవి, ఎం.జి.శ్రీధర్, జిల్లా కౌన్సిలర్లుగా పి.టి. విజయకుమారి, ఉమాపతినాయుడు, ఎస్.ఏ.జయకుమార్, జి. ప్రభాకర్‌రెడ్డి, ఎ.కృష్ణమూర్తి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా సి.భాను మూర్తి ఎన్నియ్యరు.

ఈ ఎన్నికలను పరిశీలకులుగా జిల్లా కార్యదర్శులు పి.సుధాకర్ రెడ్డి, సి.పి.ప్రకాష్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఏ.కృష్ణమూర్తిలు వ్యవహ రించారు. ఈ సమావేశంలో డివిజన్ నాయకులు కె.గురుమూర్తి శెట్టి, నాగభూషనం, పాపయ్య, ఎం.ఆర్.పురుషోత్తం, ప్రసన్న కుమార్, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**గంగవరం :** గంగవరం మండల యుటియఫ్ సర్వసభ్య సమావేశం అక్టోబర్ 13న గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దయా నందుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో యుటియఫ్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర కౌన్సిలర్ ఎన్.సోమచంద్రా రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి జి.వి.రమణ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

కార్యదర్శులుగా కె.సుబ్రహ్మణ్యం, టి.బి.కేశవులు, వి.భాస్కర్, జి.కళావతి, జిల్లా కౌన్సిలర్లు, టి.హరికృష్ణ, ఏ.దయానందుడు, జిలానీ, కోదండరెడ్డి, కె.ప్రసన్నకుమార్, ఎస్.అమీర్‌వల్లి, జి.హరీష్, ఏ.భారతి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఇ.మురళీకృష్ణలుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కృష్ణమూర్తి, హరిగోవిందయ్య, జయచంద్రయ్య, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కడప జిల్లా

## ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి




**గోపవరం :** ఇచ్చిన హామీలపై మాటతప్పని, మడమ తిప్పనని ప్రకటించిన ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని యుటియఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాదన విజయకుమార్ డిమాండ్ చేశారు. అక్టోబర్ 28న బద్వేలులోని స్థానిక సియస్ఐ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన యుటియఫ్ గోపవరం మండల కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 1 లక్ష 92 వేలమంది ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవన్మరణ సమస్యల అయిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని అధికారంలోకి వచ్చిన నెలలోపే రద్దు చేస్తానని హామీ ఇచ్చినా, కమిటీలతో కాలయాపన చేస్తున్నారే తప్ప, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయడం పట్ల చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదన్నారు. తక్షణం పిఆర్సి నివేదికను తెప్పించుకొని 55% ఫిట్మెంట్తో పిఆర్సిని అమలు చేయాలన్నారు. పెండింగ్లో వున్న 3 డిఏలను తక్షణమే ప్రకటించాలని కోరారు.

ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని ప్రత్యేక అధికారిని నియమించి సర్వీస్ రూల్స్ అమలుకు కృషి చేయాలన్నారు. కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేసి విద్యా సంస్థలన్నింటిని ఒకే గొడుగు క్రిందకు తీసుకురావాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులకు శాశ్వత బదిలీ కోడ్ను రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 220 ఉర్దూ ప్రాథమిక పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాలలుగా అప్గ్రేడ్ చేసినా, వాటిలో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకపోవడం వల్ల ఒనగూరిందేమి లేదన్నారు. కొత్తగా అప్గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను నియమించాలని, డిఎస్సి 2018 పోస్టులను వెంటనే భర్తీ చేసి ఖాళీగా వున్న ఉపాధ్యాయులను భర్తీ చేయాలన్నారు.

ఎయిడెడ్ పాఠశాలలో ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని, గతంలో వున్న 113 జిఓ ప్రకారం ఎయిడెడ్ ఉపాధ్యాయులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వంట ఏజెన్సీలకు పెండింగ్లో వున్న బకాయిలను చెల్లించాలని, ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాల నుండి మినహాయించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గోపవరం మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వీరదాసరి క్రిష్టఫర్, సి.కంచిరెడ్డి, ట్రెజరర్ యస్.మస్తాన్వలి, జిల్లా కౌన్సిలర్స్, ఎం.దస్తగిరి, బి.ఓబులేసు, కె.టి.ఫ్రాన్సీస్బాబు, వై.వెంకటరమణ, బాల ఓబులయ్య, రామచంద్రయ్య, యస్.ఎం.డి. గౌస్, అనురాధా తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లా

## జిల్లా కౌన్సిల్ సమావేశాలు విజయవంతం చేయాలి




**ప్యాపిలి :** యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ నూతన కార్యవర్గ మొట్ట మొదటి సమావేశం ప్యాపిలి మండలం పిఆర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ అధ్యక్షులు లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగింది.

ఈ కార్యక్రమానికి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్కుమార్, కార్యదర్శులు అబ్దుల్ లతీఫ్, శాంతిప్రియ హాజరయ్యారు.

సురేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు వాటి పర్యావసనాలు గురించి సెమినార్ ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను ఎలా నిర్వీర్యం చేస్తుందో వివరించారు.

జమ్మూకాశ్మీర్కు స్వయం ప్రతిపత్తిని తొలగించి 370 ఆర్టికల్ మరియు 35ఏ లను రద్దు చేయడం వంటి విషయాలను విశదీకరిం చారు. ఆర్ఎంఎస్ఏ ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించాలని లేని పక్షంలో నవంబర్ 6వ తేదీన అన్ని డిఇఓ కార్యాలయాలు మరియు అన్ని డిప్యూటీ కార్యాలయాల్లో నిరసన కార్యక్రమాలు యుటియఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. అదే విధంగా డిఎస్సి 2018 నియామకాలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.

ప్యాపిలి మండలశాఖ ప్రధానకార్యదర్శి నరసింహారెడ్డి నివేదిక ప్రవేశపెట్టారు. అనంతరం ఇటీవల జరిగిన పండిత్ మరియు పిఇటి పదోన్నతుల పైన ప్యాపిలి మండలానికి వచ్చిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బొజ్జన్న, ఆంజనేయ ప్రసాద్, సర్వోత్తమ రెడ్డి, రాఘవేంద్ర, ఆంజనప్ప పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కల్పన, శివ కేశవులు, జయ రాముడు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**వజ్రకరూరు :** 55% ఫిట్మెంట్తో పిఆర్సిని అమలు చేయాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.సుధాకర్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలోని కెవిజెడ్పి ఉన్నత పాఠశాలలో

మండల శాఖ అధ్యక్షుడు ఉన్నం అశోక్‌కుమార్ అధ్యక్షతన మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడితో పాటు జిల్లా కార్యదర్శి రామప్పచౌదరి, జిల్లా ఆడిట్ మెంబర్ సల్లా వుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలశాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కార్యదర్శులుగా మల్లేశ్వరి, మాధవి, జానకీరాములు, సురేష్‌కుమార్, రాంబాబు, గోపాల్ నాయక్, రామచంద్రనాయక్, పావనమురళి, రామచంద్ర, శివప్రసాద్ నాయక్ ఎన్నికయ్యారు. జిల్లా మహాసభ ప్రతినిధులుగా మోహన్‌బాబు, రాజ్‌కుమార్, నరసింహులు, వేణుగోపాల్, తిరుపాల్ నాయక్, అశోక్‌కుమార్, శేఖర్, జోస్పిన్, ఆడిట్ కమిటీ సభ్యులుగా కృష్ణప్రసాద్, సుధారాణిలను ఎన్నుకున్నారు.

### ఎల్‌ఎఫ్‌ఎల్ పోస్టులు భర్తీ చేయాలి




**ఎమ్మిగనూరు టౌన్ :** ప్రాథమిక పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయుల పోస్టులను విద్యాశాఖాధికారులు సత్వరం పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి, జిల్లా అధ్యక్షులు జె.యల్లప్పలు డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో యుటియఫ్ పట్టణ, రూరల్ శాఖల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని వారు మాట్లాడారు. 1996 డిఎస్‌సి వారి నుంచే ఆయా పోస్టును పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని అన్నారు.

అనంతరం యుటియఫ్ పట్టణశాఖ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా పాపయ్య, ఉమ, అబ్దుల్ ఖయ్యూంలను ఎన్ను కున్నారు. అదే విధంగా యుటియఫ్ రూరల్ శాఖ గౌరవాధ్యక్షులు విజయభాస్కర్, అధ్యక్షులు లక్ష్మన్న, ఉపాధ్యక్షులు హనీఫ్, యుఎన్ జ్యోతి, ప్రధానకార్యదర్శి పెద్దారెడ్డి, కార్యదర్శులుగా శ్రీనివాసులు, వినోద్ కుమార్, అశోక్, లింగన్నలను ఎన్నుకున్నారు. సమావేశంలో యుటియఫ్ నాయకులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి




**గోనెగండ్ల :** పెండింగ్‌లో ఉన్నటు వంటి ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, యుటియఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.రాఘవేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోనెగండ్ల యుటియఫ్ సీనియర్ నాయకులు పి.శాంతిరాజు, డి.కాసయ్య ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో యస్.నరసింహులు, జిక్రియా మాట్లాడారు.

నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆడిట్ కన్వీనర్ యస్. అక్బర్, భాష మండల కార్యదర్శులు నజీర్, జి.రామకృష్ణ, రామ చంద్ర, రవికుమార్, పురుషోత్తమ, వీరన్న, ప్రభావతమ్మ, షెహనాజ్, జిల్లా కౌన్సిలర్‌గా కాసయ్య, రామమోహన్ రావు, శంకర్ నాయక్, లక్ష్మన్న, రాఘవేంద్ర, రంగన్న, శేఖర్ బాబు, శాంతిరాజు లను ఎన్నుకొన్నారు.

ఈ సమావేశంలో యుటియఫ్ నాయకులు నవీన్ పాటి, పాల్, అనంద్, రంగన్న, రామన్, నాయక్, శేఖర్‌బాబు, రామ్మోహన్, నాగేశ్వరరావు, నజీర్, పద్మ, కృష్ణవేణి, వసంత, పరిమళ, లలిత, స్వరమంజుల, పురుషోత్తం, రామచంద్ర, విజయ్, స్వామిదాసు, రాముడు, ఉసేన్, పుష్పలత, బడేసాబ్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

### నూతన కమిటీ ఎంపిక




**పెద్దకడబూరు :** యుటియఫ్ మండల నూతన కమిటీని పెద్దకడ బూరులో ఎన్నుకున్నారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి, జిల్లా అధ్యక్షుడు జె.యల్లప్ప ఆధ్వర్యంలో మండల అధ్యక్షులుగా ప్రసాద్, ప్రధానకార్యదర్శిగా రాజు, కోశాధికారిగా శివకుమార్, మహిళా కమిటీ కన్వీనర్‌గా చంద్రకళ, తనిఖీ కమిటీ కన్వీనర్‌గా శ్రీనివాసులు, 15మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### యుటియఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సంజామల :** సంజామల మండల యుటియఫ్ నూతన కార్య వర్గాన్ని ఎన్నికల అధికారి సత్యప్రకాష్, జిల్లా కార్యదర్శి బాబా ఫకృద్దీన్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా రాంపుల్లారెడ్డి, వెంకటయ్య, కిరణ్ కుమార్, రామదాసు, ఉపాధ్యక్షులుగా విజయ్, మున్ని, కార్యదర్శులుగా జయరామిరెడ్డి, మదార్‌వలి, వెంకటప్రసాద్, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, మహిళా కన్వీనర్‌గా ఆయేషాబేగం ఎన్నియ్యారు.

# మండల/పట్టణ శాఖల నూతన బాధ్యులు

| క్ర. సం. | శాఖ పేరు | గౌరవాధ్యక్షులు | అధ్యక్షులు | సహాధ్యక్షులు | సహాధ్యక్షులు | ప్రధానకార్యదార్శి | కోశాధికారి |
|---|---|---|---|---|---|---|---|
| | | | | విజయనగరం జిల్లా | | | |
| 1. | రామభద్రపురం | కె.శ్రీరాములు నాయుడు | ఎస్.త్రినాథ్ | ఎం.జ్యోతి | బి.శంకరరావు | ఎం.అనంతరావు | కె.బాబూరావు |
| 2. | బొబ్బిలి | కె.వి.ఎస్.ఆర్.ఎస్.నాయుడు | బి.రమేష్ | కె.వెంకటలక్ష్మి | బి.వెంకటరావు | ఎ.పకీరు నాయుడు | ఎన్.మురళి |
| | | | | కృష్ణా జిల్లా | | | |
| 1. | పెనమలూరు | ఎస్.నాగేశ్వరరావు | వి.వెంకటేశ్వరరావు | వి.శ్రీనివాసరావు | ఎండి నఫీజ్‌బేగం | కె.ఎం.రమేష్ | ఆర్.షరీఫ్ |
| 2. | వత్సవాయి | పి.ఏడుకొండలు | ఎ.శ్రీను | పి.సురేష్‌కుమార్ | ఎస్‌డి.రషీదా | ఐ.ప్రతాప్ | సిహెచ్.వి.రామకృష్ణ |
| 3. | విస్సన్నపేట | బి.సత్యనారాయణరెడ్డి | బి.సిహెచ్.వి.సూర్యనారాయణ | ఎ.శ్రీనివాసరావు | పి.కస్తూరి లలిత | పి.రామకృష్ణారెడ్డి | జి.నాగేశ్వరరావు |
| 4. | రెడ్డిగూడెం | డి.శేషగిరి | ఎం.బాలకోటేశ్వరరావు | కె.రవిబాబు | పి.భవాని | ఎం.తిరుపతిరావు | ఇ.నాగేశ్వరరావు |
| 5. | చాట్రాయి | పి.రత్తయ్య | బి.నాగరాజు | ఎ.రామకృష్ణ | జి.భారతి | జె.చంటి | జి.సత్యనారయణరెడ్డి |
| 6. | నూజివీడు | ఎ.సుధాకరరావు | ఎ.కోటేశ్వరరావు | బి.జాన్ బనియన్ | ఎం.విజయకుమారి | బి.శ్రీనివాసరావు | పి.శ్రీనివాసరావు |
| 7. | మూసునూరు | కె.చింతామణీశ్వరరావు | కె.గాంగేయుడు | సిహెచ్.జాకబ్‌రాజు | బి.పద్మలత | కె.అజరయ్య | ఎ.జాన్సన్ |
| 8. | బాపులపాడు | వి.వి.జమలయ్య | బి.వి.నాయక్ | కె.సుదర్శనం | పి.ఉమాదేవి | ఎం.ఎస్.ఆర్.ప్రసాద్ | డి.పి.దస్తగిరి |
| 9. | గన్నవరం | డి.శివప్రసాద్ | ఎల్.శివశంకరరావు | జి.గోవిందరాజులు | కె.వెంకట పద్మావతి | జి.రాజబాబు | ఎం.రాజు |
| 10. | ఉంగుటూరు | ఎం.జయరాజు | టి.సుధాకర్ | టి.రంగారావు | సిహెచ్.రత్నకుమారి | కె.లక్ష్మినారాయణ | ఎ.ఎల్.బి.దేవి |
| 11. | కైకలూరు | పి.వెంకటేశ్వరరావు | వి.బి.బి.బ్రహ్మానందరావు | టి.వినోదరావు | ఎం.వి.రజనీకుమారి | ఎం.అనిల్‌కుమార్ | టి.విజయకుమార్ |
| 12. | పామర్రు | ఎం.సీతారామయ్య | వి.సిహెచ్.సత్యనారాయణ | పి.గోవిందయ్య | డి.స్వర్ణవాహిని | జి.విజయకుమార్ | ఎం.రవీంద్రప్రసాద్ |
| 13. | మైలవరం | పి.రవిబాబు | బి.పవన్ | బి.బాలాజి | జి.సూర్యకుమారి | టి.శ్రీనివాసరావు | వి.వసంతరావు |
| 14. | తోట్లవల్లూరు | సిహెచ్.ఎల్.వి.పమిడేశ్వరరావు | కె.వి.వరప్రసాద్ | పి.అహ్మద్‌బాబు | బి.హిమకుమారి | అబ్దుల్ హబీబ్ | వి.శ్రీనివాసప్రసాద్ |
| 15. | పమిడిముక్కల | ఎన్‌పికె స్వామి | సిహెచ్.అర్జునరావు | ఐ.దుర్గాప్రసాద్ | కె.రాజ్యలక్ష్మి | ఎం.వి.సత్యనారాయణ | ఎ.అశోక్‌కుమార్ |
| 16. | బంటుమిల్లి | బి.ఎస్.డి.నాయక్ | పి.భాస్కరఫణి కుమార్ | పి.శ్రీను | సిహెచ్.రేవతి | డి.రాజశేఖర్ | ఎం.ఫణికిరణ్ |
| 17. | చల్లపల్లి | వై.కృష్ణారావు | సిహెచ్.వెంకటేశ్వరరావు | ఎం.సంజీవరావు | కె.కల్పన | కె.రవీంద్రప్రసాద్ | సిహెచ్.వి.సుబ్బారావు |
| 18. | మొవ్వ | పి.రమేష్‌బాబు | కె.వినోద్‌బాబు | ఎస్‌కె ఆలీ | కె.నిర్మల | ఎం.శివకుమార్ | ఎం.వి.ఎస్.రామకృష్ణ |
| 19. | కంకిపాడు | వి.ఎస్.ఆర్.మూర్తి | ఎం.కోటేశ్వరరావు | కె.మురళి | కె.అరుణకుమారి | డి.ఏసుదాసు | ఎం.వి.శివరామకృష్ణ |
| 20. | గంపలగూడెం | కె.శ్రీనివాసరావు | కె.రాధాకృష్ణ | టి.నాగేశ్వరరావు | బి.సక్కుబాయమ్మ | పి.వసంతరావు | పి.వెంకటేశ్వరరావు |
| 21. | ఘంటసాల | టి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ | ఎం.శ్రీనివాసరావు | టి.సురేష్ | జి.రాధారాణి | ఎస్.శ్రీరామ్‌కుమార్ | ఓ.రమేష్ |
| 22. | కృత్తివెన్ను | ఎస్.ఏడుకొండు | ఎస్.ఆదినారాయణ | పి.నాగార్జున | సిహెచ్.మైథిరి | వి.వి.ఎస్.సుబ్రహ్మణ్యం | యు.పురుషోత్తం |
| | | | | గుంటూరు జిల్లా | | | |
| 1. | క్రోసూరు | బి.శ్రీనివాసరావు | ఏ.రవీంద్రనాథ్ | ఎస్‌డి షరీఫ్ | ఎస్.కె.బర్కతున్నీసా | పి.శేషగిరిరావు | పి.జగన్నాథం |
| 2. | కొల్లిపర | ఎన్‌ఆర్‌కె రమేష్ | ఎం.దేవదాస్ | కె.భూపతినాయుడు | కె.హరిలక్ష్మీకుమారి | కె.నేతాజీ | డి.లక్ష్మణరావు |
| 3. | బెల్లంకొండ | సయ్యద్ గౌస్ మొహిద్దీన్ | బి.ఫణిబాబు | జివిఎస్ వెంకటేశ్వర్లు | నసీమా సుల్తానా | ఎ.బాలసుబ్రహ్మణ్యం | వై.శ్రీనివాసరావు |
| 4. | చేబ్రోలు | డి.వెంకటరెడ్డి | వై.రమేష్‌బాబు | ఎం.శ్రీనివాసరావు | కె.పార్వతి | జి.వెంకటేశ్వరరావు | ఎం.హనుమంతరావు |
| 5. | చుండూరు | ఎస్.రవికిరణ్ | బి.ఉదయభాస్కర్ | ఆర్.ఆనందబాబు | కె.జె.ఆర్.ఎం.హెలెన్ | టి.హరిబాబు | బి.వెంకటసుబ్బారావు |
| 6. | వేమూరు | కె.సీతారామమూర్తి | టి.పోతురాజు | ఎన్.శ్రీనివాసకుమార్ | ఎ.శారద | పి.బాబురావు | బి.మరియదాసు |
| 7. | తాడికొండ | సిహెచ్.మదన్‌మోహన్ | సిహెచ్‌ఆర్‌వి ప్రసాద్ | బి.శ్రీనివాసరావు | ఎం.ధనలక్ష్మి | డి.కోటేశ్వరరావు | ఎం.తిరుపాల్ నాయక్ |
| 8. | కొల్లూరు | టి.వి.చలం | బి.వినోద్‌బాబు | ఎం.వెంకటేశ్వరరావు | వై.అన్నపూర్ణమ్మ | కె.వీరాంజనేయులు | ఎస్.వి.సుబ్బారావు |
| 9. | నిజాంపట్నం | పి.నరసింహారావు | సిహెచ్.గణేష్‌రావు | బి.వెంకటరమణ | కె.పార్వతమ్మ | సిహెచ్.బాపయ్య | ఎస్.కె.అబుల్‌మాలిక్ |
| 10. | వట్టి చెరుకూరు | సిహెచ్.నాగేశ్వరరావు | పి.హనుమంతరావు | ఎ.వి.సతీష్‌కుమార్ | పి.విజయనిర్మల | అంచ రాంబాబు | కె.రామకృష్ణ |
| 11. | దుగ్గిరాల | కె.కామాక్షి | పి.శ్రీనివాసరావు | జి.విజయలక్ష్మి | పి.సుధాకర్ | పి.మారుతి గోపీనాథ్ | ఆర్.వి.ప్రసాద్ |
| | | | | చిత్తూరు జిల్లా | | | |
| 1. | పలమనేరు | జి.రవీంద్ర | ఐ.జయచంద్ర | ఎం.పుష్పావతి | ఎన్.కృష్ణమూర్తి | జి.హరిగోవిందస్వామి | ఎం.ఆనంద |
| 2. | గంగవరం | పి.సి.బాబు | ఎ.దయానంద్ | ఎస్.ఇందిర | ఎ.గుణశేఖర్‌రెడ్డి | టి.హరికృష్ణ | ఎం.సుబ్రహ్మణ్యం |
| | | | | కర్నూలు జిల్లా | | | |
| 1. | వజ్రకరూరు | ప్రకాష్ | చంద్రశేఖర్ | శ్రీదేవి | జయరాములు | దస్తగిరి | మైలారు లింగ |
| 2. | ఎమ్మిగనూర్ (టౌ) | మాదన్న | బి.నల్లారెడ్డిస్వామి | చిన్న యల్లప్ప | విజయలక్ష్మి | రామాంజినేయులు | |
| 3. | గోనెగండ్ల | నాగేశ్వరరావు | జిక్రియా | జి.రామన్ | పి.పద్మ | నరసింహులు | లింగన్న |
| 4. | సంజామల | ఖలీల్ | నబిరసూల్ | | | నరసింహులు | అనిల్ |

# ప్రభుత్వ ఉత్తర్వులు

**1.** ఎయిడెడ్ పాఠశాలలో పదోన్నతులు
**మెమో నం.ఇఎస్ఇ01/468/2019-పిఎస్ విద్య; తేది. 01.10.2019**

**2.** 1-3-2019 తర్వాత పదవీ విరమణ చేసిన రూ.398/- స్పెషల్ టీచర్లకు సర్వీస్ మాత్రమే పెన్షన్‌కు లెక్కింపు పై ఏజి వివరణ
**ఏజి(ఎ&ఇ)/ఏపి/పిఎం-1/2019-20 ఏజి; తేది.04.10.2019**

**3.** విద్యాశాఖలో యూనిఫాం పంపిణీలో వస్త్రం పంపిణీ విధానంపై సూచనలు
**ఆర్‌సి నం.ఎస్ఎస్ఏ/9/2019-ఎంఐఎస్, ఎస్ఎస్ఏ; తేది. 14.10.2019**

**4.** ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షా విధానం, మార్కుల జాబితాలో మార్పులు
**జిఓ ఎంఎస్ నం.69 విద్యాశాఖ; తేది.15.10.2019**

**5.** పిఆర్‌సి కమీషన్ గడువు నవంబర్ 30వరకు పెంపు
**జిఓ ఆర్‌టి నం.2306 జిఏడి తేది.17.10.2019**

**6.** పాఠశాలలలో మిగిలిపోయిన సైకిళ్ళను 8వ తరగతి బాలికలకు ఇవ్వాలి.
**ఆర్‌సి నం. ఇఎస్ఇ02-17030/3/2018-పిఎస్ సిఎస్ఇ; తేది.17.10.2019**

**7.** పండిత, పిఇటి పోస్టుల అప్‌గ్రేడేషన్ పై ఉత్తర్వులు
**మెమో నం.796382/సర్వీసెస్-1/ఏ2/2019 విద్య; తేది.20.10.2019**

**8.** ఆర్ఎంఎస్ఏ సిబ్బంది సమగ్ర శిక్ష సొసైటీలో విలీనం
**ఆర్‌సి నం.1176/ఎస్ఎస్(ఎస్ఇసి)/2019 సిఎస్ఇ; తేది.24.10.2019**

**9.** మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ఐ.ఆర్.వర్తింపు
**మెమో నం.ఇఎస్ఇ01-ఎస్ఇడిఎస్/852/పిఆర్ఓజి.1/ఏ1/2019 సిఎస్ఇ; తేది.28.10.2019**

**10.** సమగ్ర శిక్షా అభియాన్ పరిపాలన సంబంధ నిర్వహణ మార్గదర్శకాలు
**జిఓ ఎంఎస్ నం.76 పాఠశాల విద్య ; తేది.29.10.19**

**11.** ఏపి పాఠశాల విద్య రెగ్యులేటరీ కమీషన్ సభ్యుల నియామకం
**జిఓ ఆర్‌టి నం.291 విద్యాశాఖ; తేది.29.10.2019**

**12.** పండిత, పిఇటి అప్‌గ్రేడేషన్‌లో ఎస్‌జిటిలకు అవకాశం
**జిఓ ఎంఎస్ నం.77 విద్యాశాఖ; తేది.30.10.2019**

**13.** అమ్మఒడి పథకం మార్గదర్శకాలు
**జిఓ ఎంఎస్ నం.79 విద్యాశాఖ; తేది.04.11.2019**

**14.** ఎస్‌సి/ఎస్‌టి ఉపాధ్యాయులు ఆన్‌డ్యూటీపై ప్రమోషన్ అర్హతలు సంపాదించుకొనుటకు ఉత్తర్వులు
**మెమో నం.ఇఎస్ఇ01-ఎస్ఇడిఎస్ఓ/సిఎస్ఇ/1320/2019-సర్వీస్-1 విద్యాశాఖ; తేది.25.10.2019**

**15.** 1-3-2019 తదుపరి పదవీ విరమణ చేసిన స్పెషల్ టీచర్లకు మాత్రమే నోషనల్ ఇంక్రిమెంట్లు పెన్షన్‌కి లెక్కింపు
**ఏజి(ఎ&ఇ)/ఏపి/పిఎమ్-1/జిఇఎన్ఎల్/2019-20 ఏజి; తేది. 04.10.2019**

## ప్రభుత్వ పెట్టుబడులతోనే ఆర్థిక మాంద్యాన్ని అధిగమించగలం




ప్రజల అవసరాలు గుర్తించి, ప్రభుత్వ పెట్టుబడులు, ఖర్చు పెరిగితేనే ఆర్థిక మాంద్యాన్ని అధిగమించగలమని శాసన మండలి సభ్యులు కె.యస్.లక్ష్మణరావు తెలియజేశారు.

అక్టోబర్ 12న బ్రాడీపేటలోని యుటియఫ్ జిల్లా కార్యాలయంలో "ఆర్థిక మాంద్యం-ప్రభావాలు-పరిష్కారాలు" అంశంపై చర్చావేదిక జరిగింది. ముఖ్య వక్తగా పాల్గొన్న లక్ష్మణరావు ప్రసంగిస్తూ రైతుల ప్రయోజనాలను, ఉపాధిని నిర్లక్ష్యం చేయడం వల్లనే ప్రజల కొనుగోలు శక్తి దిగజారిందని, కోట్లాదిమంది కార్మికుల జీవన స్థితిగతులను మెరుగుపరిచేందుకు అవసరమైన విధానాలను విస్మరించారని అన్నారు. జిఎస్‌టి భారాల దుష్ప్రభావం వల్ల ఆటోమొబైల్, వస్త్ర పరిశ్రమలు సంక్షోభంలో పడ్డాయని, వ్యవసాయంతోపాటు పారిశ్రామిక రంగంలో ప్రగతి కుంటుపడిందని తెలిపారు. గత 45 సం॥లో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం తీవ్రస్థాయికి చేరుకుందని, కార్పొరేట్ వర్గాలకు ఆర్థికమంత్రి రాయితీలను ప్రకటించడం వారి ఆర్థిక ప్రయోజనాలను మరింత కాపాడంలో భాగమేనన్నారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ విచ్చలవిడిగా ప్రభుత్వరంగ సంస్థలలో ప్రభుత్వ వాటాలను అమ్మేయడం, కార్మిక చట్టాలలో పెనుమార్పులు, ఎగుమతులు తగ్గి, దిగుమతులు పెరగడం మన ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను విలీనం చేయడం సరికాదన్నారు. చిన్న పరిశ్రమలకు ఊతం ఇవ్వాలని, విద్య, ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వ ఖర్చు పెరగగాలని, భారీగా ఉన్న జిఎస్‌టి రేట్లను సమీక్షించడంతోపాటు అన్ని వర్గాల ప్రజల ఆదాయాలను పంచే చర్యలు తీసుకోవాలన్నారు.


యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.డి.గౌస్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల తరపున ప్రొ॥ ఎస్.వేణుగోపాల రావు, వి.వి.కె.సురేష్, కె.నళినికాంత్, వై.గాంధీ రామమోహన రావు, సిహెచ్.నాగబ్రహ్మాచారి, వై.నేతాజీ, కబీర్, బి.ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

**16.** మున్సిపల్ పాఠశాలలో 30 రోజులు ప్రత్యేక పరిశుభ్రతా డ్రైవ్
**ఆర్‌ఓసి నం.3292/2015/ఎఫ్‌సి డిఎంఏ; తేది.04.11.2019**

**17.** వచ్చే విద్యా సంవత్సరం నుండి 1 నుండి 8వ తరగతులు, ఆపై సంవత్సరం 9,10 తరగతులు ఆంగ్ల మాధ్యమంలోనే బోధించాలి
**జిఓ ఎంఎస్ నం.81 విద్యాశాఖ; తేది.05.11.2019**

**18.** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే ప్రతిభా పురస్కారాలు
**జిఓ ఎంఎస్ నం.82 విద్యాశాఖ; తేది.05.11.2019**

# సదస్సులు - సమావేశాలు


పశ్చిమగోదావరిలో


శ్రీకాకుళంలో


కడపలో


నెల్లూరు జిల్లా మర్రిపాడు నూతన భవన ప్రారంభోత్సవం

# ప్రాతినిధ్యాలు


కర్నూలులో


పశ్చిమగోదావరిలో


శ్రీ ఈమని ప్రతాపరెడ్డి, ఎం.పి.పి.ఎస్., అగతవరప్పాడు, పెదకాకాని, గుంటూరు జిల్లా వారి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన సందర్భంగా రాష్ట్ర కార్యాలయానికి విరాళం రూ.2000/-


తూ॥గో॥ జిల్లా పి.గన్నవరం (మం) శ్రీ కత్తుల ఆనందరావు గారి కుమారుడు డా॥ శశికిరణ్-డా॥ అనూషల వివాహ సందర్భంగా రాష్ట్ర కార్యాలయానికి రూ.2000/-


శ్రీమతి ఎన్.విక్టోరియా రాణి, కోరుకొండ (మం) తూ॥గో॥ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాష్ట్ర కార్యాలయానికి విరాళం రూ.2000/-


తూర్పుగోదావరి జిల్లా గోకవరం (మం) శ్రీ వై.వెంకన్న కుమారుడు వంశీకృష్ణ-ఐశ్వర్యలక్ష్మి వివాహం సందర్భంగా రాష్ట్ర కార్యాలయానికి విరాళం రూ.4000/-


శ్రీ నాగా నాగేశ్వరరావు, కోరుకొండ (మం) తూ॥గో॥ జిల్లా వారి ఉద్యోగ విరమణ సందర్భంగా రాష్ట్ర కార్యాలయానికి విరాళం రూ.2000/-

RNI No.25433/75 IKYA UPADHYAYA Dt. of Pub:07/11/2019 Dt.of Posting: 11,12/11/2019 No.of Pages : 36 Licence No. D/VJ/159/2018-20

# సమావేశాలు


విశాఖపట్నంలో



శ్రీకాకుళంలో



పశ్చిమగోదావరిలో




చిత్తూరులో



తెనాలిలో


కృష్ణా జిల్లా గన్నవరంలో


కర్నూలులో



తూ॥గో॥ జిల్లా ఉపాధ్యాయ రంగస్థలం కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు



గుంటూరు జిల్లా దుగ్గిరాలలో

TO

______________________________

______________________________

______________________________

Published by P.BABU REDDY on behalf of A.P.United Teachers' Federation from Chennupati Bhavan, D.No.27-31-11, Palaparthivari Veedhi, Near Raghavaiah Park, Vijayawada - 520 002
Printed at Prajasakti Daily Printing Press, Vijayawada. Chief Editor : T.S.L.N.Malleswara Rao